తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
మహబూబ్‌నగర్
epaper.vaartha.com WWW.VAARTHA.COM fb.com/vaartha
PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-7-2023 శుక్రవారం సంపుటి : 29
సంచిక : 164, పేజీలు : 10+4 వెల : 6.50



# మామ.. చందమామ!

## గగనంలో నేడే అద్భుత ప్రయోగం

**బరువు మోసేది 642 టన్నుల బలశాలి రాకెట్**

చంద్రయాన్-3 బరువు 3894 కిలోలు

మొత్తం 25 గంటల 30 నిమిషాల పాటు సాగిన కౌంట్‌డౌన్

ప్రయాణ సమయం 16 నిమిషాలు

**ముహూర్తం: మధ్యాహ్నం 2.35 గం.**

**వేదిక: షార్‌లోని సెకండ్ లాంచ్‌ప్యాడ్**

**శ్రీహరికోట (తడ), జూలై 13 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్ మరో ప్రతిష్ఠాత్మక ప్రయోగానికి సిద్ధమైంది. తెలుగునేల శ్రీహరికోట నుంచి చంద్రయాన్-3 ప్రయోగం శుక్రవారం మధ్యాహ్నం జరగనుంది. భారత బాహుబలి రాకెట్ ఎల్‌విఎం3-ఎం4 ఈ ≫2

## 'పాలమూరు'కు అనుమతి
# ఎందుకివ్వరు?



### తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై మోడీ సర్కార్ వివక్ష
### కేంద్రానికి మంత్రి కెటిఆర్ బహిరంగ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై13:** తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వ వివక్ష పూరిత వైఖరిని చూపుతుందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల రెండవ దశ పర్యావరణ అనుమతులను పక్కన పెట్టిన నేపథ్యంలో గురువారం సాయంత్రం కేంద్రానికి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ అభివృద్ధికి అడుగడుగున కేంద్రం ఆటంకాలు కల్పిస్తుందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి స్వయంగా ప్రధాన మంత్రి తెలంగాణ ఏర్పాటును ప్రశ్నించే విధంగా పలుమార్లు వ్యాఖ్యానించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం నుంచి ఎదురైన అన్ని రకాల ఆటంకాలను దాటుకొని,తనదైన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతో దేశానికి ఆదర్శంగా నిలుస్తూ ≫2



### శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత
# బిఎస్ రావు కన్నుమూత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై13:** శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బొప్పన సత్యనారాయణరావు(బిఎస్‌రావు) కన్నుమూశారు. గురువారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ≫2

# కరెంట్‌పై నా మాట వక్రీకరించారు



### కాంగ్రెస్ వస్తే 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తాం: రేవంత్‌రెడ్డి

7లో






# ఎర్రకోటను తాకిన ఉగ్ర యమున


గురువారం ఎర్రకోటను తాకుతూ ప్రవహిస్తున్న యమునా వరద

**ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ నివాసానికి సైతం తప్పని వరద తాకిడి**

**న్యూఢిల్లీ, జూలై13:** యమునా నది ప్రమాదకరస్థాయిని మించి మహోగ్రంగా ప్రవహిస్తోంది. ఢిల్లీని ముంచెత్తుతోంది. 45 ఏళ్లలో ఎన్నడూ ఎరుగని వరదలకు దేశ రాజధాని వీధులు నదిలా మారాయి. లోతట్టు ప్రాంతాలే కాదు ప్రధాన రోడ్లు, ఇళ్లు నీటిలో చిక్కుకున్నాయి. ఢిల్లీలోని చారిత్రక కట్టడం ఎర్రకోటను కూడా వరద నీరు తాకింది. యమునా ఘాట్ నుంచి ఎర్రకోటకు రెండు కిలోమీటర్ల దూరం ఉంటుంది. అయినప్పటికీ అంత దూరం వరద నీళ్లు వచ్చాయంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థంచేసుకోవచ్చు. ఎర్రకోట చుట్టూ ఉన్న రోడ్లన్నీ నీళ్లతో నిండిపోయాయి. ఇంత దూరంవరకూ ఊహించని స్థాయికు ఇప్పుడు ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు. ఎర్రకోట చుట్టూ ఉండే వ్యాపారులు దుకాణాలు మూసివేసి వెళ్లిపోతున్నారు. ఎర్రకోట దాకా వచ్చిన వరద ఇంకెంత దూరం పోతుందోనని ఆందోళనకరంగా మారింది. ఎర్రకోట వరకు యమునా నది నీళ్లు రావటం 45 ఏళ్లలో ఇదే తొలిసారి. యమునా నది ఈ స్థాయిలో ప్రవహించటం కూడా ఇదే మొదటిసారి. హిమాచల్ ప్రదేశ్, హర్యానా నుంచి నదిలోకి వరద పోటెత్తడంతో ఈ పరిస్థితి వచ్చిందని ఢిల్లీ ప్రభుత్వం చెబుతోంది. ఇప్పటికే లక్షల మంది సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. ఈ ఉదయం ఏడు గంటలకు హర్యానాలోని హత్నికుండ్ బ్యారేజీలో యమునానది 208.46 మీటర్ల స్థాయికి చేరుకుంది. ప్రమాదస్థాయికి మూడు మీటర్ల పైన ప్రవహిస్తోంది. దీంతో ఢిల్లీ లోతట్టు ప్రాంతాల్లో ఉయితే ఆరు, ఏడడుగుల వరకు నీళ్లు వచ్చాయి. పలు ప్రాంతాల్లో మంచినీటి సరఫరాకు బ్రేక్ పడింది. కరెంట్ నిలిపివేశారు. యమునానది పొంగిపొర్లుతుండటంతో ఢిల్లీలో కీలక రహదారులన్నీ జలమయమయ్యాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా నది నీటిమట్టం బుధవారం నుండి భారీగా పెరుగుతూ వస్తోంది. దీంతో అధికారులు సమీపంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించారు. ట్రాఫిక్‌ను మళ్లించారు. జూన్ నెలలో వర్షాకాలం ప్రారంభమైన తర్వాత ఉత్తరభారతంలో ఇప్పుడు రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. గత నెలాఖరున వర్షాలు ప్రారంభమైనప్పటి నుంచి హిమాచల్ ప్రదేశ్‌లో ఇప్పటి వరకు దాదాపు 88 మంది మృత్యువాత పడ్డారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోనూ భారీ వరదలు వస్తున్నాయి. గురువారం ఉదయం యమునా నీటి మట్టం మరింత పెరిగింది. ఢిల్లీలోని చాలా వీధుల్లో కార్లు, బస్సులు నీటిలో మునిగిపోయిన వీడియోలు వైరల్‌గా మారాయి. సెంట్రల్ ఢిల్లీలోని ప్రముఖ వ్యాపారకేంద్రం కన్నాట్‌ప్లేస్ వైపు వెళ్లే ముఖ్యరహదారి కూడా జలమయమైంది. సిఎం కేజ్రీవాల్ మాట్లాడుతూ ఢిల్లీలో స్కూల్లు, కాలేజీలు, విశ్వవిద్యాలయాలకు ఆదివారం వరకు సెలవులు ప్రకటించినట్లు తెలిపారు.

# బిఎస్ రావు కన్నుమూత

>> ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. బిఎస్ రావు భౌతిక కాయాన్ని అపోలో ఆసుపత్రి నుంచి విజయవాడలోని తాడిగడపకు తరలించారు. విజయవాడలోనే అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు. బిఎస్ రావు కుమార్తె సీమ విదేశాల్లో ఉన్నారు. ఆమె వచ్చిన తర్వాతే అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఇంగ్లండ్,ఇరాన్‌లో వైద్యులుగా సేవలందించిన బిఎస్ రావు దంపతులు 1986లో శ్రీచైతన్య విద్యాసంస్థలను స్థాపించారు. తొలుత విజయవాడలో బాలికల జూనియర్ కాలేజీని ప్రారంభించారు. విజయవాడ నుంచి విద్యా సంస్థలను అంచెలంచెలుగా విస్తరించారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 321 జూనియర్ కాలేజీలు,322 టెక్నో స్కూల్స్,107 సిబిఎస్ఈ స్కూల్స్ ఉన్నాయి. శ్రీచైతన్య విద్యా సంస్థల్లో దాదాపు 8.5లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

**చైతన్య దీప్తి... డాక్టర్ బిఎస్‌రావు..** వైద్యం వృత్తి అయితే, విద్యాదానం ప్రవృత్తి ఆయన అభిరుచి. గుంటూరు మెడికల్ కాలేజీలో విద్యను అభ్యసించిన బిఎస్‌రావు ఇంగ్లాండ్,ఇరాన్‌లో 15 ఏళ్ల పాటు వైద్యుడిగా సేవలందించారు.అనంతరం తన సతీమణి డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయితో కలిసి 1986 ఏప్రిల్‌లో భారత్‌కు తిరిగొచ్చి... విజయవాడలోని పోరంకిలో బాలికలవిద్యాసంస్థను స్థాపించారు. తొలుత 56 మంది విద్యార్థులతో మొదలైన శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రస్థానం నేడు అంచెలంచెలుగా ఎదిగి దేశ వ్యాప్తంగా లక్షలాది మందికి విద్యను అందించే స్థాయికి చేరింది. తాను ఇరాన్‌లో పనిచేస్తున్న సమయంలో భారతీయ పిల్లలు తన కుమార్తెల విద్యకోసం ఓమంచి స్కూల్ కోసం వెతికానని, ఆ క్రమంలోనే బాలికలకోసం ప్రత్యేకంగా కాలేజీలు తనకు కనిపించలేదని బిఎస్ రావు ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. పదో తరగతిలోనే మంచి ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులు ఇంటర్ విద్యకు వచ్చే సరికి సరైన ప్రతిభ కనబరచలేకపోవడం కూడా తాను విద్యాసంస్థ ఏర్పాటు చేసేందుకు మరోప్రేరణ కలిగించే అంశంగా పేర్కొన్నారు. ఇంటర్ విద్యార్థుల కోసం పోటీ పరీక్షలకు శిక్షణా సంస్థల స్థాపించి... ఆనతికాలంలోనే తమ విద్యా సంస్థకు చెందిన విద్యార్థులు ఐఐటీ,నీట్‌లో మంచి ర్యాంకులు సాధించారని ఓ సందర్భంలో బిఎస్‌రావు చెప్పారు. అలా మొదలైన శ్రీచైతన్య విద్యా సంస్థల ప్రస్థానం ఉమ్మడి ఏపిసరిహద్దులు దాటి ఢిల్లీ,హిమాచల్‌ప్రదేశ్,కర్ణాలకుచేరింది. 2006లో హిమాచల్‌ప్రదేశ్,చండీగఢ్,జార్కండ్,మధ్యప్రదేశ్‌లలో ఐఐటీ-జేఈఈ,ఎఐఈఈ కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆ సమయంలోనే ఆమెరికాలో తన కుమార్తెలు సీమా, సుష్మా భారత్‌కు వచ్చి తన తండ్రికి చేదోడువాదోడుగా ఉంటూ శ్రీచైతన్య విద్యాసంస్థలను దేశ వ్యాప్తంగా విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు.

# అనుమతి ఎందుకివ్వరు?

>> ముందుకు సాగుతున్నదని తెలిపారు. తెలంగాణ ప్రగతిని,పురోగతిని ఓర్వలేని కేంద్ర ప్రభుత్వం తన పరిధిలో ఉన్న అంశాలను సైతం తేల్చకుండా తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం గత తొమ్మిది సంవత్సరాలుగా కొనసాగిస్తూనే ఉన్నదన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన వివక్షతో వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ఈ ప్రాజెక్టుకు రెండోవ దశ పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా పక్కనబెడుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ ప్రజల తరపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. తెలంగాణలోని కరువు పీడిత ప్రాంతాలైన నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వికారాబాద్, నారాయణపేట, రంగారెడ్డి,నల్లగొండ జిల్లాలకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు ఆశాకిరణం పేర్కొన్నారు. 12.03 లక్షల ఎకరాలకు పైగా భూమికి సాగునీటిని,ప్రజలకు తాగునీటికి భరోసా అందిస్తూ,పరిశ్రమల నీటి అవసరాలను తీర్చే ఈ బహుళార్థక ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం అడ్డంకులు సృష్టించడం శోచనీయమన్నారు. నల్లగొండ,మహబూబ్‌నగర్,రంగారెడ్డి జిల్లాలను మరింత సస్యశ్యామలం చేసేందుకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఒకప్పుడు కరువుతో తల్లడిల్లిన ఈ జిల్లాల పచ్చబటగం కేంద్రానికి ఇష్టం లేదన్నారు. అందుకే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అడ్డు తగులుతుందన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలన్న తెలంగాణ ప్రజల డిమాండ్‌ను పెడచెవిన పెట్టిన కేంద్ర ప్రభుత్వం,అనుమతుల పేరుతోనూ అడ్డంకులు సృష్టిస్తున్నదని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుల నిధులు ఇవ్వకుండా నిరాకరిస్తున్న కేంద్రం,తాజాగా పర్యావరణ అనమతుల పేరుతో మరిన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. పాలమూరుకు పక్కనే ఉన్న కర్ణాటకలోని ఎగువభద్ర నీటిపారుదల ప్రాజెక్టుకు జాతీయ హోదాను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు మాత్రం మొండి చేయి చూపించడం కేంద్ర ప్రభుత్వ తెలంగాణ వ్యతిరేక వైఖరికి నిదర్శనమన్నారు. ఒకవైపు కృష్ణా జలాల పంపిణీ, వినియోగంపై నాలుగు రాష్ట్రాల మధ్య ఉన్న నీటి వివాదాలపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేస్తున్నదని పేర్కొన్నారు.

కృష్ణా నీళ్లలో 500 టిఎంసీల వాటా కావాలంటూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న డిమాండ్‌ను పట్టించుకోకుండా కనీసం ట్రిబ్యునల్‌కి పంపకుండా 9 సంవత్సరాల తర్వాత కూడా కక్ష్య ధోరణిని అనుసరిస్తున్నదని ఆరోపించారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్య పూరిత,వివక్ష పూరిత వైఖరి దురదృష్టకరం, ఇతర రాష్ట్రాల మాదిరి తెలంగాణ ప్రజలు తమ అవసరాల, ఆకాంక్షల మేరకు నిర్ణయాలు తీసుకొని,అభివృద్ధి పథంలో నడిచేందుకు సైతం కేంద్ర ప్రభుత్వ దయాదాక్షిణ్యాల మీద ఆధార పడేలా చేయాలనుకోవడం ముమ్మాటికీ తెలంగాణ ప్రజలను అవమానించడమేనని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై ఎన్ని విధాలుగా అణచివేతకు ప్రయత్నించినా ,తెలంగాణ అభివృద్ధి పట్ల మా నిబద్ధతను,సంకల్పాన్ని అడ్డుకోలేరన్నారు. ఇప్పటికే దాదాపు దశాబ్ద కాలంగా కేంద్రం అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా, ఏ అంశంలోనూ సహకరించకున్నా అనేక రంగాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాల కన్నా ముందు వరుసలో నిలుపుతూ,తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలబెట్టడంలో మేము విజయం సాధించామన్నారు. తెలంగాణ ప్రగతి,ప్రస్థానాన్ని అడ్డుకునే ఎలాంటి శక్తులనైనా రాజీ పడకుండా ఎదుర్కొంటామన్నారు. కేంద్ర ప్రభుత్వ పక్షపాత నిర్ణయాలు, వివక్షపూరిత వైఖరి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని అడ్డుకోకుండా, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని తెలంగాణ ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:13/07/23

| DAY - SINGAM SERIES Dr No:195 | DAY - KUIL SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.100000/- 957425 | 1st Prize Rs.100000/- 336182 |
| 2nd Prize Rs.7000/- 04430 | 2nd Prize Rs.7000/- 06021 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13404 16944 17178 25581 38175 | 28623 33526 49544 57289 63416 |
| 71382 81624 91572 93872 94258 | 67895 77208 79122 91190 94403 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0297 1320 1434 1928 4279 4610 4907 | 0985 1090 1101 2146 5956 6631 7401 |
| 7119 9280 9671 | 7500 8049 9023 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0670 1003 1267 3319 3747 4010 5335 | 1106 1249 2685 4189 4911 5099 5269 |
| 6694 8459 8669 | 6499 8678 9655 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0056 1130 2509 4440 5552 6871 8588 | 0059 1878 3462 4787 6759 8190 9296 |
| 0092 1261 2557 4548 5564 7078 8829 | 0159 1966 3590 5221 6792 8197 9359 |
| 0193 1290 2625 4764 5608 7129 9190 | 0216 1991 3685 5380 6951 8271 9409 |
| 0203 1511 2689 4775 5706 7182 9247 | 0312 2016 3728 5401 7040 8274 9632 |
| 0221 1623 2720 4804 6045 7396 9543 | 0445 2043 3742 5481 7048 8398 9672 |
| 0286 1662 2738 4844 6064 7573 9566 | 0516 2044 3807 5540 7178 8571 9708 |
| 0572 1692 2795 5036 6175 7592 9587 | 0633 2466 3901 5622 7239 8643 9747 |
| 0605 1923 3336 5037 6479 7917 9744 | 0667 2669 3957 5708 7288 8788 9810 |
| 0626 2007 3425 5148 6548 7938 9840 | 0911 2688 4016 5726 7338 8794 9811 |
| 0713 2031 3545 5166 6597 7954 9928 | 0945 2710 4036 5766 7509 8812 9877 |
| 0780 2067 3706 5217 6610 7978 | 1000 2716 4160 5867 7607 8818 |
| 0903 2155 3755 5300 6643 8143 | 1027 2843 4274 5923 7680 9017 |
| 1074 2186 4234 5354 6704 8442 | 1209 2949 4472 6462 7699 9220 |
| 1098 2263 4252 5448 6762 8515 | 1584 2962 4486 6488 7710 9244 |
| 1120 2355 4315 5513 6803 8524 | 1801 3224 4677 6594 7830 9250 |

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:13/07/23

| DAY - ROSA SERIES Dr No:195 | DAY - DEAR SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.100000/- 479759 | 1st Prize Rs.100000/- 876310 |
| 2nd Prize Rs.7000/- 36587 | 2nd Prize Rs.7000/- 03738 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04391 08791 11276 39610 43638 | 08113 10795 36135 37752 38432 |
| 50577 56760 67909 77638 98676 | 62692 69225 70184 70821 80248 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2664 3458 4536 5013 7448 8440 8549 | 2776 2813 3529 4212 6828 7764 8020 |
| 8888 9171 9181 | 8052 8252 9640 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0189 0408 1981 3926 4163 4191 7660 | 0402 0525 1628 2572 3940 4486 5266 |
| 9780 9828 9974 | 7961 9485 9875 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 2360 3499 5316 6322 7938 9190 | 0043 1223 2513 4325 5899 7718 8814 |
| 0050 2366 3692 5324 6416 7947 9478 | 0175 1307 2535 4388 6040 7748 8959 |
| 0164 2371 3728 5364 6787 8001 9484 | 0185 1320 2647 4505 6129 7766 9159 |
| 0272 2412 3756 5423 6986 8111 9556 | 0253 1331 2670 4551 6139 7811 9439 |
| 0367 2424 3943 5457 7073 8185 9618 | 0255 1378 2990 4615 6302 7866 9591 |
| 0512 2503 4177 5567 7082 8431 9630 | 0339 1401 3091 4866 6308 7916 9630 |
| 0566 2795 4311 5663 7083 8587 9801 | 0345 1414 3231 4912 6319 8196 9651 |
| 0656 2847 4579 5777 7143 8600 9849 | 0367 1463 3235 5064 6489 8230 9692 |
| 0665 2855 4671 5789 7356 8660 9865 | 0572 1617 3240 5197 6743 8292 9715 |
| 0895 2865 4679 5867 7472 8701 9970 | 0675 1650 3299 5340 6754 8296 9995 |
| 0997 2879 4766 5895 7509 8970 | 0722 1969 3809 5455 7105 8371 |
| 1213 3033 4939 5900 7513 9051 | 0726 2054 3889 5573 7135 8525 |
| 1386 3118 5031 5994 7587 9167 | 0733 2098 3992 5583 7258 8534 |
| 1488 3334 5179 6193 7672 9169 | 1174 2222 4036 5686 7306 8634 |
| 1649 3496 5258 6228 7936 9187 | 1203 2370 4199 5726 7652 8643 |

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:13/07/23

| DAY - THANGAM SERIES Dr No:195 | DAY - VAIRAM SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.100000/- 456441 | 1st Prize Rs.50000/- 158634 |
| 2nd Prize Rs.7000/- 99328 | 2nd Prize Rs.7000/- 19349 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07372 50788 52592 73832 77490 | 00598 16171 26194 44274 45628 |
| 77610 83077 84384 91444 98478 | 46236 75129 81768 92985 93590 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0737 1006 1282 1923 4247 4490 5282 | 2049 3470 3529 4708 5204 6272 7112 |
| 6648 7497 9873 | 7291 7304 9750 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0875 1519 2587 3232 3786 4058 4661 | 0162 2634 2877 3539 5207 5743 6251 |
| 4752 5798 7939 | 7515 8078 8878 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0148 1624 3034 4844 5770 6592 8583 | 0010 2633 3680 4984 6820 7976 9152 |
| 0290 1744 3357 4904 5779 6723 8723 | 0098 2867 3692 5402 6833 8062 9170 |
| 0305 1865 3360 5022 5823 6844 8892 | 0513 2910 3724 5434 6901 8127 9353 |
| 0404 1934 3448 5030 5852 7089 8968 | 0714 2939 3726 5704 6933 8152 9447 |
| 0687 1971 3678 5084 5861 7614 9039 | 0790 3005 4004 5705 7072 8364 9457 |
| 0755 1972 3736 5094 5990 7715 9230 | 0949 3081 4014 5767 7073 8419 9458 |
| 0834 2143 3867 5098 6039 7826 9258 | 1105 3133 4292 5795 7150 8451 9624 |
| 0936 2180 3978 5156 6189 7937 9271 | 1211 3185 4373 5995 7233 8467 9652 |
| 0973 2312 4002 5159 6205 8287 9615 | 1392 3297 4431 6078 7268 8529 9828 |
| 1016 2415 4053 5329 6355 8310 9672 | 1480 3300 4468 6320 7390 8618 9893 |
| 1188 2426 4055 5418 6361 8323 | 1765 3413 4557 6380 7429 8629 |
| 1265 2503 4138 5495 6465 8348 | 1857 3511 4676 6447 7703 8751 |
| 1283 2843 4362 5653 6539 8366 | 1869 3596 4742 6519 7895 8833 |
| 1499 2947 4554 5663 6543 8381 | 2224 3598 4802 6783 7948 8836 |
| 1577 3025 4558 5769 6587 8445 | 2406 3638 4857 6803 7960 9149 |

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:13/07/23

| DAY - NALLANERAM SERIES Dr No:195 | DAY - MANI SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.50000/- 473152 | 1st Prize Rs.50000/- 583206 |
| 2nd Prize Rs.7000/- 71931 | 2nd Prize Rs.7000/- 65729 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00949 30438 35645 43906 51404 | 06365 09367 30160 42321 44169 |
| 60443 63176 86214 96184 97797 | 55697 88258 90624 95137 95138 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0610 1728 2510 3736 4986 6193 7517 | 0299 2828 3302 3950 5080 5516 5887 |
| 7949 8762 9601 | 7608 8224 9432 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0880 1154 1572 2525 5557 5638 6560 | 1480 1691 2510 2961 5629 5805 7907 |
| 8759 9480 9540 | 8863 9006 9584 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 0786 2769 4552 5942 7272 8366 | 0060 1581 3423 4696 5967 7324 9104 |
| 0090 1053 2926 4573 5975 7531 8746 | 0061 1797 3613 4714 6004 7563 9184 |
| 0095 1308 3136 4688 6142 7677 8825 | 0199 1895 3672 4899 6267 7644 9213 |
| 0227 1504 3351 5083 6249 7737 8866 | 0271 1947 3673 4904 6348 7717 9407 |
| 0238 1596 3536 5162 6264 7840 8992 | 0343 1959 3695 5022 6413 7747 9471 |
| 0247 1678 3610 5336 6361 7868 9113 | 0394 2211 3751 5082 6524 7768 9488 |
| 0255 1773 3632 5366 6370 7900 9425 | 0452 2232 3959 5083 6573 7787 9543 |
| 0323 1776 3910 5370 6540 7901 9636 | 0492 2349 4025 5110 6604 8030 9757 |
| 0380 1812 3948 5416 6609 8004 9752 | 0836 2549 4061 5300 6877 8090 9786 |
| 0400 1965 4030 5480 6615 8005 9774 | 0893 2629 4203 5366 6900 8190 9955 |
| 0446 2221 4052 5535 6680 8027 | 0907 2911 4231 5476 6982 8193 |
| 0522 2291 4227 5832 6931 8164 | 1143 2921 4265 5559 7102 8592 |
| 0534 2402 4383 5887 7098 8218 | 1158 3165 4358 5618 7185 8677 |
| 0581 2486 4491 5907 7107 8241 | 1201 3212 4369 5736 7308 8782 |
| 0712 2505 4492 5908 7248 8355 | 1385 3321 4627 5764 7310 8864 |

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:13/07/23

| DAY - KUMARAN SERIES Dr No:195 | DAY - VISHNU SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.50000/- 326633 | 1st Prize Rs.50000/- 635527 |
| 2nd Prize Rs.7000/- 47472 | 2nd Prize Rs.7000/- 72303 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08609 28654 41409 51525 68545 | 28923 38773 46367 47458 56405 |
| 75264 81659 89644 94486 99262 | 56851 69724 80937 85193 87146 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0497 1399 3138 3674 4748 5818 6181 | 0775 3983 5982 5989 6431 6620 8571 |
| 6208 6613 7654 | 9240 9732 9887 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2091 4674 5432 6501 7148 7630 8537 | 0306 0551 1293 2031 3666 5392 5721 |
| 8592 9015 9649 | 6636 6800 7837 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1292 3034 4403 5805 7336 8528 | 0019 1172 3112 4429 5793 7720 9047 |
| 0376 1306 3355 4568 5992 7427 8631 | 0035 1469 3216 4440 5815 7874 9097 |
| 0526 1375 3370 4583 6075 7432 8880 | 0076 1472 3310 4579 5899 7915 9100 |
| 0639 1520 3371 4648 6271 7492 9044 | 0152 1511 3410 4613 5927 7969 9332 |
| 0666 1908 3546 4680 6355 7497 9076 | 0545 1731 3497 4664 6357 8013 9418 |
| 0685 1988 3560 4776 6398 7818 9252 | 0571 2044 3546 4686 6507 8064 9426 |
| 0699 1990 3723 4834 6420 7824 9506 | 0610 2134 3655 4741 6708 8433 9466 |
| 0753 2030 3822 4898 6600 7969 9771 | 0724 2256 3673 5003 6799 8507 9587 |
| 0799 2119 3837 5111 6674 8008 9905 | 0738 2412 3820 5054 6826 8537 9729 |
| 1002 2290 3893 5151 6799 8099 9954 | 0739 2622 3874 5065 6957 8577 9990 |
| 1067 2427 4092 5285 7049 8165 | 0750 2944 3993 5512 7082 8753 |
| 1123 2481 4194 5288 7075 8265 | 0961 2968 4086 5555 7177 8783 |
| 1142 2679 4287 5494 7169 8323 | 0973 3044 4227 5599 7315 8835 |
| 1144 2835 4303 5674 7217 8345 | 0979 3066 4379 5697 7343 8843 |
| 1251 2996 4312 5705 7258 8414 | 1063 3110 4388 5710 7467 8898 |

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:13/07/23

| SWARNALAXMI SERIES Dr No:195 | DAY - LION SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.50000/- 965389 | 1st Prize Rs.50000/- 742837 |
| 2nd Prize Rs.7000/- 32204 | 2nd Prize Rs.7000/- 64108 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19290 21616 32888 54119 54794 | 18851 29627 31370 42320 53413 |
| 65501 76436 87640 98100 98310 | 64338 75249 75753 86528 97387 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0328 1625 2625 3530 3999 4916 5108 | 0389 0563 0728 5233 5834 6690 6833 |
| 5531 7235 9219 | 7324 7474 8176 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2494 2515 4305 4432 5263 5703 5933 | 0195 0790 1863 1960 2618 4758 5777 |
| 6551 7392 8969 | 6908 8551 8951 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0515 1820 3514 4638 6278 8125 9116 | 0010 1592 3130 4531 6128 7943 9135 |
| 0551 1839 3556 4705 6366 8255 9189 | 0025 1685 3134 4536 6225 7962 9168 |
| 0617 2015 3606 4981 6472 8420 9257 | 0074 1754 3230 4583 6551 8011 9229 |
| 0751 2260 3633 4992 6838 8492 9422 | 0206 1823 3274 4627 6650 8225 9257 |
| 0808 2266 3897 5033 6857 8566 9533 | 0229 1875 3275 4649 7082 8276 9320 |
| 0893 2288 3947 5129 6874 8677 9568 | 0314 2079 3346 4967 7412 8451 9484 |
| 1026 2405 4014 5220 7032 8724 9569 | 0520 2123 3494 5377 7448 8592 9595 |
| 1093 2422 4065 5267 7046 8816 9596 | 0564 2125 3611 5411 7574 8628 9740 |
| 1163 2514 4198 5343 7186 8818 9725 | 0777 2292 3672 5543 7634 8644 9752 |
| 1258 2527 4210 5365 7453 8864 9756 | 0853 2364 3963 5580 7646 8676 9864 |
| 1315 2528 4283 5394 7459 8871 | 0993 2375 4041 5622 7710 8823 |
| 1377 2799 4325 5527 7732 8882 | 1061 2648 4082 5786 7745 8845 |
| 1449 3094 4473 5568 7860 8894 | 1382 3072 4090 5912 7754 8916 |
| 1630 3243 4480 5686 7985 8925 | 1418 3074 4156 5921 7926 9080 |
| 1735 3502 4551 5725 8009 9080 | 1540 3085 4252 6079 7938 9111 |

# మామ.. చందమామ!

>> ఉపగ్రహాన్ని అంతరిక్షానికి మోసుకెళ్లనుంది. 642 టన్నుల బలశాలి అయిన ఈ రాకెట్ 3894 కిలోల బరువు ఉన్న చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని భూమికి 170 కిలోమీటర్ల దగ్గర దూరం పెరిజి, 36500 కిలో మీటర్ల ఎక్కువ దూరం అపోజిలలోని జియో ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టాల్సి ఉంది. మొత్తం రాకెట్ ప్రయాణం సుమారు 16 నిమిషాలు కాగా, రాకెట్ చివరి దశలో వేగం సెకనుకు 10 కిలోమీటర్లు పైనే ఉంటుంది. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం చంద్రయాన్-3 రాకెట్ ప్రయోగంతో అడుగడుగునా పోలీసులు, సిఐఎస్ఎఫ్ దళాల తనిఖీలతో నిండి ఉంది. 9 వేల మందికి పైగా వీక్షకులు ఇక్కడి విజిటర్స్ గ్యాలరీ నుంచి ఈ రాకెట్ ప్రయోగాన్ని సందర్శించనున్నారు. ఉదయం నుంచే పెద్దసంఖ్యలో వాహనాలు షార్‌కు తరలి వెళతాయని ముందుగానే అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే తిరుపతి జిల్లాలోని 80 మందికి పైగా పోలీసులు షార్‌లో బందోబస్తుకు చేరుకున్నారు.

**గంటన్నర ముందే మొదలైన కౌంట్‌డౌన్**

చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లే ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్‌కు ఇస్రో శాస్త్రవేత్తలు ముందుగా చెప్పినట్లు కాకుండా గంటన్నర ముందే కౌంట్‌డౌన్ మొదలుపెట్టారు. గురువారం మధ్యాహ్నం 1 గంట 5 నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. మొత్తం 25 గంటల 30 నిమిషాల పాటు కౌంట్‌డౌన్ కొనసాగనుంది. ఈ ప్రక్రియలో ద్రవ ఇంధనం నింపడంతో పాటు ఆఖరి నిమిషాలలో అత్యంత క్లిష్టమైన క్రయోజనిక్ ఇంధనాన్ని కూడా నింపుతారు. రాకెట్‌లో అన్ని ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వ్యవస్థలను సరిచూసుకుంటున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ గత రెండురోజులుగా షార్‌లోనే ఉంటూ రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

**ఇస్రో చరిత్రలో సరికొత్త అధ్యాయం**

చంద్రయాన్-3 ప్రయోగాన్ని ఇస్రో చరిత్రలోనే సరికొత్త అధ్యాయంగా భావిస్తున్నారు. చంద్రయాన్-1, చంద్రయాన్-2 ప్రయోగాల తర్వాత ముచ్చటగా మూడోసారి భారత్ చంద్ర పరిశోధనల కోసం ఉపగ్రహాన్ని పంపిస్తోంది. ఆగస్టు 23వ తేదీ చంద్రయాన్-3 ఉపగ్రహం, ఉపగ్రహంలోని ల్యాండర్ అత్యంత భద్రంగా సున్నితంగా చంద్రుని దక్షిణ ధ్రువంపై వాలుతుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అంతకుముందే శుక్రవారం మధ్యాహ్నం 16 నిమిషాలలో ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్ చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని నిర్ణీత కక్ష్యలో చేర్చాల్సి ఉంది. అలాచేరిన తర్వాత భూకేంద్రాలనుంచి శాస్త్రవేత్తలు ఈ ఉపగ్రహాన్ని నియంత్రించి మొదట భూమిచుట్టూ తక్కువదూరం నుంచి ఎక్కువ దూరానికి నడిపించిన అనంతరం ఒక్కసారిగా చంద్రునికి సమీపానికి చేరుకుంటుంది. అక్కడఎక్కువదూరం నుంచితక్కువ దూరంనడిపించి ఈ ఉపగ్రహాన్ని చంద్ర కక్ష్య సమీపానికి చేరుస్తారు. చంద్రయాన్-3లో ప్రవేశపెట్టిన 3కీలక పరికరాలు చంద్ర గ్రహంపై పరిశోధనలకు ఉపయోగపడతాయి. ఇందులో మొదటిదిమాడ్యూల్. ఇదిరాకెట్ పైభాగంలో అమర్చి ఉన్నారు. దీనిపైన ల్యాండర్, ల్యాండర్ లోపల రోవర్ అమర్చారు. మాడ్యూల్ ప్రధానంగా ల్యాండర్, రోవర్‌లను చంద్రుని దగ్గరకు తీసుకెళ్లే పరికరంగా చెప్పుకోవాల్సి ఉంటుంది. అంటే ఇది చంద్ర కక్ష్యకు దగ్గరగా ల్యాండర్, రోవర్‌లను విడిచిపెడుతుంది. అనంతరం ల్యాండర్ చంద్రునికి సమీపంలో విడిపోయిన తర్వాత దాంతో పాటు ఉన్నరోవర్‌తో సహామెల్లగా చంద్రునిదక్షిణ ధ్రువంపైదిగుతుంది. దీనినేసాఫ్ట్ ల్యాండింగ్ అంటారు.

గురువారం ఫ్రాన్స్ చేరుకున్న ప్రధాని మోడీకి విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న ఫ్రాన్స్ ప్రధాని ఎలిజబెత్ బార్న్



# తెలంగాణలో పరీక్షా విధానాలు సక్రమంగా లేవు
## ఎపి మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయవాడ,జూలై13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా విద్యావ్యవస్థపై ఏపీ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేసారు.తెలంగాణాలో అమలులో వున్న పరీక్షా విధానాలు బాగోలేదన్నారు.అప్పాల్ సర్వీస్ కమీషన్ పరీక్షలను నిర్వహించుకోలేని పరిస్థితిల్లో తెలంగాణా ఉందన్నారు.విజయవాడలో మీడియా సమావేశంలో గురువారం మాట్లాడిన మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణా సర్వీస్ కమీషన్ పరీక్షల్లోనే ఏ రకంగా,ఎన్ని విధాలుగా అవతవకలు,స్కాంలు జరిగాయో గమనించాలన్నారు.ఇవన్ని బహిరంగ వాస్తవాలన్నారు,ప్రతి పోటీ పరీక్షలోను చూచిరాతలే అన్నారు.రోజు మనం గమనిస్తుంటే తెలంగాణా పోటీ పరీక్షల స్కాంలో ఎంతమంది అరెస్టులు అవుతున్నారో వార్తలు వస్తూనే ఉన్నాయన్నారు.ఉపాధ్యాయులను బదిలీ చేసుకోలేని స్థితిలో తెలంగాణా ప్రభుత్వం ఉందన్నారు.అందుకే ఒక రాష్ట్రాన్ని ఇంకో రాష్ట్రంతో పోల్చకూడదన్నారు.ఎవరి ఆలోచన వారిదన్నారు.ఎవరి విధానం వాళ్ళదన్నారు.విద్యావిధానంలో మనం తీసుకుని వస్తున్న మార్పులు జాతీయ స్థాయిలో గుర్తింపులోకి వస్తున్నాయన్నారు.విద్యావ్యవస్థలో మన ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందన్నారు.పవన్ కల్యాణ్ వలంటరీ వ్యవస్థపై చేసిన విమర్శలకు బొత్స సత్యనారాయణ మీడియా సమావేశంలో ఘాటుగా బదులిచ్చారు.పవన్ కల్యాణ్ ముందు వలంటీర్లు విధివిధానాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పవన్ కల్యాణ్ ఆడపిల్లలపై అసభ్యకరంగా మాట్లాడటం కరెక్టా అన్నారు. పవన్ కల్యాణ్ గాలి కబుర్లు చెబుతున్నారన్నారు.ఆయన మాటలను పట్టించుకోనవసరం లేదన్నారు.


హైకోర్టు సిజె జస్టిస్ భూయాన్‌కు హైదరాబాద్‌లో గురువారం ఘనంగా వీడ్కోలు పలుకుతున్న లాయర్లు

## వారం - వర్జ్యం

**14-7-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
ద్వాదశి రా.07-48; రోహిణి రా.11-38
వర్జ్యం మ.03-25 ల 05-03
తిరిగి వర్జ్యం తె.05-29 ల
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**వృషభం:** వాహన యోగం. ఉద్యోగులు సంయమనం పాటించడం మంచిది.

**మిథునం:** రుణాలు తీరుస్తారు వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**కర్కాటకం:** ప్రతికూలంగా ఉంటుంది. ప్రశాంతత కరువవుతుంది.

**సింహం:** విద్యార్థులకు అధిక శ్రమ. ధన లాభ సూచనలున్నాయి.

**కన్య:** శత్రు బాధలు సమసిపోతాయి. రుణాలు తీరుస్తారు. చర్చలు వాయిదా.

**తుల:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**వృశ్చికం:** సామాన్య ధన లాభం. సమస్యలు తీరి ప్రశాంతత ఏర్పడుతుంది.

**ధనుస్సు:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మకరం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి.

**కుంభం:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. శుభ వార్తలు వింటారు.

**మీనం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు ఉంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# హైకోర్టు తాత్కాలిక సిజెగా జస్టిస్ పి.నవీన్‌రావు
## సుప్రీంకోర్టుకు బదలీ అయిన జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌కు వీడ్కోలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై13:** తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి(సీజే)గా జస్టిస్ నవీన్‌రావు వ్యవహరించనున్నారు. శుక్రవారం ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం నుంచి తాత్కలిక సీజేగా జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటి వరకు హైకోర్టు సీజేగా ఉన్న జస్టిస్ ఉజ్జల్ భూయాన్ సుప్రీంకోర్టు జడ్జిగా నియమితులైన విషయం తెలిసిందే. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కన్నెగంటి లలిత కుమారి కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియామకం అయిన చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌కు తెలంగాణ హైకోర్టు ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ వేడుకల్లో హైకోర్టు న్యాయమూర్తులు,న్యాయవాదులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మొదటి కోర్టు హాల్‌లో మధ్యాహ్నం 2:30 గంటలకు జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు బార్ అసోసియేషన్ ఉజ్జల్ భూయాన్‌ను సత్కరించింది. 2022,జూన్ 28 నుంచి తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా భూయాన్ కొనసాగుతున్నారు.

# యుసిసిపై ఆ పార్టీలు తమ వైఖరి వెల్లడించాలి

## ద్రోహం చేసిన పార్టీలతో స్నేహం చేస్తున్నాయి

## భూ పంపిణీలో చిత్తశుద్ధి ప్రకటించుకోవాలి

### మీడియాతో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు



గురువారం అనంతపురంలో మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

**అనంతపురం, జులై 13 ప్రభాతవార్త బ్యూరో:** యూనియన్ సివిల్ కోడ్ (యుసిసి)పై రాష్ట్రంలో మూడు ప్రధాన పార్టీలైన వైఎస్సార్సీ, టిడిపి, జనసేన తమ వైఖరిని స్పష్టం చేయాలని సిపిఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి.రాఘవులు డిమాండ్ చేశారు. అనంతపురం నగరంలో జరుగుతున్న రాష్ట్ర కమిటీ సమావేశాలకు బివి.రాఘవులు, ఎంఎ.బేబి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం రేడియెంట్ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బివి.రాఘవులు, ఎంఎ.బేబి, అనంతపురం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బివి.రాఘవులు మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో యూనియన్ సివిల్ కోడ్ అంశాన్ని కేంద్రం ముందుకు తీసుకొస్తోం దని తెలిపారు. దేశంలో ప్రతి మతానికి ఒక పర్సనల్ లా ఉందని పేర్కొన్నారు. ఇందులో మహిళలకు వ్యతిరేకంగానున్న వాటిని మొదట సమీక్షించి, అన్నింటిలోనూ సమానత్వాన్ని తీసుకొచ్చాక దీన్ని అమలు చేయాలని తమ పార్టీ సూచిస్తోందన్నారు. మొదటి లా కమిషన్ ఇది వరకే దీనిపై రిపోర్టును ఇచ్చి యుందని గుర్తు చేశారు. ఆ రిపోర్టును ఇంత వరకు బయట పెట్టకుండా, మరో లా కమిషన్ వేసి హడావుడి చేయడం వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే అని విమర్శించారు. ఒక క్రమ పద్ధతిలో అన్ని పర్సనల్ లాలను సమీక్షిస్తూ ముందుకుపోవాలని మొదటి లా కమిషన్‌యే సూచించి ఉందని గుర్తు చేశారు. ఆ రకంగానే అమలు చేయాలని తాము భావిస్తున్నట్లు చెప్పారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయ న్నారు. ద్రవ్యోల్బణం 4.8శాతం నమోదైందని చెప్పారు. ఈ ధరల నియం త్రణకు కేంద్రం ఎటువంటిచర్యలు తీసుకోకపోవడం లేదని విమర్శిం చారు. ఇక రాష్ట్రంలో పేదలకు 60 వేల ఎకరాలు పంచుతామని మంత్రి వర్గంలో తీసుకున్న నిర్ణయం చిత్తశుద్ధితో అమలు చేసేదా లేక ఎన్నికల కోసం చేస్తున్నదా అన్నది ప్రశ్నార్థకంగా ఉందనన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. వాలెంటీర్ల వ్యవస్థపై మీడియా ప్రతినిధులు అడిగిన దానికి ఆయన స్పందిస్తూ ప్రజలకు సేవలను దగ్గర చేడానికి ఒక వ్యవస్థ ఏర్పాటు చేయడం సరైంది. కానీ దాన్ని ఆచరణలో ఏమి చేస్తున్నారన్నది ప్రధాన అంశమన్నారు. రాష్ట్రంలో ఈ వ్యవస్థద్వారా స్థానిక సంస్థలు అధికా రాలను, నిధులను నాశనం చేసే విధంగా ఉంద న్నారు. పంచాయితీలపరిధిలోకి వీటికి తీసుకొచ్చి సక్రమంగా సేవలందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**యుసిసి అంటే అల్ట్రా కమ్యునికల్ కాల్యుకులేషన్ మారింది : ఎంఎ.బేబి**

యూనిఫాం సివిల్ కోడ్ కాకుండా అల్ట్రా కమ్యునికల్ కాల్యూలేషన్స్ అనే అర్థం వచ్చే విధంగా కేంద్రంలోని బిజెపి మార్చి వస్తోందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి విమర్శించారు. యూనిఫాం సివిల్ కోడ్ అంటూ ఈ శాన్య రాష్ట్రాలకు, గిరిజనులకు, క్రిష్టియన్స్, దీని పరిధిలోకి రావన్న మాటలను బిజెపి నాయకులు చెబుతున్నారని గుర్తు చేశారు.

---

# తెలంగాణ ప్రాజెక్టులపై

# ఎపిది అపోహ మాత్రమే

## గోదావరిలో ఆంధ్రప్రదేశ్ వినియోగం 531 టిఎంసిలే

## కేంద్ర జలసంఘం నోట్‌లో స్పష్టీకరణ

**హైదరాబాద్, జులై 13 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం గోదావరి నదిపై కొత్తగా చేపట్టే ప్రాజెక్టులతో ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులపై ప్రభావం వుండదని అది కేవలం అపోహ మాత్రమేనని కేంద్రజలసంఘం స్పష్టం చేసింది. ఉమ్మడి రాష్ట్రానికి గోదావరిలో ఉన్న నీటిని పునర్విభజన తర్వాత రెండు రాష్ట్రాలకు ఎవరికెంత కేటాయించాలనే విషయాన్ని ట్రైబ్యునల్ తేల్చలేదని పేర్కొనడాన్నీ తోసిపుచ్చింది. గోదావరిలో ఏపి వినియోగం 531.908 టిఎంసిలు మాత్రమేనని కేంద్ర జలసంఘం స్పష్టం చేసింది. తెలంగాణ చేపట్టిన మోదికుంటవాగు, కడెం గూడెం ఎత్తిపోతల పథకాలకు అనుమతిపై ఈ నెల 14న కేంద్రజలసంఘం సాంకేతిక సలహా కమిటీ సమావేశం నిర్వహించ నుంది. వీటిపై తెలంగాణ సమర్పించిన డిపిఆర్‌లను ఆంధ్రప్రదేవ్‌తోపాటు ఇతర భాగస్వామ్య రాష్ట్రాలకు పంపిన జలసంఘం వాటి అభిప్రాయాలను కోరింది. గోదావరిలో రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ జరగలేదని ఎగువన ప్రాజెక్టులు నిర్మిస్తే దిగువనున్న తమకు నష్టం జరుగుతుందని ఏలాంటి కొత్త ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వకూడదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ మా పరిశీలనలో లేదు. ప్రస్తుతానికి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపిణీకి సంబంధించిన ఏలాంటి ఒప్పొందాలు లేవు. మొత్తం బేసిన్‌కు అమలులో ఉన్న గోదావరి ట్రైబునల్ అవార్డు ఆధారంగా అంతర్రాష్ట్ర జల ఒప్పొందం జరగకపోవడం, కొత్త ట్రైబ్యునలన ఏర్పాటు కాకవపోడం వంటివి ఉంటే అంతర్రాష్ట్ర రివర్ బేసిన్‌లో ఉన్న ప్రాజెక్టును జాగ్రత్తగా పరిశీలించి ఎగువ దిగువ ప్రాంతాల్లో భవిష్యత్‌లో జరిగే పరిణామాలను పరిగణలోకి తీసుకొని, కొత్త ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. నీటిపంపిణీ సంంధించి ఏలాంటి ఒప్పొంద జరుగలేదని ఆంధ్రప్రదేశ్ పేర్కొంది. మోదికుంటవాగుకు నీటి లభ్యత ఉండటంతో ఆమోదం తెలుపుతున్నామని కేంద్రజలసంఘం పేర్కొంది. పోలవరంకు ఏ ప్రాతిపదికన నీటి లభ్యత లెక్కకట్టామో అదే ప్రాతిపదికన తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆమోదం తెలుపుతున్నామని ఆంధ్రప్రదేశ్ అంగీకరించాల్సిందే అని ఖరాఖండిగా కేంద్రజలసంఘం స్పష్టం చేసింది. తెలంగాణ ప్రభుత్వం ములుగు జిల్లాలోని వాజెడు మండలంలో 2.25 టిఎంసిల నీటి సామర్థ్యంతో మోదికుంటవాగు ప్రాజెక్టును చేపట్టింది. 21349 ఎకరాలకు సాగు అందించే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూ. 500.26కోట్లతో 2.07 టిఎంసి నీటిసామర్థ్యంతో నిర్మించనున్నారు. 1958లో నిర్మించిన కడెం రిజర్వాయర్ సామర్థ్యం 7.60 టిఎంసిలు పూడిక పెరగడంతో అది 4.699 టిఎంసిల నీటిసామర్థ్యంకు కుచించుకు పోయింది. ఈ నేపథ్యంలో ఎల్లంపల్లి శిఖంలో కడెం గూడెం ఎత్తిపోతల పథకం నిర్మించాలని 2015లో నిర్ణయించారు. రూ138 కోట్లు నిర్మాణ వ్యయం అవుతాయి. 30వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరణ చేయడానికి ఇది ఉపయోగపడుతుంది.

---

# ఉభయజిల్లాల్లో రహదారుల అభివృద్ధికి సహకరించండి

## కేంద్రమంత్రి గడ్కరీకి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి వినతి



**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో రహదారుల అభివృద్ధిచేపట్టాలని, జాతీయ రహదారుల అనుసంధానంపై తగిన సహకారం అందించాలని రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు. తిరుమలలో ఉన్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని గురువారం ఉదయం మంత్రి పెద్దిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పారిశ్రామికంగా ఉన్న ప్రాధాన్యత, రహదారుల నిర్మాణం తదితర అంశాలపై వివరించారు. ఈ విషయ ంపై కేంద్రమంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించారు.

---

# శ్రీకాళహస్తిలోనే తేల్చుకుంటా!పవన్ కల్యాణ్

## నిష్కారణంగా మా కార్యకర్తలను కొడతారా? కేసులు పెడతారా?

**శ్రీకాళహస్తి,జూలై 13 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ధర్నా చేయటానికి ప్రయత్నించిన తమ పార్టీ కార్యకర్తలపై పోలీసుల తీరును నిశితంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ఖండించారు. పోలీసుల కథేంటో శ్రీకాళహస్తి లోనే తేల్చుకుంటానని ఛాలెంజ్ విసిరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధికార పార్టీ ఆగడాలను నిశితంగా విమర్శిస్తున్న జనసేన పార్టీకి చెందిన కోట వినూత, ఆమె భర్త చంద్రబాబులపై పోలీసులు దృష్టి పెట్టారు. ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామానికి ఓ ఫ్యాక్టరీ దారికి అడ్డంగా రోడ్డు నిర్మించినందుకు స్పందించిన జనసేన పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయటమే కాకుండా వారిపై అక్రమ కేసులు బనాయించారనే ఆరోపణ ఉంది. ఈ నేపథ్యంలో చంద్రబాబును విజయవాడలో అరెస్టు చేసి ఏర్పేడు పోలీసులకు అప్పగించారు. బుధవారం రాష్ట్రంలో ప్రభుత్వం వాలంటీర్లముసుగులో పార్టీపై సాగిస్తున్న దాడికి నిరసనగా రావణాసురుని రూపంలో జగన్ పది తలల రూపాన్ని తయారు చేసిన బొమ్మను దగ్ధం చేయటానికి ప్రయత్నించిన జనసేన నాయకులను హౌస్ అరెస్టుచేయగా కార్యకర్తలపై సిఐ అంజూ యాదవ్ విరుచుకుపడ్డారు. వారిని అరెస్టు అంటూ పోలీసు స్టేషన్‌కు లాక్కెళ్లారు. అక్కడ కొట్టే సాయి అనే కార్యకర్తను సిఐ అంజూ యాదవ్ చెంపలు వాయించారు



**శ్రీకాళహస్తిలోనే తేల్చుకుంటాను: పవన్**

శ్రీకాళహస్తిలో జనసేన నాయకులపై పోలీసులు సాగిస్తున్న దాడులకు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. గురువారం ఆయన మాట్లాడుతూ తమ కార్యకర్తలపై నిష్కారణంగా కేసులు బనాయిస్తూ, అక్రమ అరెస్టులు అంతేకాక లాఠీ చార్జిలు చేయికున్న సంఘటనలతో శ్రీకాళహస్తిలోనే తేల్చుకుంటామని పవన్ కల్యాణ్ ప్రకటించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న తమ పార్టీ కార్యకర్త కొట్టే సాయిపై సిఐ చేయిచేసుకోవటాన్ని తీవ్రంగా పరిగణించారు. ప్రజాస్వామ్యంలో అందోళన చేసుకునేది ప్రాధమిక హక్కు. దానిని కాదనటానికి పోలీసులువరు? అని ప్రశ్నించారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న వారిపై చేయిచేసుకోవటం న్యాయమా? ఎంతైనా పోలీసులు కావచ్చు. ఎందుకు కొడతారు? శ్రీకాళహస్తి వచ్చి తేల్చుకుంటానని పవన్ కళ్యాణ్ ప్రకటించటంతో కార్యకర్తలు, పార్టీ నాయకుల్లో ఉత్సాహం చోటు చేసుకుంది.

---




# కామన్‌వెల్త్ దేశాల యూత్ గేమ్స్‌లో మెరిసిన హారిక

### వెయిట్‌లిఫ్టింగ్‌లో బంగారు పతకం కైవశం

**నెల్లిమర్ల, జూలై 13 ప్రభాతవార్త :** గ్రేటర్ నొయిడాలోని గౌతమ్‌బుద్ధ యూనివర్శిటీలో జరుగుతున్న కామన్‌వెల్త్ దేశాల యూత్ గేమ్స్ 2023 వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో విజయ నగరం జిల్లా నెల్లిమర్ల మండలం కొండవెలగాడ గ్రామానికి చెందిన బెల్లాన హారిక 59కిలోల కేటగిరీలో పాల్గొని 172 కిలోల బరువును ఎత్తి గురువారం ఈ బంగారుపతకం సాధించింది. గతంలోకూడా జాతీయ స్థాయిలో ఇండియా పోటీల్లోనూ, రాష్ట్ర స్థాయివెయిట్ లిఫ్టింగ్ పోటీల్లోనూ పాల్గొని పలు బహుమతులను సాధించింది. ఈమె తండ్రి బెల్లాన శ్రీను రోజు వారి కార్మికుడు, తల్లి గౌరి గృహిణి. అంతర్జాతీయ స్థాయిలోజరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించడంపట్ల ఎపిఎస్ ఆర్‌టిసి విజయ నగరం రీజియన్ ఛైర్‌పర్సన్ గదల బంగారమ్మ, జెడ్‌పిటిసి సన్యాసినాయుడు, అభినందించారు.

---

# పవన్ కల్యాణ్‌పై కృష్ణలంక పోలీసులు కేసు నమోదు

**విజయవాడ,జులై 13,ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై విజయవాడ కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేసారు. పవన్ కల్యాణ్ ఇటీవల ఏలూరు నిర్వహించిన వారాహి యాత్రలో గ్రామసచివాలయాల వలంటీర్ వ్యవస్థపై ఆరోపణలు చేసారు. ఒంటరి మహిళ సమాచారాన్ని వలంటీర్లు అసాంఘిక శక్తులకు సమాచారం అందిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. పవన్ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం చేలరేగింది. పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలంటూ వలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు వలంటీర్లు పవన్ వ్యాఖ్యలపై డిజిపి రాజేంద్ర నాథ్‌రెడ్డికి ఫిర్యాదు చేసారు. నిన్న వలంటీరు సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజయవాడలోని కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేసారు. వలంటీర్లు వ్యవస్థపై అసత్య ఆరోపణలు చేసారని, సమాజం లోని తమను తలెత్తుకోలేకుండా ఆరోపణలు చేసారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సమాజంలో తమను తలెత్తకుండా ఆరోపణలు చేసారని దీనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఐపీసీ 153,153ఏ,505(2) సెక్షన్ల కింద పవన్ కల్యాణ్‌పై పోలీసులు కేసు నమోదు చేసారు. పవన్‌పై ఏలూరుతో సహా పలు జిల్లాలోని పోలీసు స్టేషన్లలో వలంటీర్లు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా ఈ విషయంలో పవన్ వలంటీర్లుపై ఏదో విధంగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఏలూరులో తాను చేసిన విమర్శలు వలంటీర్లు అందరిని ఉద్దేశించి అన్న మాటలు కాదని పవన్ వివరణ ఇచ్చుకుంటునే ఈ వ్యవస్థపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని వెల్లడించారు. ఈ పరిణామాల నడుమ ఆయనపై విజయవాడ కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేసారు.

---




# రూ.2.5లక్షల నానో ఎరువులు విరాళం

**తిరుమల, జులై 13 ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్‌కు చెందిన ఫెర్టిలైజర్స్ తయారీ సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ యాజమాన్యం తమ నూతన ఉత్పత్తులైన నానో ఎరువులను తిరుమల తిరుపతి దేవస్థానానికి విరాళంగా అందించారు. 2.5లక్షలు రూపాయలు విలువైన నానో డిఎపి, ఆక్యూమిస్ట్‌కాల్షియం,గార్డిన వంటి నానో ఫెర్టిలైజర్స్ ఉన్నాయి. వీటిని గురువారం ఉదయం తిరుమల పాపవినాశనంమార్గంలోని టిటిడి గార్డెన్ కార్యాలయం వద్ద సూపరింటెండెంట్ శ్రీనివాసులుకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ వైస్‌ప్రెసిడెంట్ జివి సుబ్బారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శంకర్‌సుబ్రమణ్యం అందజేశారు. ఆ సంస్థ తమ కొత్త ఉత్పత్తులను మొదట శ్రీవేంకటేశ్వరస్వామికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్‌ప్రెసిడెంట్లు సత్యనారాయణ, మాదట్ అధికారి హరీష్‌మాత, మార్కెటింగ్ అధికారి మురళి పాల్గొన్నారు.

---

# మనిషి తలరాతను మార్చడం చదువుకే సాధ్యం

## పేద విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## అమ్మఒడి చెక్కు పంపిణీలో ఎంపి మిథున్‌రెడ్డి


గురువారం మదనపల్లెలో అమ్మఒడి పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి మిథున్ రెడ్డి

**మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :** మనిషి తలరాతను మార్చడం చదువుకే సాధ్యమని, పేద విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట ఎంపి, లోకసభ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని టిప్పుసుల్తాన్ మైదానం నందు మదనపల్లెకు సంబంధించి అమ్మఒడి మెగా చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడం జరిగిందన్నారు. పేద పిల్లలు బాగా చదవాలన్న మంచి ఆశయంతో అమ్మఒడి పథకాన్ని శ్రీకారం చుట్టి ఏటా రూ.15వేలు తల్లులు ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. విద్యార్థులు బాగా చదివి డాక్టర్లు, ఇంజనీర్లు కావాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకోసం ఇంగ్లీష్‌మీడియం తీసుకొచ్చారన్నారు. విద్యాదీవెన, వసతిదీవెన, విద్యాకానుకల్లో యూనిఫామ్, పుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా ఇస్తోందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం విద్యకు ఇంత ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. వాలెంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు. చివరి అమ్మఒడి కార్యక్రమం ఇదేనన్నారు. జగనన్న సురక్షతో ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ పేద విద్యార్థుల సంక్షేమంకోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. విద్యార్థులు బాగా చదివి, ఇంజనీర్లు, డాక్టర్లు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 14ఏళ్లల్లో చేయని అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ నాలుగేళ్లల్లో చేసి చూపించారన్నారు. జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్కరికి ఉచితంగా నాణ్యమైన విద్యను అందజేయాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. అనంతరం ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్ల చేతుల మీదుగా మెగా చెక్కును అందజేశారు. తొలుత కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేశాయి.

ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపి రెడ్డప్ప, జడ్పి ఛైర్మెన్ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, పిడిఎండిసి ఛైర్మెన్ షమీంఅస్లాం, మున్సిపల్ ఛైర్మెన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్‌లు జింకాచలపతి, నూర్‌అజాం, ఆర్డీఓ మురళి, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, ఎంపిపి రెడ్డప్ప, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# చంద్రయాన్-3 ద్వారా నూతన పరిశోధనలు

## ఇస్రో రిటైర్డ్ సైంటిస్ట్ రామకృష్ణ

**హైదరాబాద్, జులై 13,ప్రభాతవార్త:** చంద్రయాన్ 3ద్వారా చంద్రుడిపై నూతన పరిశోధనలు నిర్వహించి ప్రపంచానికి కొత్త విషయాలు చాటి చెబుతామని ఇస్రో రిటైర్డ్ శాస్త్రవేత్త రామకృష్ణ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్లాటినం సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎన్.రఘునందన్‌రావు అధ్యక్షతన టూ ది మూన్ అండ్ బియాండ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తన 38ఏళ్ల సర్వీస్‌లో ఇస్రో అనేక పరిశోధనలు చేసి విజయంతంగా ప్రయోగించిందన్నారు. భూమిపై మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారిన క్రమంలో చంద్రుడిపై నివాసం తదితర అంశాలపై పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. చంద్రుడిపై దక్షిణ ధ్రువంలోకి ఈరాకేట్‌ను ప్రయోగిస్తున్నారని ,రోవర్ ద్వారా అనేక విషయాలను వెలుగులోకి తీసుకువస్తామన్నారు. 2001లో చంద్రయాన్1, 20019లో చంద్రయాన్ 2 ప్రయోగించగా తాజాగా చంద్రయాన్3 విజయంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం చంద్రయాన్ 3పై రూపొందించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈసమావేశంలో ఓయూ ప్రొఫెసర్లు జి.రాందాస్, కె.వెంకటేశ్వర్‌రావు, సెంటర్ ఫర్ స్పేస్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్‌కే పేటెంట్

## సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్ జులై 13, ప్రభాతవార్త:** సెల్ఫీ విత్ జలయజ్ఞం కార్యక్రమంతో తెలంగాణలో కాంగ్రెస్ నీటిపారుదలకు చేసి అభివృద్ధిని ప్రజలకు వివరిస్తామని సిఎల్ పి లీడర్ భట్టివిక్రమార్క ప్రకటించారు. ఉచిత విద్యుత్‌పై బిఆర్‌ఎస్‌నేతలు గోబెల్ ప్రచారం చేస్తున్నారని అది మా మానసపుత్రిక కాంగ్రెస్ పార్టీకి మాత్రమే పేటెంట్ హక్కు ఉంటుందని తెలంగాణ కాంగ్రెస్ శాసనసభ పక్షనేత భట్టి విక్రమార్క అన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బిఆర్‌ఎస్ గోబెల్స్ వక్రీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు మరింతనాణ్యమైన కరెంటు ఇవ్వాలన్నదే తమ విధానంఅని రేవంత్‌రెడ్డి వెల్లడించారని ఆయన తెలి పారు. ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పేటెంట్ ఎవరూ వూహించని సమయంలో ఆర్థికపరమైన ఇబ్బందులు నాడు కాంగ్రెస్ ఆపథకాన్ని అమలు చేసిందని ఇపుడు ఎవరో వచ్చి ఉచిత కంరెంటు ఇస్తున్నామని చెబితే అంతకంటే హాస్యాస్పదం ఉండదని ఆయన అన్నారు. త్వరలో సెల్ఫీవిత్ జల యజ్ఞం కార్యక్రమం చేపడుతామని ఆయన చెప్పారు, తాము చేపట్టిన ప్రాజెక్టువద్దకు వెళ్ళి సెల్ఫీతీసుకొని ఆప్రాజెక్టు సమాచారం అందరికి ఇస్తామనిఆయన చెప్పారు.

---

# 'క్రమబద్ధీకరణ' ముసుగులో పేదల భూములు హాంఫట్

## 25లక్షల ఎకరాలను వైఎస్సార్సీ భూబకాసురుల పరం చేయటానికి సిఎం జగన్నాటకం

## క్రమబద్ధీకరించే భూముల వివరాలు, సర్వేనెంబర్లతో ప్రజల ముందు పెట్టాలి

### టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి డిమాండ్



**అమరావతి, జూలై 13, ప్రభాతవార్త ప్రతినిధి:** క్రమబద్ధీకరణ ముసుగులో పేదల భూములను జగన్‌రెడ్డి ప్రభుత్వం అన్యాక్రాంతం చేస్తోందని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి విమర్శించారు. నాలుగేళ్లగా అడ్డగోలుగా కొట్టేసిన 26 లక్షల ఎకరాలను వైఎస్సార్సీ భూబకాసురుల పరం చేయటానికి సిఎం జగన్నాటకానికి తీరతీశారని దుయ్యబట్టారు. గురువారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో పట్టాభి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వానికి నిజంగా పేదలకు భూములపై హక్కులు కల్పించే ఆలోచన చేస్తే, తక్షణమే రాష్ట్రంలోని అసైన్డ్ భూములు, ఇతర భూములు ఎవరి స్వాధీనంలో ఉన్నాయో, ఏప జిల్లాల్లో ఎంతెంత భూమి ఎవరిపేరుతో ఉందో సర్వే నెంబర్లతో సహా బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 22ఏ జాబితాలోని భూములు సహా అన్ని రకాల భూముల వివరాలకు సంబంధించి పూర్తివాస్తవాలతో తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. పేదలకు భూమిలిచ్చే ఆలోచన జగన్‌కు ఉంటే, గతంలో ఇళ్లపట్టాల పేరుతో పేదల సాగులోని అసైన్డ్ భూమిలో ఉన్నవారిని పోలీసులతో కొట్టించి బలవంతంగా ఎందుకు లాక్కున్నారని ప్రశ్నించారు. భూముల క్రమబద్ధీకరణ ముసుగులో పేదలపేరు చెప్పి, రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల ఎకరాలభూములను తన పార్టీవారికి దోచి పెట్టటమే జగన్ ప్రధానలక్ష్యం అని విమర్శించారు. తాజాగా జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో అసైన్డ్ భూములను పేదలకు పంచటానికి తమ ప్రభుత్వం సిద్ధమైందని చెప్పిన సిఎం, ఎన్నికలకు 6,7 నెలల ముందు నయా స్కామ్‌కు పథక రచన చేస్తున్నారని ఆరోపించారు.. పేదలకు భూములు ఇవ్వాలని, భూములపై వారికి హక్కులు కల్పించాలన్న గొప్ప ఆలోచన సిఎంకు ఇపుడే ఎందుకొచ్చిందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. అధికారం లోకి వచ్చేది లేదు కాబట్టి, దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకుందాం.. మీరు కబ్జా చేసిన భూములపై సర్వాధికారులు మీకే కట్టబెడతానని చెప్పి, తన కబ్జాదారుల ముఠాపై దయతో ఆయనకు రావాల్సిన వాటాలు లెక్కలు తేల్చుకుని, నిన్నటి కేబినేట్ సమావేశంలో అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణకు చట్టసవరణ చేశారని దుయ్యబట్టారు.

కాగా చట్టసవరణకు సంబంధించి నిర్ణయం తీసుకోవటానికి సిఎం కమిటీ వేశారని, ఆ కమిటీకి అధ్యక్షుడిగా ధర్మాన ప్రసాదరావుకు అప్పగించారని అన్నారు. దొంగచేతికి తాళాలు ఇచ్చినట్టు, భూకబ్జాదారుల్లో అగ్రస్థానంలో నిలిచిన వ్యక్తికి కమిటీ అధ్యక్షుడిని చేశారని అన్నారు. విశాఖపట్నం శివారులో మాజీసైనికుల భూమిని కొల్లగొట్టింది మొదలు, అనేక భూఆక్రమణల ఆరోపణలు 'ధర్మాన'పై ఉన్నాయన్నారు. పేదలకు ఇళ్లపట్టాల పేరుతో అసైన్డ్ భూములు సేకరించటానికి ఆ భూములను సాగుచేసుకుంటన్న వారిని ఈడ్చి పడేసి, ఆభూములను లాక్కున్నారని, పేదల సాగులోఉన్న అసైన్డ్ భూములు లాక్కొని, పేదలకు ఇళ్లపట్టాలు పంచేబదులు, ఆ భూములపై హక్కుల్ని సాగుచేసుకుంటున్నవారికి ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. అధికారంలో కోల్పోయే సమయం లోనే పేదలు వీరికి గుర్తొస్తారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి పేదలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే క్రమబద్ధీకరించే భూముల వివాలన్నీ సర్వేనెంబర్లతో సహ ప్రజల ముందు ఉంచాలన్నారు. పేదల నోట్లో మట్టికొట్టి, వారి స్వాధీనంలోని భూముల్ని తనపార్టీ వారికి కట్టబెట్టాలని సిఎం జగన్ చూస్తుంటే గనుక, తగిన మూల్యం చెల్లించుకోవటం ఖాయమని అన్నారు. సిఎం ప్రతిఆలోచన, ప్రతి పథకం వెనుక అంతిమంగా జరిగేది దోపిడీయే అన్న విషయాన్ని ప్రజలంతా గ్రహించాలన్నారు.

---

# ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అధికార దుర్వినియోగం?

## భద్రతా సిబ్బందితో ఫొటో షూట్!

**తాండూరు, జులై 13, ప్రభాతవార్త :** ప్రభుత్వం తనకు రక్షణ కల్పించేందుకు ఏర్పాటు చేసిన భద్రతా సిబ్బంది విధులను అధికార పార్టీ ఎమ్మెల్యే దుర్వినియోగ పరిచారు. రక్షణగా ఉన్న భద్రతా సిబ్బందితో కలిసి సినిమాలో హీరో ప్రదర్శించినట్లు ఓ ఫొటో షూట్ చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అధికార పార్టీలోని ఓ వర్గంతో పాటు ప్రతిపక్ష పార్టీల నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ప్రభుత్వం తనకు కేటాయించిన సెక్యూరిటీ సిబ్బందితో సినిమా రీల్స్ చేయడం దుమారంగా మారింది. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం కేసులో కీలకంగా ఉన్న రోహిత్‌రెడ్డికి ప్రభుత్వం రక్షణగా వై కేటగిరీ భద్రత కల్పించింది.

తెలంగాణ ప్రభుత్వం
సత్తుపల్లి మునిసిపాలిటీ కార్యాలయం
కొటేషన్ ప్రకటన
Roc.No. E/SPL/79/2023 తేది: 13.07.2023
సత్తుపల్లి మునిసిపాలిటీ కమిషనర్ ఈ దిగువ పనికి కొటేషనులు కోరుతున్నారు. సౌర విద్యుద్దీపాలు, సౌర విద్యుత్ విధానం యొక్క అన్ని అనుబంధ పరికరాలతో సహా డిజైన్, సరఫరా, స్థాపన, పరీక్షలు మరియు కమిషనింగ్. బిడ్డర్/ఏజెన్సీ తమ కొటేషన్‌లను సీలు కొటేషన్‌లుగా కమిషనర్ చాంబర్‌లో దాఖలు చేయవలెను. కొటేషనుల ఆహ్వానానికి ముగింపు తేది: 19.07.2023 ఉ.11.30గం. వరకు. ఏవైనా సంశయాలకు కె.సుజాత, కమిషనర్, సత్తుపల్లి మునిసిపాలిటీ వారిని సంప్రదించవచ్చును. సెల్ నం: 8008801220, 9030613631. మెయిల్: npsathupalli@gmail.com/npsathupalli2@gmail.com.
సం/-. కమిషనర్, సత్తుపల్లి మునిసిపాలిటీ, ఖమ్మం జిల్లా, TS.
DIPR.No.4214-PP/CL/Advt/1/2023-24 తేది: 13.07.2023

AI ENGINEERING SERVICES LIMITED (AIESL)
(A Govt. of India Undertaking)
Near Gate No. 3, MRO Complex, RGI Airport
Hyderabad-500 108, Ph.: 040-23477636/637
TENDER FOR FABRICATION AND MAINTENANCE OF AIRPORT EQUIPMENT AT HYDERABAD
VISIT WEBSITE "www.aiesl.in/Tender.aspx"
Tender No. & Date: HYEF/MRO/FWMS/2023/1119 Dated : 14.07.2023
For Fabrication, Repair, Welding & Painting of Trestles, Stands, Trollies, Replacement of Ground Locks, PU Wheels and other Engineering Jobs.
LAST DATE & TIME: 27.07.2023 (Thursday) at 1400 Hrs

మతం మానవుని కోసమే కానీ,
మానవుడు మతం కోసం కాదు.

-అంబేద్కర్

# విస్తరిస్తున్న పేదరికం!

ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అందుకోసం పేదల అభ్యున్నతికి గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు పదేపదే చెప్పుకుంటున్నా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా భారతదేశంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. మొత్తం సంపదలో దాదాపు యాభై ఎనిమిది శాతంపైగా వేళ్లమీద లెక్కపెట్టగలిగిన పిడికెడు మంది గుప్పిట్లో చిక్కుకుపోయిందనే విస్తుపోయే విషయాలు అనేక అధ్యయనాల్లో వెల్లడవుతున్నాయి. పేదల ఆదాయం సంగతి అటుంచి కనీసం మూడుపూటల తిండికి నోచుకోలేని వారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. పేదరిక నిర్మూలనకు పథకాలతో సాధించామని చెప్పుకుంటున్న ప్రగతి కరోనాతో పాతాళలోకానికి పడిపోయిందనే చెప్పొచ్చు. కొవిడ్ కారణంగా కోట్లాది మంది భారతీయులు పేదరికంలోకి జారిపోయారని అమెరికాకు చెందిన ఒక పరిశోధనా కేంద్రం విస్పష్టంగా ప్రకటించింది. ధనికులు, పేదల మధ్య ఆదాయవ్యత్యాసాలు కొవిడ్ కారణంగా మరింతగా పెరిగాయని ఆక్స్‌ఫామ్ నివేదిక స్పష్టం చేస్తున్నది. లాక్‌డౌన్ అమలులోకి వచ్చిన తర్వాత దాదాపు పదిహేను కోట్ల మందికిపైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పోగొట్టుకున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలతోపాటు అసంఘటితరంగాల్లో పనిచేస్తున్నవారు ఒక్కసారిగా పేదరికంలోకి జారిపోయారు. నిరుద్యోగం అప్పటికే తాండవిస్తున్నా కరోనా తర్వాత మరింతగా పెరిగిపోయింది. కరోనాతో దేశంలో పెరిగిన పేదరికంపై అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవడానికి నిర్మాణాత్మకమైన ప్రయత్నం జరగలేదనే చెప్పొచ్చు. ప్రపంచవ్యాప్తంగా కూడా పేదరికం పెరిగినట్లు ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి. కరోనా తీవ్రంగా ఉన్న 2021లో ప్రపంచవ్యాప్తంగా ఏడు కోట్ల డెబ్బైలక్షల మంది తీవ్రమైన పేదరికంలోకి జారిపోయారని ఐక్యరాజ్యసమితి నివేదిక విశ్లేషించింది. ఆకలితో అలమటించే పరిస్థితులను రూపుమాపాలనే లక్ష్యాన్ని అందుకోవడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చని కూడా ఆ నివేదికలో ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. 2030 నాటికి ఆకలిసమస్యను అధిగమించాలని ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరడానికి మరో ఏడేళ్లమాత్రమే మిగిలి ఉన్నా ఆకలితో అలమటించేవారి సంఖ్య యేడాది యేడాదికి పెరుగుతుండడంతో లక్ష్యానికిచేరువయ్యే అవకాశాలు కన్పించడం లేదు. వాస్తవంగా పేదరికం ఆకలి సమస్యను ప్రపంచంనుంచి తరిమివేయాలని 2015లో ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాన్ని (ఎస్‌డిజీ) నిర్దేశించుకున్నది. కానీ అప్పటికంటే ప్రస్తుతం అదనంగా పద్దెనిమిది కోట్లమంది పెరిగారు. దీనికితోడు ప్రపంచంలో ప్రతిముగ్గురిలో ఒకరు అంటే దాదాపు రెండు వందల ముప్పైఒకకోట్ల మంది ఒక మోస్తరు నుండి తీవ్రమైన ఆహారభద్రత సమస్యను ఎదుర్కొంటున్నారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని భరించేస్థితిలో లేనివారి సంఖ్య కూడా రోజురోజుకీ పెరిగిపోతున్నదని ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోనే ఫుడ్అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ విడుదల చేసిన నివేదికలో స్పష్టంచేసింది. ఈపరిస్థితి ఇలాగే కొనసాగితే 2030 నాటికి ప్రపంచజనాభాలో ఎనిమిది శాతం మంది పోషకాహారలోపానికి గురవుతారని అంటే 2015లో ఉన్న స్థాయికే మళ్లీ చేరుకుంటామని నివేదికలో హెచ్చరించారు. ఇండోనేషియా, చైనా, లావోస్, బంగ్లాదేశ్ తదితరదేశాల్లోని పదిశాతం ధనికుల సంపద గతరెండు దశాబ్దాల్లో పదిహేను శాతంపెరిగింది. అదే సమయంలో దేశంలో ఆర్థికంగా అట్టడుగున ఉన్న పదిశాతం ప్రజలసంపాదన దాదాపు పదిహేడు శాతానికి మించి పడిపోయింది. కూలీల చెల్లింపుల విషయంలో ఆసియాదేశాల్లో మహిళలపై వివక్షతీవ్రంగానే ఉంది. ఒకే పనిచేస్తున్నా పురుషులకు ఇచ్చే కూలీలు మహిళలకు ఇవ్వడంలేదు. వేతనాల చెల్లింపుల్లో ఈ వివక్ష భారత్‌లోనే ఎక్కువగాఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారతదేశానికి సంబంధించి పేదరికంపై ఏనాటి నుంచో పోరాటం చేస్తున్నారు. లక్షలాదికోట్ల రూపాయల ప్రజాధనంతో వివిధరకాల పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారు. కానీ వాటి ఫలితాలు ఆశించిన స్థాయిలో కన్పించడం లేదు. స్వల్పవృద్ధి తప్పిస్తే పేదరికాన్ని నిర్మూలించలేకపోతున్నారు. పేదకుటుంబాలకు ఆకలిబాధ లేకుండా చేయాలనే లక్ష్యంతో ఎన్నోసబ్సిడీ పథకాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నది. ప్రజాపంపిణీ వ్యవస్థ అందులో అతిపెద్దది. దేశంలో సగానికిపైగా ప్రజలు ఈ పథకం కిందలబ్ధిపొందుతున్నారు. ఈ లబ్ధిపొందే వారిసంఖ్య అంతకంతకు పెరుగుతుండడం పేదలసంఖ్య పెరుగుతుందనే సంకేతాలు ఇస్తున్నది. మరొకపక్క గ్రామీణాభివృద్ధి సంస్థ చెబుతున్న లెక్కలకు ప్రజాపంపిణీవ్యవస్థ లెక్కలకు పొంతనఉండడం లేదు. ఆ లెక్కల ప్రకారం పేదల సంఖ్య తగ్గిపోతుంటే ప్రజాపంపిణీ సంస్థ లెక్కల్లో పేదరికం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. ఎన్నిపథకాలు రూపొందించినా, మరెన్ని నిధులు వెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వకపో వడానికి మూలాలపై అన్వేషణ జరగాలి. దానంతట అదే తగ్గిపోతుందనుకుంటే భ్రమ. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్ర పోషిస్తూనే పేదరికాన్ని నిర్మూ లించడం సాధ్యపడుతుందనే విషయాన్ని టాంజేనియా అనుభవం చెబుతున్నది. ప్రభుత్వ విధానాలు అందుకు అనుగుణంగా ఉండాలి. ఆర్థికాభివృద్ధితోపాటు సంపద, పంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్య, విద్య తదితర అంశాలపై కేంద్రీకరించాలి.

రామా అంటూ హిందువులు, అల్లా అంటూ ముస్లింలు మరణిస్తారు. ఆ ఇద్దరి మధ్య తేడా చూడనివాడే ధన్యజీవి.



కబీర్

మతాలన్నీ చేరి మతిచెడి కలహిస్తే, ప్రేమ అనేమాట పారిపోతుంది. ప్రేమలేని మతం పిచ్చిగా మారుతుంది.



విశ్వయోగి విశ్వంజీ

# ప్రజావాక్కు



### కఠిన చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో ఓటర్ల నమోదులోనూ, తొలగించడంలోనూ అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి. చాలావరకు బూత్ లెవెల్ అధికారులు లాలూచీతో అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారు. వృద్ధులు, నిరక్షరాస్యులు వారి ఓట్లు ఉన్నాయా లేదా చూసుకోలేరు. ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని ఓటరుజాబితాల ప్రక్రియనురాష్ట్ర ప్రభుత్వ అధికారుల నుంచి తొలగించాలి. తప్పులు జరిగిన చోట ఆయా అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తిరుపతిలోజరిగిన అవకతవకలు అలసత్వంతో చేసినవి కావు. జిల్లా కలెక్టర్‌స్థాయి నుంచి పోలీసుల వరకు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించారు. కేవలం కొద్దిమందిపై సస్పెన్షన్ చర్యలతో సరిపెట్టడం సరికాదు. దొంగఓట్ల విషయంలో అధికారులువక్రభాష్యాలు చెబుతూ సమర్థించుకుంటున్నారంటే ఎంత లాలూచీగా వ్యవహరిస్తున్నారో అర్థం అవుతున్నది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాల్లో ఆహారపదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిపోతూ ఉన్నది. ముఖ్యంగాహోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌లో ఎక్కువగా కల్తీపదార్థాలు విక్రయిస్తూ ఉన్నారు. ఆహార పదార్థాల్లో రుచికోసం రంగులుకలపడం, మసాలాలు అధికంగా వాడటంవల్ల అవి తిన్నవారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చిజీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాతపడుతూ ఉన్నారు. సంబంధితఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడం వల్ల వారు ఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరిబారిన పడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చుపెడుతున్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సమస్యలను పరిష్కరించండి

పంచాయతీరాజ్ విభాగంలో నెలకొన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించే ప్రయత్నం ప్రభుత్వ యంత్రాంగంచేయాలి. జిల్లా పరిషత్‌లకు పోస్టులనుపెంచాలి. అలాగే చాలాస్కూళ్లలో జూనియర్ అసిస్టెంట్ పోస్టులు అసలులేవు. పాఠశాలలకు జూనియర్ అసిస్టెంట్ పోస్టులను తప్పకుండా మంజూరు చేయాలి. అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### పాతపెన్షన్ అమలు చేయాలి

రెండువేల మూడు డియస్సీ ఫలితాలొచ్చినా, రాజకీయంగా ఆలస్యమై నియామకాలు రెండుసంవత్సరాలు ఆలస్యంగా ఇవ్వడం వలన పాతపెన్షన్ కోల్పోయి అన్యాయంగా నూతన పెన్షన్‌లోకి నెట్టేయడం జరిగింది. ఇట్టి విషయమై సుప్రీంకోర్టు ఈ మధ్య రాజకీయ కారణాలతో ఫలితాలొచ్చినా నియామకాలు ఆలస్యమైనవారికి పాతపెన్షన్ వర్తింపచేయాలని చాలాస్పష్టమైన తీర్పునిచ్చింది. 2003నోటిఫికేషన్ వెలువడ్డప్పుడు దాంట్లో సిపియస్ ప్రస్తావనఎక్కడాలేదు. సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పును కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నా, మన రాష్ట్రంలో అమలు చేయడం లేదు. జి.ఓనవంబర్ 57ను అర్హులందరికి వర్తింపచేయాలని స్పష్టంగా చెప్పడం జరిగింది. పెన్షన్ అనేది ప్రతి ఉద్యోగి హక్కు. ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజాక్షేమమే తమక్షేమమనే ఈ ప్రభుత్వం ఈ పాతపెన్షన్ 2003 డియస్సీ, పోలీసు శాఖవారికి అదే సమయంలో విడుదలైన గ్రూప్-2 అభ్యర్థులందరికీ జి.ఓ.నంబర్ 57 ఇంప్లిమెంటేషన్ చేసి ఓ.పి.యస్ వర్తింపచేయాలి.

-సి.శేఖర్, పాలమూరు

### ఓటు కోసమే అవినీతి ప్రచారం

తెలంగాణ శాసనసభ ఎన్నికలలో బిజెపి చేతిలో ఓడిపోయేంత బలహీనంగా ఏమీలేదు. బిఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేకత ఉన్నా అది బిజెపి గెలుపునకు మాత్రం ఉపయోగపడదు. మరోవంక కాంగ్రెస్‌పార్టీకి గ్రామీణప్రాంతాల్లో మంచి క్యాడర్‌ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆపార్టీని అభిమానించేవారు చాలామంది ఉన్నారు. కర్ణాటకలో విజయం తరువాత ఆ సంఖ్య మరింత పెరిగింది. బలమైన ఈ రెండు పార్టీలను వెనక్కినెట్టి బిజెపి మొదటి స్థానంలోకి రావడం అనేది జరగని పని. ఎంత ప్రయత్నించినా నాయకత్వ మార్పులు చేసినా పెద్ద తలలు ఎన్నివచ్చి ప్రచారం చేసినా ఆ పార్టీకి మిగిలేది పెద్ద సున్నాయే.

-రాశి, హైదరాబాద్

### పంట బీమా చెల్లించాలి

పంటబీమా మొత్తంప్రభుత్వమే చెల్లిస్తుందని ఎన్నికల వాగ్దానం చేసి, పంటనష్టపోయిన రైతులకు మొండి చేయి చూపించడం దుర్మార్గం. బాధతో దిక్కుతోచని స్థితిలో న్యాయం చేయమని రోడ్లెక్కిన రైతులపై కేసులు పెట్టడం పాలకులకు ప్రజారంజకంగా పాలించడం చేతకాదని మరోసారిరుజువైంది. నమ్మి భూములిచ్చిన అమరావతి రైతులను పోలీసులు లాఠీలతో వేధిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు సంఘటితమై పాలకులు నిరంకుశ పోకడలను గట్టిగాఎదుర్కోవాలి. ఇందుకు రైతు సంఘాలు మరింత చురుకైన పాత్ర పోషించాలి.

-గడ్డిపాటి శ్రీహరి, పోతునూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ట్రిబ్యునల్స్ కాలహరణ కహానీ!

*ఆంధ్రప్రదేశ్ వంశధార నాగావళి నదులు అనుసంధానం చేస్తే శ్రీకాకుళం వాసుల ఇక్కట్లు తప్పుతాయి. 2021లో వంశధార ట్రిబ్యునల్ తీర్పు కూడా ఇచ్చింది. వంశధార నాగావళి నదుల అనుసంధానం చేసుకోవచ్చని, నేరెడు బ్యారేజీ నిర్మించుకోవచ్చని చెప్పింది. అయితే ఒడిశా సుప్రీం కోర్టుకెక్కి వంశధార ట్రిబ్యునల్ తీర్పు నోటీఫై చేయకుండా స్టే తెచ్చింది. కొసమెరుపు ఏమంటే అటు ఉత్తరాంధ్ర ఒడిశాతో ఇటు రాయలసీమ తెలంగాణతో గల వివాదంలో చిక్కుకొని గొంతెండిపోతున్నా గుక్కెడు నీటి కోసం తపించవలసి వస్తోంది. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు ఎంత ఆలస్యమైనా శ్రీశైలం జలాశయం దిగువ ప్రాంతాలకు వచ్చేనష్టం ఏమీ లేదు. ఎటొచ్చీ గోడదెబ్బ చెంపదెబ్బ రెండూ రాయలసీమ వాసులకే తగులుతుంది.*

**వి.శంకరయ్య**

దేశంలో అంతర్ రాష్ట్ర నదీజలాల వివాద పరిష్కారానికి నియమింపబడే ట్రిబ్యునళ్ల తీర్పులు ఇవ్వడంలో కాలహరణ జరుగుతోందని ఫలితంగా వ్యయం పెరగడంతోపాటు ఆలస్యం కావడంతో వివాదాలు కూడా మరింత జటిలం అవుతున్నాయని ప్రస్తుతం అమలులో ఉన్న విధానం మార్చుచేసిఒకే ట్రిబ్యునల్ నియమించాలని కేంద్రప్రభుత్వం భావిస్తున్నట్లు ఆ మధ్య వార్తలు వచ్చాయి. కాని ఆ తర్వాత ఏమైందో తెలియలేదు. 1956 అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టం అమలులోనికి వచ్చిన తర్వాత ఈ జలాల వివాదాలను సుప్రీంకోర్టు కూడా పరిష్కరించే అవకాశం లేకుండాపోయింది. ట్రిబ్యునళ్ల తీర్పు కేంద్ర ప్రభుత్వం నోటీఫై చేస్తే మంచైనా, చెడైనా సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకొనే అవకాశం లేదు. తిరిగి మరొక ట్రిబ్యునల్ తీర్పు వచ్చేవరకు అమలు జరుగవలసిందే. అప్పటివరకు ఏ రాష్ట్రమైనా కట్టుబడి ఉండాల్సిందే. అయితే బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు తమకు సమ్మతం కాదని తుది తీర్పు వచ్చిన 2013లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టుకెక్కి స్టే తెచ్చింది. పదేళ్ల గడుస్తున్నా ఈ కేసు ఈ నాటికీ పరిష్కారం కాలేదు. ఆ తీర్పు అమలులోనికి రాలేదు. ఫలితంగా బచావత్‌ట్రిబ్యునల్ ఇచ్చినతీర్పే కృష్ణ బేసిన్‌లో అమలు జరుగుతోంది. నదీజలాలను రాష్ట్రాల మధ్య పంపిణీ చేసే అవకాశం ఎటూ కేంద్ర ప్రభుత్వానికి లేదు. కావేరి జలాల వివాదంలో మాత్రం ఒకదఫా ప్రత్యేక పరిస్థితుల్లో సుప్రీంకోర్టు జోక్యం చేసుకొన్నది. ఇంత కథనం ఎందుకంటే రాష్ట్ర విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణజలాల వివాద పరిష్కారానికి బాధ్యత అప్పగించబడిన బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ఏళ్ల గడుస్తున్నా ఇంకా విచారణ సాగిస్తోంది. ట్రిబ్యునల్ కాలపరిమితి ముగిసినందున తాజాగా కేంద్ర జలవనరుల శాఖ 2024 మార్చి వరకు గడువు పొడగించినట్లు వార్తలు వెలువడ్డాయి. ట్రిబ్యునళ్ల తీర్పులు ఎంత ఆలస్యమయ్యే కొద్దీ అంతకు మించి వివాదం మరింత పెరుగుతోంది. ఫలితంగా ప్రాజెక్టుల నిర్మాణం ఆగిపోవడంతో వాటి వ్యయం కూడా పెరిగి తడిసి మోపెడు అవుతుంది. ఇదంతా ఒక చైన్ రియాక్షన్ లాగా సాగుతుంది. వాస్తవంలో రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు విచారణ సాగిస్తున్న బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పుతో సంబంధంలేకున్నా ప్రతి అంశానికి తెలంగాణ ప్రభుత్వం ట్రిబ్యునల్ తీర్పువచ్చేవరకు ఆగమని అడ్డగోలు వాదన చేస్తోంది. అదే సమయంలో మరో ట్రిబ్యునల్ వేయమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది. గతంలో కృష్ణగోదావరి నదులపై నియమింపబడిన ట్రిబ్యునళ్లు తుదకు కృష్ణ నదిపై రెండవ ట్రిబ్యునల్‌గా విచారణ జరిపిన ఇదే బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కూడా తీర్పు చెప్పేందుకు ఇంతకాలం తీసుకోలేదు. ప్రస్తుతం విచారణ జరుపుతున్న బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌లో ఒక సభ్యుణ్ణి నియమించడానికి కేంద్ర ప్రభుత్వం కొంత కాలం గడిపినా విచారణకు తీసుకొనే సమయం రికార్డు బ్రేక్ చేస్తుందేమో. గతంలో ఇదే ట్రిబ్యునల్ కృష్ణజలాల వివాద పరిష్కారానికి 2004లో నియమింపబడితే మధ్యంతర నివేదిక 2010లోనూ తుది నివేదిక 2013లో సమర్పించింది. అప్పట్లో కర్ణాటక, మహారాష్ట్ర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రాల మధ్య కృష్ణ జలాలను పంపిణీ చేసింది. ఇప్పుడు కేవలంరెండు రాష్ట్రాల మధ్య పంపిణీకి ఇన్నేళ్లు తీసుకోవడం ఒకింత ఆశ్చర్యమే. ప్రస్తుతం విచారణ జరుపుతున్న బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు రాష్ట్రవిభజనచట్టమే కరదీపిక. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89మేరకు గడువు పొడిగించారు. సెక్షన్ 89 సబ్‌సెక్షన్ (ఎ) ప్రకారం 1956 అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం కింద నియమింపబడిన ట్రిబ్యునల్ తీర్పు అమలులో ఉంటే అది ప్రాజెక్టుల వారీగా నీళ్ల పంపకం చేయకుండా మిగులు నీళ్ల ఉంటే రెండు రాష్ట్రాల మధ్య పంపకం



చేయాలని, నీటి ఎద్దడిరోజుల్లో ప్రొటోకోల్ నిర్ణయించాలని మాత్రమే ట్రిబ్యునల్‌కు బాధ్యత అప్పగించారు. వాస్తవంలో ప్రస్తుతం బచావత్ అవార్డు అమలులో ఉంది. బచావత్ ట్రిబ్యునల్ ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేసి ఉంది. అంతేకాదు బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ గతంలో కృష్ణబేసిన్‌లో రెండవ ట్రిబ్యునల్‌గా (సుప్రీంకోర్టు స్టేతో నోటీఫై చేయబడలేదు) నీటి కేటాయింపులు చేసినప్పుడు బచావత్ ట్రిబ్యునల్ ప్రాజెక్టుల వారీగా చేసిన కేటాయింపుల జోలికి ఏమాత్రం పోలేదు. నికర మిగులు జలాలను లెక్కగట్టి, భాగస్వామ్య రాష్ట్రాలమధ్య పంపిణీ చేసింది. ప్రస్తుతం బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు ఆలస్యమయ్యే కొద్దీ రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అంతర్‌రాష్ట్ర జల వివాదాలు మరింత పీటముడి పడకతప్పదు. ప్రస్తుతం తెలంగాణ వాదన పక్కన బెడితే ట్రిబ్యునల్ తీర్పు వెలువడితే గోదావరి మిగులు జలాలను పోలవరం నీళ్లను కృష్ణడెల్టాతోపాటు సాగర్ కుడి కాలువకు తరలించి తద్వారా కృష్ణలో మిగిలే నికర జలాలను రాయలసీమ తదితర మెట్ట ప్రాంతాలకు అధికారయుతంగా తరలించుకొనే వెసులుబాటు ఆంధ్రప్రదేశ్‌కు ఉంటుంది. ఇప్పుడు కూడా గోదావరి బేసిన్ నుండి కృష్ణ బేసిన్‌కు తెలంగాణ నీటిని తరలించుతోంది. ఎపి అంశానికొస్తే కృష్ణ బేసిన్ నుండి మరొక బేసిన్‌కు నీళ్ల తరలించకూడదని గగ్గోలు పెడుతోంది. అదే బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు వచ్చిన తర్వాత ఎపి గోదావరి బేసిన్ నుండి కృష్ణబేసిన్‌కు, కృష్ణ బేసిన్ నుండి పెన్నా బేసిన్‌కు బేషుగ్గా నీటిని అధికారయుతంగా బదలీ చేయవచ్చు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణబేసిన్‌లో తమకు సరైన వాటా దక్కలేదని తెలంగాణ చేసే వాదనకు బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పుతో ఫుల్‌స్టాప్ పడవచ్చు. ఆంధ్రప్రదేశ్ ఒక బేసిన్ నుండి మరొక బేసిన్‌కు అధికారయుతంగా నీటిని తరలించేందుకు న్యాయపరమైన చిక్కులు తొలగిపోతాయి. కృష్ణడెల్టాకు పట్టిసీమ లేక పోలవరం నీళ్ల వస్తాయి కాబట్టి ఆ నీటిని తమకు కేటాయించాలని తెలంగాణ కోరుతోంది. వాస్తవంలో ఆ పరిధి ట్రిబ్యునల్‌కు లేదు. అయినా తీర్పు కోసం వేచి ఉండకతప్పదు. ట్రిబ్యునల్ తీర్పు రాకమునుపే ఇలాంటి కేటాయింపులు చేస్తే తెలంగాణ చేతికి ఆయుధం ఇచ్చిన వారమవుతాం. గతంలో కూడా బచావత్ ట్రిబ్యునల్‌ను 1969లో నియమించితే 1973కల్లా నివేదిక సమర్పించింది. అప్పట్లో బచావత్ ట్రిబ్యునల్‌నే గోదావరి ట్రిబ్యునల్‌గా నియమించినందున కృష్ణజలాల పంపిణీ బాధ్యత ముగియగానే గోదావరి జలాల వివాదాన్ని విచారణ చేపట్టి 1980 కల్లా తీర్పు వెలువరించింది. ఏదిఏమైనా ట్రిబ్యునల్‌లు తీర్పులు ఇవ్వడంలో కాలహరణం జరిగినా సర్వోన్నత న్యాయస్థానంలో నదీ జలాల కేసులు సత్వరం పరిష్కారం కాకున్నా అంతర్‌రాష్ట్ర జలవివాదాల్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల వివాదాలు ముదిరి పరిష్కార దశ దాటిపోతాయి. ఆంధ్రప్రదేశ్‌కుచెందిన నిత్య క్షామపీడిత ప్రాంతమైన రాయలసీమ కృష్ణజలాల వివాదంలో చిక్కుకొనగా ఉత్తరాంధ్రకు చెందిన జిల్లాలు ఒడిశా రాష్ట్ర పేచీలతో సతమతమవుతున్నాయి. వంశధార నదికి చెంది గతంలో జరిగిన ఒప్పందం మేరకు గొట్టా బ్యారేజీ నిర్మింపబడింది. చెరి యాభై టియంసిలు నీళ్ల పంచుకోవాలి. ఇప్పుడు ఎపి 30 టియంసిలు నీళ్ల కూడా వాడుకోవడం లేదు. పైగా ఒడిశా ఒక్క చుక్క వినియోగించుకోవడం లేదు. మరో నదికి నీటిని మళ్లించుతోంది. ఇందులోభాగంగా ఆంధ్రప్రదేశ్ వంశధార నాగావళి నదులు అనుసంధానం చేస్తే శ్రీకాకుళం వాసుల ఇక్కట్లు తప్పుతాయి. 2021లో వంశధార ట్రిబ్యునల్ తీర్పు కూడా ఇచ్చింది. వంశధార నాగావళి నదుల అనుసంధానం చేసుకోవచ్చని నేరెడు బ్యారేజీ నిర్మించుకోవచ్చని చెప్పింది. అయితే ఒడిశా సుప్రీం కోర్టుకెక్కి వంశధార ట్రిబ్యునల్ తీర్పు నోటీఫై చేయకుండా స్టే తెచ్చింది. కొసమెరుపు ఏమంటే అటు ఉత్తరాంధ్ర ఒడిశాతో ఇటు రాయలసీమ తెలంగాణతో గల వివాదంలో చిక్కుకొని గొంతెండిపోతున్నా గుక్కెడు నీటి కోసం తపించవలసి వస్తోంది. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు ఎంత ఆలస్యమైనా శ్రీశైలం జలాశయం దిగువ ప్రాంతాలకు వచ్చేనష్టం ఏమీ లేదు. ఎటొచ్చీ గోడ దెబ్బ చెంపదెబ్బ రెండూ రాయలసీమ వాసులకే తగులుతుంది. ●

# ప్రభుత్వ ఆరోగ్య సేవలు మెరుగుపడేనా?

**దండంరాజు రాంచందర్ రావు**

తెలంగాణ రాష్ట్రం దేశంలో అత్యుత్తమ వైద్యసేవలందిస్తూ గొప్ప ప్రగతిని సాధించింది. పేద ప్రజలకు ఉత్తమమైన వైద్యసేవలందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో మూడోస్థానంలో నిలిచిందని నీతి ఆయోగ్ పేర్కొన్నది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి వల్ల 2014 సంవత్సరంలో 92గా ఉన్న మాతృమరణాల రేటు 2022 నాటికి గణనీయంగా తగ్గి 43కు చేరింది. ఈరోజు దేశంలో అతి తక్కువ మాతృమరణాలు జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ మూడోస్థానంలో ఉన్నది. ప్రతి లక్ష జనాభాకు సగటున 19 ఎంబిబిఎస్ సీట్లతో వైద్యవిద్యలో తెలంగాణ ప్రప్రథమ స్థానంలోఉన్నది. అదే విధంగా మెడికల్ పీజీ సీట్లలో ప్రతి లక్ష జనాభాకు 7 సీట్లతో దేశంలో రెండో స్థానంలో ఉన్నది. రాష్ట్రం ఏర్పడినప్పుడు కేవలం 1400 ఆక్సిజన్ బెడ్‌లు ఉండేవి. వాటి సంఖ్యను ఇరవై రెట్లుపెంచి 27,966 బెడ్‌లకు పెంచడం జరిగింది. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని ఆర్యోక్తి. చూపు తగ్గితే జీవితం మసకబారిపోతుంది. రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్నవారి కష్టాలు తీర్చడం కోసం ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని అమలు చేస్తున్నది. మొదటి దశ విజయ స్ఫూర్తితో రెండవ దశ కంటివెలుగు నేత్రవైద్యం నిరాటంకంగా కొనసాగింది. కంటిచూపు సమస్యల నివారణ కోసం రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున ఉచితకంటి పరీక్షలు జరిపి కళ్లద్దాలను సైతం అందిస్తున్న కంటి వెలుగు పథకం దేశానికి మార్గదర్శకంగా నిలిచింది. 2018లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రభుత్వం ఒక కోటి 54 లక్షల మందికి పరీక్షలు నిర్వహించి, 40 లక్షలకుపైగా కళ్లద్దాలను పంపిణీ చేసిరికార్డు సృష్టించింది. ఈ కంటి వెలుగు కార్యక్రమం చూసి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్‌మాన్ తమతమ రాష్ట్రాల్లోనూ కంటివెలుగును అమలు చేస్తామని ప్రకటించడం గర్వకారణం. తెలంగాణ ప్రభుత్వం వరంగల్‌నగరంలో అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలతో హెల్త్‌సిటీ నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా 1100 కోట్ల ఖర్చుతో రెండువేల బెడ్ల సామర్థ్యంతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే దీన్ని పూర్తి చేసి ప్రారంభించాలని ప్రభుత్వం బలమైన సంకల్పంతో ఉంది. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలని, అందుకు తగిన స్థాయిలో భవనాలు, వసతులుఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలకు వైద్యవిద్యను చేరువచేస్తూ వైద్య సేవలను మరింత విస్తృత పరిచేందుకు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగింది. సమైక్యపాలనలో తెలంగాణ ప్రాంతంలో కేవలం మూడే మెడికల్ కాలేజీలు ఉండేవి. రాష్ట్రంలో వైద్యసేవలను మరింత విస్తరించాలని పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పెద్దఎత్తున సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లను నిర్మిస్తున్నది. రాజధాని నగరం హైదరాబాద్ నలువైపులా గచ్చిబౌలి, ఎల్బీనగర్, అల్వాల్, సనత్‌నగర్ ప్రాంతాల్లో ప్రభుత్వం భారీఎత్తున సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టింది. వీటి నిర్మాణంలో 4,200 పడకలు అందుబాటులోకి వస్తాయి. వీటితోపాటు నిమ్స్‌లో మరో రెండువేల పడకలు కోసం అదనంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవలనే శంకుస్థాపన చేశారు. ఉమ్మడిరాష్ట్రంలో తెలంగాణలో కేవలం మూడంటే మూడే డయాలసిస్ సెంటర్లు ఉండేవి. తెలంగాణ ప్రభుత్వం పేషంట్లు పడుతున్న బాధలను గుర్తించి 104 డయాలసిస్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చింది. కెసిఆర్ ఉదారహృదయంతో డయాలసిస్ పేషంట్లకు ఆసరా పింఛన్లు సైతం అందిస్తుండడంతో వారికెంతో ఊరట లభించింది. వీరికి ఉచిత బస్‌పాస్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. గర్భం ధరించిన దశలో రెక్కాడితే కానీ డొక్కాడని నిత్యంకష్టపడే మహిళలు కోల్పోయే ఆదాయాన్ని ప్రభుత్వమే అందించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో కెసిఆర్ కిట్‌పథకం ప్రారంభించినారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మహిళలు సురక్షితంగా ప్రసవించాలనే లక్ష్యంకూడా ఈ పథకంలో ఒక భాగం. కెసిఆర్ కిట్‌లో తల్లీబిడ్డలకు ఉపయోగపడే 16 వస్తువులతో కూడిన ప్రత్యేక కిట్‌ను ప్రభుత్వం అందిస్తున్నది. కెసిఆర్ కిట్‌పథకం అమలుతోపాటు ఎంసిహెచ్ హాస్పిటళ్లను బలోపేతం చేయడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యరెట్టింపు అయి 61 శాతానికి పెరిగింది. గర్భవతులలో పోషకాహారలోపం తలెత్తకుండా ఉండేందుకు న్యూట్రిషన్ కిట్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. గర్భిణుల్లో రక్తహీనత సమస్య అధికంగా ఉన్న ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జోగులాంబ గద్వాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్, ములుగు, నాగర్‌కర్నూలు, వికారాబాద్‌లలో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ●

# తెలంగాణలో బిజెపికి భవిష్యత్ ఉందా?

**డాక్టర్ కోలాహాలం రామ్‌కిశోర్**

ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలను బట్టి ఇప్పుడు తెలంగాణలో బిజెపిలో నాయకుల మధ్య ఆధిపత్య పోరు మొదలైంది. బిజెపిలో ప్రధానంగా మూడు వర్గాల వారు ఉన్నారు. మొదటి వర్గంలో ఆర్ఎస్ఎస్ మూలాలు ఉండి, మొదటి నుండి బిజెపి నియమావళికి కట్టుబడ్డ కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్, రామచందర్‌రావు, అరవింద్, రాజాసింగ్ వంటి నాయకులు ఉన్నారు. రెండవ వర్గంలో ఇతర పార్టీల నుండి వచ్చి చేరిన వారు. వారిలో ప్రముఖులు విజయశాంతి, రఘునందనరావ్ మొదలైనవారు ఉన్నారు. ఇక మూడవ వర్గంలో డి.కె అరుణ, ఈటెల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మొదలైన నాయకులు ఉన్నారు. రెండవ వర్గం, మూడవ వర్గాల నుండి వచ్చిన నాయకులను ఆర్ఎస్ఎస్‌లో బిజెపిలో ఉన్న అంతర్గత కఠినమైన క్రమశిక్షణ, వారికి లేదు. వారుకేవలం కెసిఆర్‌తో వ్యక్తిగతంగా ఏర్పడిన విభేదాల కారణంగా కెసిర్‌పై వ్యక్తిగత కక్షతో ఆయనను ఎలాగైనా గద్దె దింపాలన్నది వారి ఏకైక లక్ష్యం. పనిలో పనిగా తమకు బిజెపిలో ఏదైన తమ హోదాకు అనుభవానికి, గౌరవానికి తగిన గుర్తింపునిస్తూ పదవులు దక్కాలని వారు ఆశిస్తున్నారు. ఇలాంటి డిమాండులు చేసేవారంటే బిజెపి పార్టీకి గిట్టదు. కానీ కెసిఆర్‌ను తెలంగాణలో బలహీనపరచడానికి వారిని పార్టీలో కలుపుకుంది బిజెపి. బిజెపిలో చేరిన వారు 'వ్రతం చెడి' వచ్చినందుకు, తమకు తగిన ఫలితం దక్కాలిగా? కానీ బిజెపి కేంద్ర నాయకత్వం వారిపట్ల ఉదాసీనంగా ఉంది. దానితో తమకు తగిన గుర్తింపు, పదవులు, హోదా దక్కకపోవడంతో వారు తీవ్ర నిరాశకు లోనైనారు. లోలోపల రగిలిపోతున్నారు. కాంగ్రెస్ పార్టీలోవలె ఏదిపడితే అది మీడియా ముందు మాట్లాడటానికి బిజెపిలో అనుమతి, స్వేచ్ఛ ఉండదు. పైగా తాము రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కంటే సమర్థులం అనే నమ్మకం వారికి ఉంది. పైగా బండి సంజయ్ మాటతీరు, తమను లక్ష్యపెట్టని వ్యవహారశైలి, వారికి నచ్చడం లేదు. పైగా 'మునుగోడు' ఉప ఎన్నికల్లో పార్టీ ఓడిపోవడంతో రాష్ట్ర అధ్యక్షుడిగా బండిసంజయ్‌ని దించాలనే గూడుపుఠాని రహస్య సమావేశాలు అసంతృప్తులు నిర్వహించారు. పైకి తామంతా ఒక్కటే అని చెబుతున్నా వివిధ సందర్భాల్లో వారు మీడియా ముందు వ్యక్తపరిచిన, భావాలు నిజాలు తెలుపుతున్నాయి. వాస్తవానికి బిఆర్‌యస్‌పై వ్యతిరేకతతోపాటు రఘునందన్‌రావు, ఈటెల రాజేందర్ వ్యక్తిగత పలుకుబడితో వారు ఉప ఎన్నికలలోగెలిచారు. బిజెపి పార్టీకి ప్రజల్లో ఉన్న బలం మీద కాదు. బిఆర్‌యస్‌లో రెండవ స్థానంలో కొనసాగిన ఈటెల రాజేందర్‌కు తగిన గౌరవం



పార్టీలో దక్కలేదు. పైగా తన బద్ధశత్రువు కెసిఆర్‌పై ఆయన కుటుంబంపై అవినీతి ఆరోపణలు ఉన్నా వారిపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఊరికే కెసిఆర్‌నూ, కవితలను జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారు అంతే. రాజేందర్ సూచనలను, సలహాలను కేంద్ర నాయకత్వం పట్టించుకోవడం లేదు. ఇక రఘునందనరావు, విజయశాంతి విషయానికివస్తే వారికి ప్రజల్లో బాగా పలుకుబడి ఉన్న నేతలు. కానీ వాళ్ల శక్తి సామర్థ్యాలను పార్టీ సక్రమంగా వినియోగించుకోవడం లేదు. పార్టీ కీలక సమావేశాల్లో ప్రసంగించే అవకాశం ఇవ్వడం లేదు. బహిరంగ సభల్లో జనాన్ని రంజింప చేయగలరు. ప్రజలను సమ్మోహనపరచగలరని పేరుపడ్డ మంచి వాగ్ధాటి ఉన్న వక్తలు వారు. అయినా వారిని స్టేజిపైకి కూడా ఆహ్వానించడం లేదు. ఒకవేళ పిలిచినా ప్రసంగించే అవకాశం రావడం లేదు. కనీసం రఘునందన రావుకు అసెంబ్లీలో ఫ్లోర్ లీడరు పదవి కూడా ఇవ్వలేదు. దీంతో వారు లోలోపల అసంతృప్తి అవమానంతో కుమిలిపోతున్నారు. అలాగే కాంగ్రెస్‌లో సీనియర్ నాయకురాలు, మాజీమంత్రి అయిన డికె అరుణకు కూడా రాష్ట్రంలో కీలకపదవి ఏమీదక్కలేదు. ఏదో నామమాత్రపు జాతీయ ఉపాధ్యక్ష పదవి ఇచ్చారు. దీనికితోడు కర్ణాటక రాష్ట్రంలో బిజెపి ఘోరంగా ఓడిపోవడంతో రాష్ట్రంలో పార్టీపై తీవ్ర అపనమ్మకం ఏర్పడింది. ఇతర పార్టీల నుండి కొత్త చేరికలు లేకపోగా, రాబోయే ఎన్నికల్లో తమ భవిష్యత్తు ఏమిటనే బెంగ వారిలో కలిగింది. ఏదో రోజు వారు కాంగ్రెస్ వైపో లేదా బిఆర్‌యస్‌వైపో గోడదూకే అవకాశం ఉంది. రఘునందన్ రావు, ఈటెల రాజేందర్ ఉపఎన్నికలలో గెలవడం, జిహెచ్‌యంసి ఎన్నికలలో కొన్ని సీట్లు గెలుచుకున్నంత మాత్రాన, తెలంగాణలో అధికారంలోకి రాగలం అని అనుకోవడం సత్యదూరమే. విశ్లేషకుల అంచనా ప్రకారం కాంగ్రెస్, బిజెపికి రెండు, మూడవ స్థానాలు దక్కవచ్చునని అనుకుంటున్నారు. బిఆర్‌యస్‌కు గతంలో కంటే ఓట్లశాతం, సీట్లు తగ్గినా తిరిగి అధికారంలోకి వస్తుందని మీడియాసమావేశాల్లో బిజెపి నాయకులు ముఖ్యంగా గడ్కరీ, ఈటెల రాజేందర్ మాటల్లో చూడవచ్చు. రాహుల్ గాంధీకి ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో మంచి స్వాగతం లభించింది. పార్టీకితిరిగి పునర్జీవం వచ్చేఅవకాశం ఉందని ప్రజలు అనుకుంటున్నారు. రేవంత్‌రెడ్డి మంచి ఊపుమీద ఉన్నారు. ఇటీవల తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బిఆర్‌యస్ తన ప్రభుత్వం నిర్మించిన అనేకప్రభుత్వ కట్టడాలు, పాలనా విధానం, వివిధ సంక్షేమ పథకాలపై పెట్టిన ఖర్చు, జరిగిన అభివృద్ధిపై గణాంకాలతో సహా ప్రజలకు వివరించింది. దాదాపు జూన్ 2 నుండి 22 వరకు ప్రతిరోజూ అనేక బహిరంగ సభలు ఏర్పాటు చేసింది. కెసిఆర్, కెటిఆర్‌లు అనేక బహిరంగసభల్లో ప్రజలకు తాము ఏమీచేసామో వివరించారు. లక్షల్లో ప్రజలు జాతరలా తరలివచ్చారు. ప్రతి సమావేశం ఓఎన్నికల ప్రచార సభలాతలపించింది. వేచిచూద్దాం. ఫలితాలు ఎలాఉంటాయో. ప్రజలు ఎవరికి పట్టం కడతారో. ●

# బిజెపి కార్యకర్తలపై లాఠీలు, టియర్ గ్యాస్.. ఒకరి మృతి



**పాట్నా, జులై 13:** నితీశ్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా బిజెపి చేపట్టిన ఆందోళన బీహార్ రాజధానిలో ఉద్రిక్తతకు దారితీసింది. అసెంబ్లీ ముట్టడికి బయల్దేరిన బిజెపి కార్యకర్తలపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. అయితే పరిస్థితి అదుపు కాకపోవడంతో, టియర్ గ్యాస్, వాటర్ కెనన్‌లకూ పని చెప్పారు. ఈ క్రమంలో ఓ కార్యకర్త మృతి చెందినట్లు తెలిసింది. టీచర్ రిక్రూట్‌మెంట్ కుంభకోణం ఆరోపణలతో పాటుగా పలు అంశాలపై నితీశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి కార్యకర్తలు గురువారం గాంధీ మైదాన్ వద్ద నిరసన ప్రదర్శనకు దిగారు. ఈ క్రమంలో అసెంబ్లీ ముట్టడికి బయల్దేరగా పోలీసులు వాళ్లను అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా, పోలీసులు లాఠీఛార్జికి దిగారు. టియర్ గ్యాస్ ప్రయోగించడంతో పాటు వాటర్ కెనన్‌లు ఉపయోగించి వాళ్లను చెదరగొట్టారు. అయితే లాఠీచార్జిలో గాయపడిన ఓ కార్యకర్త మృతి చెందినట్లు తెలుస్తోంది. దీంతో పాట్నాలో పరిస్థితి ఉద్రిక్తకరంగా మారింది. నితీశ్ ప్రభుత్వంపై బిజెపి అవినీతి ఆరోపణలతో విరుచుకుపడుతోంది. ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కాంలోజులై 3వ తేదీన సిబిఐ ఛార్జిషీట్ దాఖలు చేయగా, అందులో బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వి యాదవ్ పేరును కూడా చేర్చింది. దీంతో తేజస్వి రాజీనామా డిమాండ్ చేస్తూ, ఆందోళన ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని బిజెపి ప్రయత్నిస్తోంది.

# భారత్ లేకపోతే.. భద్రతా మండలి పరిపూర్ణం కాదు: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జులై 13:** పేద దేశాల ఎదుగుదలకు భారత్ వేదిక లాంటిదని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్‌లేకుండా, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యుఎన్ఎస్‌సి) పరిపూర్ణం కాదని వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్ పర్యటనకు బయల్దేరిన ప్రధాఇని మోడీ, అంతకుముందు ప్రముఖ ఫ్రెంచ్ లెస్ ఎకోస్‌తో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ వేదికపై భారత్ పోషిస్తున్న కీలక పాత్రను మరోసారి వివరించారు.' అత్యధిక జనాభా అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన భారత్, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశం కానప్పుడు ఆ మండలి ప్రపంచం కోసం ఎలా మాట్లాడగలదు'? అని మోడీ ప్రశ్నించారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఎలాంటి మార్పులు జరగాలి? ఇందుకోసం తాము ఎలాంటి పాత్ర పోషించాలి అన్నదానిపై భారత్‌తో సహా చాలా దేశాలు స్పష్టంగా ఉన్నాయని తెలిపారు. ' యోగా అనేది ఇప్పుడు మన నిత్య జీవితంలో భాగమైంది. మా సంప్రదాయ ఔషధమైన ఆయుర్వేదాన్ని ప్రపంచమంతా ఆమోదిస్తోంది. మా నిపుణులు ఎన్నడూ యుద్ధం, అణచివేత వంటి వాటికి పాల్పడలేదు. యోగా, ఆయుర్వేదం, ఆధ్యాత్మికత, శాస్త్ర, గణితం వంటి ప్రజా ఉపయోగకర అంశాలపైనే దృష్టిసారించారు' అని మోడీ ఈ సందర్భంగా తెలిపారు. ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై స్పందిస్తూ ' ఈ ఉద్రిక్తతలకు ముగింపు పలకడానికి అవసరమైన అన్ని ప్రయత్నాలకు మద్దతిచ్చేందుకు భారత్ సుముఖంగా ఉంది. ఈ విషయాన్ని ఇప్పటికే ఇరు దేశాధినేతలు పుతిన్, జెలెన్‌స్కీకి చాలా సార్లు చెప్పా. ఇది యుద్ధాల యుగం కాదని పునరుద్ఘాటిస్తున్నా. దౌత్యపరమైన చర్యలతో సమస్యకు పరిష్కారం కనుగొనాలని ఆరు దేశాలను కోరుతున్నాం' అని మోడీ మరోసారి స్పష్టం చేశారు. ఈ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు, ముఖ్యంగా పేద దేశాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని ప్రధాని అన్నారు. ఇప్పటికే కొవిడ్ మహమ్మారితో కుదేలైన దేశాలు ఇప్పుడు ఆహారం, విద్యుత్తు కొరత, ఆహార సంక్షోభం, ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపారు. అందుకే ఈ యుద్ధాన్ని ముగించాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ గురువారం ఫ్రాన్స్ పర్యటనకు బయల్దేరారు. ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఆహ్వానం మేరకు ఆయన, ఆ దేశ నేషనల్ మేరకు ఆయన, ఆ దేశ నేషనల్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. పారిస్‌లో శుక్రవారం జరిగే నేషనల్ డే పరేడ్‌లో మోడీ పాల్గొంటారు.

# రష్యా రక్షణ మంత్రిని విమర్శించాడని కమాండర్ తొలగింపు!

**మాస్కో, జులై 13:** రష్యాలో వాగ్నర్ గ్రూప్ తిరుగుబాటుకు ప్రధాన కారణాల్లో ఒకరైన రక్షణ మంత్రి సెర్గీ షోయిగుపై తీవ్రమైన వ్యతిరేకత ఉంది. షోయిగు ద్రోహంపై సీనియర్ జనరల్ ఇవాన్ పొపోవ్ కొన్నాళ్ల క్రితం విమర్శలు గుప్పించగా, తాజాగా అతడిని పదవి నుంచి తొలగించారు. షోయిగు నాయకత్వంలోని రక్షణ శాఖ సైనికులకు ఆయుధాలు, మందుగుండు ఇవ్వడం లేదనడమే అతడు చేసిన తప్పు. దీంతో ఇవాన్‌ను తొలగిస్తూ షోయిగు ఆదేశాలు జారీ చేసింది. ఇవాన్ రష్యా సైన్యంలోని 58వ కంబైన్డ్ ఆర్మ్స్ కమాండ్‌కు కమాండర్‌గా వ్యవహరించారు. ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గొన్న అత్యంత సీనియర్ కమాండర్లలో ఇవాన్ ఒకరు. ఆయన బృందం అణుకేంద్రం ఉన్న జపొరిజియాలో పోరాడింది. ఈ సమయంలో ఉక్రెయిన్ భీకరగా శతఘ్ని దాడులు చేసింది. అప్పట్లో ప్రతిదారులకు ఇవాన్ బృందం వద్ద మందుగుండు కొరవడింది. దీంతో పాటు ప్రత్యర్థి శతఘ్నులపై నిఘా వేసేందుకు వీలైన కేంద్రాలు కూడా లేదు. దీంతో అతడి బృందంలో భారీ సంఖ్యలో సైనికులు మృతిచెందారు. ఈ విషయాలను అతడు రష్యాలో అత్యున్నత సైనిక నాయకత్వం వద్ద ముక్కుసూటిగా ప్రస్తావించాడు. దీంతో క్రెమ్లిన్‌ను విమర్శించాడంటూ, రక్షణ మంత్రి సెర్గీ షోయిగు అతడిని తొలగిస్తూ ఆదేశాలు జారీచేశారు. ఇవాన్ దళాలు బెర్డియాన్స్క్ కేంద్రంగా ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గొన్నాయి. రష్యా సైన్యంలో అంతర్గతంగా నెలకొన్న అసంతృప్తిని ఈ ఘటనలు తెలియచేస్తున్నాయని ఒక సంస్థ పేర్కొంది. సైనిక చీఫ్ వాలెరీ గెరాసిమోవ్ 58 కంబైన్డ్ ఆర్మీని తుడిచిపెట్టాడని ఇవాన్ ఆరోపించినట్లు పేర్కొంది. ఆ దళం జపొరిజియాలో రష్యా స్థావరాలను కాపాడడంలో కీలక పాత్ర పోషించింది.



వాగ్నర్ గ్రూప్‌లో అనధికారిక విఐపి సభ్యుడిగా పేరున్న రష్యాకు చెందిన అత్యంత సీనియర్ జనరల్ సెర్గీ సురొవికిన్ జాడ చాలా రోజులుగా గల్లంతైంది. గత నెల వాగ్నర్ తిరుగుబాటు తర్వాత ఆయన అదృశ్యమైపోయారు. రష్యా నిఘా సంస్థలు అతడిని బంధించి ప్రశ్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. తిరుగుబాటు గురించి ఇతడికి ముందే తెలుసని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తిరుగుబాటు సమయంలో సురొవికిన్ ఓ విడియో సందేశంలో వాగ్నర్ దళాలు శాంతించాలని కోరాడు. గతేడాది అక్టోబర్ వరకు అతడు ఉక్రెయిన్ యుద్ధానికి యురొఇకిన్ ఇన్‌ఛార్జిగా వ్యవహరించాడు. వాగ్నర్ దళానికి చెందిన కిరాయి సైనికులు తమ ఆయుధాలను సైన్యానికి అప్పగించే ప్రక్రియను పూర్తిచేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

ఇప్పటి వరకూ యుద్ధ ట్యాంకులు, రాకెట్ లాంఛర్లు, భారీ ఫిరంగులు, వాయు రక్షణ వ్యవస్థల్లాంటి 2వేలకుపైగా ఆయుధాలు, 20వేలకుపైగా తుపాకులు, 2500 మెట్రిక్ టన్నుల మందుగుండును అప్పగించినట్లు తెలిపింది.



# రాఫెల్ విమానాల కొనుగోలు ప్రతిపాదనలకు డిఎసి ఆమోదం

**న్యూఢిల్లీ, జులై 13:** రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫ్రాన్స్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఫ్రాన్స్‌తో పాటు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిసింది. ముఖ్యంగా 26 రఫేల్ ఎం రకం యుద్ధ విమానాలు, మూడు స్కార్పీన్ శ్రేణి జలాంతర్గాములను కొనుగోలుకు భారత్ సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన రక్షణశాఖ ప్రతిపాదనలకు డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డిఎసి) తాజాగా ఆమోదం తెలిపింది. దీంతో ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ, ఆ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంటే 22 సింగిల్ సీటర్ రఫేల్ మెరైన్ విమానాలు, నాలుగు రెండు సీట్ల శిక్షణ విమానాలు భారత నౌకాదళానికి అందనున్నాయి. వీటి కొనుగోలుకు సుమారు రూ.90వేల కోట్లు అవుతున్నట్లు అంచనా వేస్తున్నప్పటికీ, ఒప్పందం పూర్తైన తర్వాతే కచ్చితమైన విలువ తెలియనుంది.

వీటితో పాటు ఫ్రాన్స్‌కు చెందిన శాఫ్రాన్ కంపెనీ, భారత్‌కు చెందిన ఒక సంస్థతో కలిసి సంయుక్తంగా విమాన ఇంజిన్‌ను అభివృద్ధిచేసే అంశంపైనా ఒప్పందం కుదుర్చుకొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తాజా ఒప్పందం పూర్తయితే 22 సింగిల్ సీటర్ రఫేల్-ఎం జెట్‌లు, నాలుగు శిక్షణ విమానాలు భారత నౌకాదళానికి అందనున్నాయి. వీటిని స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌పై మోహరిస్తారు. వాయుసేన కోసం భారత్ ఇప్పటికే 36 రఫేల్ జెట్‌లను ఫ్రాన్స్ నుంచి కొనుగోలు చేయగా, ఆ దేశ సహకారంతో భారత్‌లో ఇప్పటికే ఆరు స్కార్పీన్ జలాంతర్గాములను నిర్మించారు.

# ఉక్రెయిన్‌కు నాటో అండ
## జాయింట్ కౌన్సిల్ ఏర్పాటు

**విల్నియస్ (లిథువేనియా), జులై13:** సభ్యత్వం ఇవ్వకున్నా ఉక్రెయిన్‌పై నాటో కూటమి వరాల వాన కురిపించింది. రష్యాతో పోరాడుతున్న ఉక్రెయిన్ రోణ అవసరాలు తీరుస్తామని, అవసరమైన ఆయుధాలందిస్తామని నాటోలోని జి7 దేశాలు ప్రకటించాయి. ఈ మేరకు ఉక్రెయిన్‌తో జి7 దేశాలు విడివిడిగా ఒప్పందాలు చేసుకుంటాయి. దీంతోపాటు నాటో, ఉక్రెయిన్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. లిథువేనియాలో జరిగిన రెండు రోజుల నాటో కూటమి శిఖరాగ్ర భేటీ ముగిసింది. అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఉక్రెయిన్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆదేశాన్ని బలోపేతం చేస్తామని నాటో దేశాలు వెల్లడించాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సైతం హర్షం వ్యక్తం చేశారు. మా దేశానికి మా ప్రజలకు పిల్లలకు వారి భవితకు సంతోషకరమైన వార్తతో వెళుతున్నా. నాటోలో సభ్యత్వానికి ఇది పునాది వేస్తుందని ఆశిస్తున్నా. నాటో మాకెంత అవసరమో నాటోకు మేమూ అంతే అవసరం అని ఆయన వ్యాఖ్యా నించారు. భవిష్యత్తులోనూ ఉక్రెయిన్‌కు తమ మద్దతు కొనసాగు తుందని ఆ దేశ రక్షణ




వ్యవస్థను సుదృఢం చేస్తామని అమెరికా అధ్యక్షుడు బైడెన్ హామీ ఇచ్చారు. ఉక్రెయిన్, నాటో కౌన్సిల్‌లో భాగంగా 31 నాటో దేశాలు ఉక్రెయిన్‌తో విడివిడిగా అవసరమైనప్పుడల్లా సమావేశమవుతాయి. ఈ రోజు మేం సమానులుగా భేటీ అయ్యాం. త్వరలోనే మిత్రులుగా కలుస్తామని ఆశిస్తున్నా అని నాటో సెక్రటరీ జనరల్ స్టోల్టెన్‌బర్గ్ వ్యాఖ్యానించారు. జెలెన్‌స్కీతో కలిసి ఆయన మీడియా ముందుకు వచ్చారు. మరోవైపు ఉక్రెయిన్‌కు జి7 సాయంపై రష్యా మండిపడింది. ఇది అత్యంత అవివేక నిర్ణయం ప్రమాదకరం అని రష్యా అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు పదే పదే ఆయుధా ల కోసం డిమాండ్ చేయడాన్ని బ్రిటన్ రక్షణమంత్రి బెన్ వాలెస్ తప్పుబట్టారు. అడగ్గానే డెలివరీ చేసేందుకు మేమేమైనా అమెజానా అని ప్రశ్నించారు.

స్వీడన్ నాటో సభ్యత్వానికి అక్టోబరు కంటే ముందు తమ పార్లమెంటు ఆమోదం తెలిపే అవకాశం లేదని తుర్కియే అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డోగాన్ స్పష్టం చేశారు. లిథువేనియాలోని విల్నియస్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. వేసవి సెలవు అనంతరం సభ్యులు వచ్చాక పార్లమెంటు సమావేశం జరుగనుందని తెలిపారు. రానున్న రెండు నెలల్లో సమావేశం జరిగే అవకాశం లేదని చెప్పారు.



# అమరుల సంస్మరణపై అధికారుల ఆంక్షలు
## గృహనిర్బంధంపై మండిపడుతున్న మాజీ సిఎంలు

**శ్రీనగర్, జులై 13:** జమ్ముకాశ్మీర్‌లో 370వ అధికరణం రద్దయిన తర్వాత అధికారులు ప్రధాన స్రవంతిలో ఉన్న నాయకులు మాజీ ముఖ్య మంత్రులను గృహనిర్బంధంలో ఉంచుతున్నారని విపక్షనేతలు ఆరోపిస్తున్నారు. అధికారణం రద్దయిన తర్వాత జరిగిన పోరాటంలో అమరులైన వారికి నివాళులర్పిం చేందుకు ఖబరిస్తాన్‌కు వెళ్లేందుకుసైతం అధికారులు ఆంక్షలుప్రకటిస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. ముఫ్తీని శ్రీనగర్ సరిహద్దుల్లో ఉన్న ఆమె ౦౦బర్ నివాసంలోనే గృహనిర్బంధంలో ఉంచారు. తన ప్రధాన గేటుకు తాళం వేసి ఉందని, గేటుబయట పోలీసులు ఉన్నతాధికారులనుంచి ఆదేశాలు వచ్చాయని చెప్పారని ఆమె మొత్తం వివరాలను ఒక విడియో విడుదలచేసారు. అలాగేనేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు మాజీ సిఎం ఒమర్ అబ్దులాపై కూడా అధికారులు ఆంక్షలు అమలుచేస్తున్నారని ఆరోపించారు. తన ఎస్కార్ట్, సెక్యూరిటీ వాహనాలు లేకుండా ఆయన పార్టీ ఆఫీసుకవైపు వెళ్లడాన్ని పార్టీ విడియో విడుదలచేసింది. ఐటిబిపి, సెక్యూరిటీ వాహనాలను కూడా ఆయనకు ఇవ్వలేదని ఆరోపించారు. ఆయ ఇంటినుంచి నవాయి సుభ్ ఆఫీస్‌కువెళ్లేందుకు సైతం పోలీసులు అనుమతించడంలేదని పార్టీ ఆరోపించింది. 1931 నాటి అమరుల స్మారక దినోత్సవంలో పాల్గొనేందుకు సైతం అధికారులు ఆంక్షలు ప్రకటించడాన్ని ఒమర్ అబ్దులా విమర్శించారు. పూర్వపు జమ్ముకాశ్మీర్‌కాలంలో జులై 13వ తేదీనిఅమరవీరుల సంస్మరణ దినోత్సవంగా పాటిస్తున్నామని, మహారాజా హరిసింగ్ ఆధ్వర్యంలోని రక్షణదళాలు 22 మంది కాశ్మీరి పౌరులను కాల్చివేసారని, డోగ్రా దళాలే ఈ ఘాతుకానికి పాల్ప డ్డాయని అప్పట్లో ఆరోపించారు. 1931 జులై 13వ తేదీని ప్రతి ఏటా కూడా అమరుల సంస్మరణ దినోత్సవంగా పాటిస్తున్నట్లు ఒమర్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీలు పేర్కొన్నారు. 2019 ఆగస్టు ఐదవ తేదీవరకూ జులై 13న మార్టిర్స్ డేగా రాష్ట్రప్రభుత్వం శెలవు ప్రకటించిందని, ప్రత్యేక అధిక రణాన్ని రద్దుచేసిన తర్వాత నుంచి ఈశెలవును ఉపసంహరించారని ఆమె ఆరోపించారు. అధికారిక శెలవులజాబితానుంచి జులై 13ను తొలగించినట్లు ఇద్దరు మాజీ సీఎంలు ఆరోపించారు.

# ముగ్గురు నిషేధిత ఉగ్రసంస్థల ప్రతినిధులపై ఎన్‌ఐఎ ఛార్జిషీట్

**ఇంఫాల్, జులై 13:** మణిపూర్‌లో కీలకమైన మైటీ తెగ నేత లీపున్‌చీఫ్‌ప్రమోత్ సింగ్‌పై పోలీసులు కేసులు నమోదుచేసారు. రెండుగ్రూపుల మధ్య హింసను ప్రేరేపించారని, నేరపూరిత కుట్రలు చేసారని పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. కుకీ విద్యార్థి సంఘం ఇచ్చిన ఫిర్యాదుమేరకు కాంగ్‌పోక్పి ప్రాంతంలోని సదర్ హిల్స్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. ఈనెల ఎనిమిదవ తేదీనే కాంగ్‌పోక్పి పోలీసు ఎఫ్ఐఆర్ నమోదయింది. అలాగే జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ ముగ్గురు నాయకులపై దోపిడీ కేసులునమోదుచేసింది. వీరిలో ఒక మైన్మార్ జాతీయుడు కూడా ఉన్నాడు. ఉగ్రవాద సంస్థలకోసం ఈ ప్రతినిధులు నిధులు సేకరిస్తున్నట్లు ఎన్ఐఎ విచారణలో తేలింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం పరిధిలో ఈ కేసునమోదయింది. నిషేధిత సంస్థలయిన పీపుల్స్ రివల్యూషనరీ ఆర్మీ, కాంగ్లెపాక్ కమ్యూనిస్టు పార్టీ, పీపుల్స్ రివల్యూషనరీ పార్టీ ఆఫ్ కాంగ్లేపాక్, యునైటెడ్ నేషనల్ లిబరేషన్‌ఫ్రంట్ సంస్థలపై ఈకేసులునమోదుచేసారు.ఎన్ఐఎ ప్రత్యేకకేసుల కోర్టులో ఛార్జిషీటును దాఖలుచేసారు. ఈ మూడు సంస్థల్లో 38 ఏళ్ల దీపక్‌శర్మ అలియాస్ ౦న్‌మాంగ్(మైన్మార్), సూరజ్ జైస్వాల్, మణిపూర్‌కు చెందిన ఫైఖామ్ బ్రూస్ మీటేయిలు కూడా ఉన్నారు. వీరందరిని 1967 చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద అరెస్టులుచేసినట్లు తెలిపారు. అలాగే విదేశీయుల చట్టం పరిధిలో కూడా వీరిపై కేసులు నమోదయ్యాయి. ఈ మూడు సంస్థల భవిష్యత్తు కార్యాచరణకోసం నిధులు సేకరిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది.



# చిలీలో వెలుగు చూసిన కొత్త వైరస్



**శాంటియాగో, జులై 13:** దక్షిణ అమెరికాలోని చిలీ దేశాన్ని ఇప్పుడు కొత్త వైరస్ ఒకటి తీవ్రంగా కలవరపెడుతోంది. ఈ వైరస్ బారిన పడి అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ వైరస్ సోకిన వారికి నరాలు పనిచేయకుండా మొత్తం కండరాల వ్యవస్థ నిర్వీర్యం అవుతుంది. ఇది పక్షవాతానికి దారి తీస్తుందని వైద్య నిపుణులు గుర్తించారు. అయితే దీనికి ఇప్పటివరకు చికిత్స లేకపోవడంతో ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతుకుతున్నారు. ఈ క్రమంలోనే ఏం చేయాలో పాలుపోని చిలీ సర్కార్ 3 నెలలు అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. గిలాన్ బరే సిండ్రోమ్, జిబిఎస్ అనే అత్యంత అరుదైన సిండ్రోమ్ ఇది. ఈ కొత్త వింత వ్యాధితో చిలీవాసులు తీవ్రంగా అల్లాడిపోతున్నారు. ఈ కొత్త వైరస్ ఒంట్లోని వ్యాధి నిరోధకశక్తి, నరాల వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తుందని గుర్తించారు. దీని కారణంగా శరీరంలోని కండరాల వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అవుతుందని దాని వల్ల విపరీతమైన అలసట, సత్తువ లేకపోవటం, ఒంట్లోని అవయవాలు మొద్దుబారడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వైరస్ మొదట కాళ్లలో ప్రారంభమై క్రమంగాపైకి వ్యాపిస్తూ శరీరం మొత్తం చేరుతుందని గుర్తించారు. ఈ గిలాన్ బరే సిండ్రోమ్ బాగా ఎక్కువ అయితే పక్షవాతానికి దారి తీస్తుందని జిన్ హువా అనే వార్తాసంస్థ వెల్లడించింది. పెద్దవారిలో ముఖ్యంగా మగవారిలో ఇది ఎక్కువగా కనిపిస్తోందని తెలిపింది. అయితే అన్ని వయసుల వారికి కూడా ప్రమాదమేనని పేర్కొంది. ఈ గిలాన్ సిండ్రోమ్ ఎందుకు సోకుతుంది అనేది ఇప్పటి వరకు తెలియదు. ఎక్కువగా ఇన్ఫెక్షన్లు సోకడం ముఖ్యంగా కాంపిలోబాక్టర్‌జెజునీ అనే బ్యాక్టీరియా ఈ వైరస్ రావడానికి కారణమని ప్రాథమికంగా తేల్చారు.

# పోలీసునంటూ బెదిరించి విద్యార్థినిపై అత్యాచారం

**న్యూఢిల్లీ, జులై 13:** దేశ రాజధాని ఢిల్లీలో దారుణం చోటు చేసుకుంది. పోలీసు నంటూ ఓ అమ్మాయిని బెదిరించి అత్యాచారానికి ఒక వ్యక్తి పాల్పడ్డారు. ఆమె తన బాయ్‌ఫ్రెండ్‌తో ఉన్న ఫోటోలు చూపించి ఆమెపై అత్యాచారం చేశాడు. గతవారం జరిగిన ఈ ఘటన ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం, జులై 7న ఓ కాలేజీ విద్యార్థిని తన బాయ్ ఫ్రెండ్‌తో కలిసి కారులో వెళ్తుండగా, ఓ వ్యక్తి బైక్‌పై వారిని అనుసరించాడు. వారి ఫోటోలు, విడియోలు తీశాడు. ఆ అమ్మాయిని ఇంటిదగ్గర దిగబెట్టి బాయ్‌ఫ్రెండ్ వెళ్లగానే నిందితుడు ఆమె దగ్గరకు వచ్చాడు. తాను పోలీసునని చెప్పి, విడియోలు సోషల్ మీడి యాలో పెడతానని బెదిరించాడు. ఆ తర్వాత అపార్ట్‌మెంట్ బయటే ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. దీనిపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సిసి ఫుటేజీ ఆధారం నిందితుడ్ని అరెస్టు చేసి నట్లు తెలిపారు.



# మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు మళ్లీ నాన్ బెయిలబుల్ వారెంట్!

**ఇస్లామాబాద్, జులై13:** పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మరోసారి అరెస్ట్ అయ్యే అవకాశం ఉంది. ఎన్నికల సంఘం అతనిపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఇమ్రాన ఖాన్, మాజీ మంత్రి ఫవాద్ చౌదరికి వ్యతిరేకంగా గత సంవత్సరం నమోదు అయింది. ఈకేసుకు సంబంధించి హాజరు కావాలని ఈ ఇద్దరికి పలుమార్లు హెచ్చరించినా వారు హాజరుకాలేదు. దీంతో ఇసి వారెంట్ జారీ చేసింది. ఎలక్ట్రోరల్ వాచ్‌డాగ్, చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌పై అనుచిత పదజాలాన్ని ఉపయోగించినందుకు పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ చీఫ్, ఇద్దరు పార్టీ నాయకులపై ఇసిపి గత సంవత్సరం ధిక్కార కేసు నమోదు చేశారు. అసద్ ఉమర్ రాలేకపోయారని అతని న్యాయవాది ఇసికి చెప్పడంతో వారెంట్ నుంచి తప్పించారు. ఇసిపి ముందు హాజరు కావడానికి తన మెడికల్ అపాయింట్‌మెంట్ ఉందని న్యాయవాది చెప్పారు. ఖాన్, చౌదరిపై అరెస్ట్ వారెంట్ ఉత్తర్వును సభ్యుడు నిసార్ దుర్రానీ నేతృత్వంలోని నలుగురు సభ్యుల ఇసిపి బెంచ్ ఆమోదించింది. 70 ఏళ్ల ఖాన్ గతేడాది ఏప్రిల్‌లో అధికారం కోల్పోయిన తర్వాత పలు కోర్టుల్లో అనేక కేసులు ఎదుర్కొంటున్నారు. మే 9న ఇస్లామాబాద్ హైకోర్టు ప్రాంగణంలో పిటిఐ చీఫ్ ఖాన్‌ను అరెస్టు చేసిన తర్వాత దేశవ్యాప్తంగా హింసాత్మక నిరసనలు చెలరేగాయి. ఖాన్ అరెస్టుకు ప్రతిస్పందనగా ఖాన్ మద్దతుదారులు లాహోర్ కార్ప్స్ కమాండర్ హౌస్, మియాన్‌వాలి ఎయిర్‌బేస్, ఫైసలాబాద్‌లోని ఐఎస్ఐ భవనంతో సహా డజను సైనిక స్థావరాలను ధ్వంసం చేశారు.


# ప్రపంచంలో సగం జనాభా రుణసంక్షోభంలోనే!
## ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనీ గ్యుటెరస్

**న్యూయార్క్, జులై 13:** భారత్ అధ్యక్షతన జరుగుతున్న జి20 సదస్సు ద్వారా అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థలో సంస్కరణలు తీసుకువచ్చే అవకాశం లభిస్తోందని, ప్రపంచదేశాల్లో అత్యధికభాగం రుణసంక్షోభంతో సతమతం అవుతున్నాయని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోని గ్యుటెరెస్ ఆందోళన వ్యక్తంచేసారు. సమితి విడుదలచేసిన ఒక ప్రపంచ రుణభారం అన్న నివేదికనుగ్యుటెరెస్ ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. మానవాళిలో సగానికిపైగా ప్రజలు అంటే 3.3బిలియన్ల మంది ఇప్పటికీ రుణాలపై వడ్డీ చెల్లింపుల కోసం సతమతం అవుతున్నారని, విద్య, ఆరోగ్యం వ్యయాలకంటే ఈ ఖర్చులే అధికంగడా ఉన్నాయన్నారు. ప్రపంచంలో సగానికిపైగా దేశాల్లో అభివృద్ధిపరంగా ఉపద్రవమే ఎదుర్కొంటున్నా యని, ప్రధానంగా రుణసంక్షోభం కీలకంగా మారిందని అన్నారు. ఈ అరక్షిత రుణాలన్నీ నిరుపేద దేశాల్లోనే ఎక్కువ ఉన్నాయని ఈపరిస్థితి అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు చిక్కులు తెస్తుందని పేర్కొన్నారు. ఇదొక ఉపద్రవం లాంటిదేనని ఆయన హెచ్చరించారు. మార్కెట్లు నష్టాలపాలు కావడంలేదని, ప్రజలు మాత్రం రుణభారంతో సతమతం అవుతున్నారన్నారు. ప్రపంచంలోని పేద దేశాలన్నీ ఆయా ప్రాంతాల్లోని ప్రజల రుణభారం తీర్చడానికే సేవలందించేందుకు తపనపడుతున్నాయని, వారి సంక్షోభం తీర్చాలా లేక ప్రజలకు సేవ చేయాలా అన్న మీమాంసలో పడుతున్నాయని సెక్రటరీ జనరల్ అన్నారు. ఆర్థికరంగంలో లోతైన సంస్కరణలు రాత్రికి రాత్రే రాలేవని,అనేక చర్యలు తీసుకున్న తర్వాత మాత్రమే సాధ్యం అవుతుందని గ్యుటరెస్ అన్నారు. దీర్ఘకాలిక రుణ చెల్లింపుల వ్యవస్థనను ప్రక్షాళన చేయాలని, చెల్లింపులను సస్పెండ్‌చేయడం, మధ్య ఆదాయం, స్వల్ప ఆదాయవనరులున్న దేశాల్లో కొన్ని నిర్బంధ కార్యాచరణలు అమలుచేయాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు.



# ఉమ్మడి పౌరస్మృతిని స్వాగతిస్తా.. మాజీ జస్టిస్ దీపక్‌గుప్తా

**న్యూఢిల్లీ, జులై 13:** పురాతన ఆచారాలను సాంప్రదాయాలను రూపుమాపాల్సిన అవసరం ఎంతో ఉందని, ఈక్రమంలోనే ఉమ్మడిపౌరశిక్షాస్మృతి ఎంతో మేలుచేస్తుందని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి దీపక్ గుప్తా అన్నారు. ఇప్పటికే అనేక ప్రాచీన కాలంనాటి చట్టాలున్నాయని, యుసిసి అమలుకు తెచ్చేముందు సమగ్ర కార్యాచరణలో అమలుచేయాలని ఆయన సూచించారు. తనవరకూ తాను ఉమ్మడిపౌరస్మృతికి మద్దతిస్తానని ఆయన చెప్పారు. ఏ మతం అయినప్పటికీ అందరికీ చట్టం సమానమేనని యుసిసి అందరికీ అన్వయింపచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అయితే ఇప్పటివరకూ ఎలాంటిముసాయిదా విడుదలచేయకుండా ఉమ్మడి పౌరశిక్షాస్మృతిపై అభిప్రాయాలు సేకరించడం ఇదెక్కడి సాంప్రదాయమని ఆయన పేర్కొన్నారు. తాను పూర్తిగా ఉమ్మడి పౌరశిక్షాస్మృతిని అమలుచేయాలనే కోరుకుంటున్నట్లు తెలిపారు.



అయితే అన్ని వర్గాలనుంచి సమగ్ర అభిప్రాయసేకరణజరిపి చట్టబద్ధమైన ఆమోదనీయమైన మార్గంలో అమలుకు రావాల్సి ఉంటుందన్నారు. కొన్ని మతాల ప్రకారం కొందరికి ముస్లిం చట్టాలు మంచివని భావిస్తారని, మరొకిందరు హిందూ చట్టాలు మంచివని భావిస్తారని ఆయన పేర్కొన్నారు. 2024 ఎన్నికలకు ముందు ఈ బిల్లువస్తోందని, రామమందిరం నిర్మిస్తున్నారని, చూస్తుంటే వచ్చే ఎన్నికలవరకూ ఇది కొనసాగేటట్లు ఉందన్నారు. వాస్తవానికి 2018లో లాకమిషన్ తన నివేదికలో యుసిసిని తిరస్కరించింది. చట్టాల్లో కొన్ని మంచిచెడూ రెండూ ఉన్నాయని, లింగ సమానత్వం వంటి వాటిని ఉదహరించింది. ముస్లిం చట్టఆల్లో మెహర్ అనేది ఇప్పటిక ఉందని ఇదొక మంచి సాంప్రదాయమన్నారు. హిందూ చట్టాల్లో వైవాహిక హక్కులు పునరుద్ధరించారని, ఇది ఎంతమాత్రం ఆచరణీయం కాదన్నారు. ఇప్పటికే హిందూ అవిభాజ్య కుటుంబచట్టం ఉందని, అదిపనిచేస్తుందన్నారు. అయితే యుసిసిని రాత్రికిరాత్రే అమలుచేయలేమని, ముగ్గురుతో కమిటీ ఏర్పాటుచేసి ఉత్తరాఖండ్‌లో అమలుచేసేస్తామనడం మంచి సాంప్రదాయం కానేకాదన్నారు. తొమ్మిదుఏళ్లపాటు వారు అధికారంలో ఉన్నారు. పదో సంవత్సరంలో హటాత్తుగా వారికి ఈ ఆలోచన వచ్చింది. వారి ఉద్దేశ్యాలు వేరుగా ఉండవచ్చు కానీ తాను మాత్రం ఉమ్మడిపౌరస్మృతికి సానుకూలమేనని దీపక్ గుప్తా వెల్లడించారు. అయితే అమలుకు ముందు అన్ని మతాల సాంప్రదాయాలు, హక్కులు, చట్టాలను పరిగణనలోనికి తీసుకోవాల్సి ఉంటుందని జస్టిస్ గుప్తా చెప్పారు.

# పలు రాష్ట్రాల్లో వరదలు- 9 రోజుల్లో 1100 రైళ్ల సర్వీసులపై ఎఫెక్ట్!

**న్యూఢిల్లీ, జులై 13:** భారీ వర్షాలు ఉత్తరాదిని ముంచెత్తుతున్నాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్, ఉత్తరాఖండ్, హర్యానాల్లో తీవ్రత అధికంగా ఉంది. యమునా నది ఉద్ధృతితో దేశ రాజధాని ఢిల్లీలోనూ వీధులు నీటమునిగాయి. ఆయా రాష్ట్రాల్లో వరదల ధాటికి పెద్దఎత్తున రహదారులు ధ్వంసమయ్యాయి. పట్టాలపై నీళ్లు చేరడంతో రైలు ప్రయాణాలూ ప్రభావితమయ్యాయి. ఈ క్రమంలోనే జులై 7 నుంచి 15వ తేదీ మధ్యలో 600కుపైగా ఎక్స్‌ప్రెస్ రైళ్లు, 500కుపైగా ప్యాసింజర్ రైళ్ల రాకపోకలపై వరదల ప్రభావం పడినట్లు రైల్వేశాఖ తాజాగా వెల్లడించింది.' ఈ తొమ్మిది రోజుల వ్యవధిలో దాదాపు 300 ఎక్స్‌ప్రెస్ రైళ్లు రద్దయ్యాయి. 191 రైళ్లను దారి మళ్లించాం. 167 రైళ్ల రాకపోకలను పరిమితం చేశాం. అదేవిధంగా 406 ప్యాసింజర్ రైళ్లు రద్దయ్యాయి. 28 ప్యాసింజర్ రైళ్లను దారి మళ్లించగా, 110 ట్రైన్ల రాకపోకలను పరిమితం చేశాం' అని ఉత్తర రైల్వే జోన్ గురువారం ప్రకటించింది. ఇదిలా ఉండగా, వరదల ధాటికి హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలమైన విషయం విదితమే. వరద భీభత్సంలో ఇప్పటివరకు 88 మంది మృతి చెందారు.

# మా విద్యావ్యవస్థపై ఎపి మంత్రికి మాట్లాడే హక్కు లేదు


గురువారం కందుకూరు మండలంలో మాట్లాడుతున్న మంత్రి సబిత

● ఎపి విద్యామంత్రి బొత్స తీరుపై మంత్రి సబితారెడ్డి ధ్వజం

**కందుకూరు, జులై 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర విద్యావ్యవస్థపైన ఎపి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడిన తీరు అక్షేపణీయమని, బాధ్యతారహితమని విద్యామంత్రి పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఎపి మంత్రి బొత్స మాటలను ఖండిస్తూ గురువారం కందుకూరు మండలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డా అనితాహరినాథ్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన బొత్స సత్యనారాయణ అవగాహనతో మాట్లాడాలన్నారు. తెలంగాణ విడిపోగానే ఆయన అఫ్జాల్ అని పేర్కొనడం అవివేకమన్నారు. తెలంగాణ విద్యా వ్యవస్థ పట్ల ఎపి విద్యాశాఖ మంత్రిగా ఉండి అవాకులు, చెవాకులు మాట్లాడడం బాధాకరమన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తరువాత కూడ విషం చిమ్మడమే కాకుండా అభివృద్ధిని చూసి ఒర్వలేకపోవడం దుర్మార మన్నారు. తెలంగాణతో ఏ విషయంలోనూ ఎపి పోటీ పడలేదన్నారు. మీ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్రంపైన పడి ఏడుస్తూ అక్కడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. మీ చదువులు బాగుంటే ఈ యేడాది మీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గిందన్నారు. మా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు. ప్రతి యేడాది రూ 2500 కోట్లను గురుకులాల కోసం ఖర్చు చేస్తున్నామని గురుకులాల్లో ప్రతి విద్యార్థిపైన యేడాదికి రూ లక్షా ఇరువై వేల రూపాయలు ఖర్చు చేస్తున్నామని మంత్రి ఇబిత పేర్కొన్నారు. టిఎస్‌పిఎస్‌సిలో జరిగిన స్కాంలో నిందితులను పట్టుకున్నామని, వారిని శిక్షి స్తామని అన్నారు. ఉపాధ్యాయుల బదలీ విషయంలో తెలంగాణ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి జంగారెడ్డి. ఎంపిసి చైర్మన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డి చంద్రశేఖర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నె జయేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మోతె శోభన్‌రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

## తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ డిమాండ్

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** రెండు దశాబ్దాలుగా కెసిఆర్ వెంటనే నడుస్తున్న తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ (టిటియూసి) వ్యవస్థాపక అధ్యక్షుడు ఉద్యమ నేత మోతె శోభన్‌రెడ్డికి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని ట్రేడ్‌యూనియన్ సెల్ కార్మికనేతలు,


శోభన్‌రెడ్డికి టికెట్ కేటాయించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న యూనియన్ నేతలు, కార్మికులు

కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నాను నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ జూపల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు పంజాల సురేష్‌గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ పవన్‌కళ్యాణ్ తదితరులు మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తార్నాకలో టిఆర్ఎస్ తొలిజెండా ఎగురవేసి వేలాదిమందితో అనాడే సభ నిర్వహించిన వ్యక్తి శోభన్‌రెడ్డి అనిగుర్తుచేశారు. గత 23ఏళ్లుగా పార్టీ బలోపేతం కోసమే పనిచేశారని ఏనాడు పదవులు ఆశించలేదన్నారు. ఇప్పుడు తాము నోరు తెరిచి అడుగుతున్నామని ..ఇప్పటికైనా ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని లేదంటే ఇచ్చేదాక ఇలాంటి సభలు, సమావేశాలు నిర్వహిస్తూనే ఉంటామని అన్నారు. పార్టీకి, కెసిఆర్ నడిపించిన ఉద్యమానికి ట్రేడ్ యూనియన్ కీలకంగా నిలిచిందని అందువల్ల ఎమ్మెల్యే టికెట్లు కేటాయించి, జిల్లాలో నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలనిడిమాండ్ చేశారు. ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్న శోభన్‌రెడ్డి సేవలను గుర్తించి సిఎం కెసిఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని తాము భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. సీనియర్ నాయకులు కుమార్ అధ్య క్షతన జరిగిన కార్యక్రమంలో యూనియన్ నేతలు ఎస్ఎన్‌రెడ్డి, సుదర్శన్, మేకల సోమిరెడ్డి, అడాల శివకుమార్, ఆటో యూనియన్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, టిటియుసి మహిళా నాయకులు మంజుల, విజయా డైరీ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# నకిలీ డాక్యుమెంట్లతో కొత్తకార్లను అమ్ముకునే ముఠా అరెస్ట్

## రూ. కోటి పది లక్షల విలువైన 16 కార్ల స్వాధీనం

## అద్దెకు ఇచ్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి: బాలానగర్ డిసిపి శ్రీనివాసరావు

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), జులై 13, ప్రభాతవార్త:** కార్లను కంపెనీలలో తిప్పేందుకంటూ అద్దెకు తీసుకుని వాటి డాక్యుమెంట్లను మార్చి అమ్ముకుని పారిపోయే ఓ ముఠాను స్పెషల్ ఆపరేషన్‌టీమ్ పోలీసులు, సనత్‌నగర్ పోలీసులు అదుపులోకి తీసుకుని సుమారు కోటి పదిలక్షల విలువైన 16 కార్లను స్వాదీనం చేసుకుని ఇద్దరు బాధ్యులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ టి.శ్రీనివాసరావు గురువారం డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో


నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న కోటి పదిలక్షల రూపాయల విలువైన కార్లు

వివరాలు వెల్లడించారు. నగరానికి చెందిన ప్రవీణ్‌కుమార్, మహ్మద్ ఉమర్‌లు స్నేహితులుగా మారి నగరంలోని వివిధ కంపెనీలకు కార్లను నెల, సంవత్సరానికి అద్దెకు ఇచ్చేందుకు గాను నిర్ణయించారు. వీరు ఎస్.ఆర్.నగర్, సనత్‌నగర్, బాచుపల్లి, జగద్గిరగుట్ట, వనస్థలిపురం తదిర ప్రాంతాలలోని కార్లను అద్దెకు తీసుకుని యజమానులకు ప్రతినెల నిర్ణీత తేదిలోని డబ్బులను అందజేస్తు యజమానులకు ఎలాంటి అనుమానం రాకుండా తగుజాగ్రత్తలు తీసుకుంటూ వాహనాలకు సంబందించిన డాక్యుమెట్లను సృష్టించి అమ్ముకునేందుకు నిర్ణయించారు. దీనిలో భాగంగా కార్లు అద్దెకు తీసుకున్న మూడు నెలలవరకు నిర్ణీత తేదిలలో అద్దె చెల్లించి మరో మూడు నెలలు కాలయాపనచేస్తు చెల్లిస్తూ చివరకు వారి ఫోన్‌నెంబర్లను, అడ్రస్సులను పూర్తిగా మార్చివేసి కారుగానీ, వీరుగానీ దొరకకుండా ఉడాయించేవారు. కార్ల యజమానులకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయటంతో రంగంలోకి దిగిన బాలానగర్ స్పెషల్ పోలీసు ఆపరేషన్‌టీమ్‌తో పాటు సనత్‌నగర్ పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడి వీరిని ఎట్టకేలకు అదుపులోకి తీసుకుని మొత్తం రూ కోటి పది లక్షల విలువ గల కార్లను స్వాదీనంచేసుకుని వీరిద్దరినీ సనత్‌నగర్ పరిధిలో పోయిన ఏడు కార్లు, బాచుపల్లి పోలీసు పరిధిలో పోయిన నాలుగు వాహనాలను, ఎస్.ఆర్.నగర్, జగద్గిరిగుట్ట, వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ల పరిధిలలో పోయిన ఒక్కోవాహనాన్ని స్వాదీనం చేసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. కార్లను అద్దెకు తీసుకుని డాక్యుమెంట్లను మార్చి సదరు కార్లను అమ్ముకోవడం, మార్ట్‌గేజ్‌కు పెట్టి ఒక్కో వాహనంపై మూడునుండి ఐదు లక్షల వరకు ముందే అడ్వాన్సుగా తీసుకునేవారు ఈ పరిశోధనలో స్పెషల్ ఆపరేషన్‌టీమ్ అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ శోభన్‌తోపాటు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి నిందితులను అదుపులోకి తీసుకున్న స్పెషల్ ఆపరేషన్‌టీమ్ ను, సనత్‌నగర్ పోలీసు బృందాన్ని బాలానగర్ పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు అభినందించారు.సమావేశంలో బాలానగర్ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ గంగారామ్, ఎస్‌ఓటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ పాల్గొన్నారు.

# వృద్ధ వేదపండితుల గౌరవభృతి రూ.5 వేలకు పెంపు

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వృద్ధులైన వేద పండితులకు నెలనెలా ఇచ్చే గౌరవ భృతిని రూ.2,500 నుంచి రూ.5వేలకు పెంచడం జరిగిందని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ప్రకటించిందని పరిషత్ చైర్మన్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు, రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉత్తర్వుల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా వయోపరిమితిని 75ఏళ్ళ నుంచి 60 ఏళ్లకు తగ్గించడం జరిగిందని పేర్కొంది. వేద పాఠశాల నిర్వహణకు ఒకే ఒక్కసారి ఇచ్చే రూ.2లక్షల గ్రాంట్‌ను వార్షిక గ్రాంట్‌గా మార్చడం జరిగిందన్నారు.

గౌరవ భృతిని పెంచుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం జీవో.996 జారీ చేయడం జరిగిందని వివరించారు. ఈ సంవత్సరం మే 31న గోపన్‌పల్లిలో రూ.12కోట ప్రభుత్వ ధనంతో నిర్మించిన బ్రాహ్మణ సదన ప్రారంభోత్సవ కార్యక్ర మంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమానికై పలు వరాలు ప్రకటించారని, అందులో భాగంగానే బ్రాహ్మణ పరిషత్తు ప్రతిపాదనలను దృష్టిలో ఉంచుకుని పై విధంగా హామీల మేరకు పై విధంగా చర్యలకు ఉపక్రమించడం జరిగిందని అన్నారు.


కెవి రమణాచారి

# యాగం.. ఆగమాగం!

● అతిరుద్ర యాగంలో అపశ్రుతి ● యాగశాలలో చెలరేగిన మంటలు
● దగ్ధమైన అమ్మవారి ప్రతిరూప విగ్రహాలు

**తాండూరు, జులై 13, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో స్థానిక ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి చేపట్టిన అతిరుద్ర మహాయాగం చివరిరోజు ముగింపు కార్యక్రమంలో అపశ్రుతి చోటుచేసుకుంది. యాగశాలలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి అమ్మవారి ప్రతిరూప విగ్రహాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటన ఎమ్మెల్యే కుటుంబసభ్యులతోపాటు తాం దూరు ప్రాంత ప్రజల్లో తీవ్ర కలవరం రేపింది. మరోవైపు యాగం ఫలిం చిందని.. అమ్మవారు పరిపూర్ణమై.. అమ్మవారే స్వయంగా అగ్నిలో ఆత్మార్పణం అయ్యారని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో పాటు యాగం నిర్వహించిన పండితులు చెప్పుకొచ్చారు. తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో లోకకళ్యాణార్థం తన నివాసంలో రాజశ్యామల, శతచండీ, సౌరలక్ష్మి, సుదర్శనసహిత అతిరుద్ర మహాయాగాలు చేపట్టారు. 11 రోజులుగా ఈ యాగంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కుటుంబ సభ్యులతోపాటు పట్టణ ప్రముఖులు, నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నేతలు, దంపతులు భక్తిశ్రద్ధలతో యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి పీఠాధిపతులను, మఠాధిపతులను, వేద పండితులను పిలిపించి ఆశీర్వచనాలు తీసుకున్నారు. అయితే, యాగం చివరిరోజు గురు వారం ఉదయం యజ్ఞానంతరం మహాపూర్ణహారతికి ముందే యాగశాలలో అకస్మాత్తుగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. మహాయాగశాల పూర్తిగా అగ్నికి ఆహుతైపోయింది. యాగం కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన అమ్మవారి ప్రతిరూప విగ్రహాలు కాలిబూడిదైపోయాయి. వెంటనే అగ్నిమాపక దళ అధికారులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపుచేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణహాని జరగకపో వడంతో ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం తిరిగి వేదపండితులతో శాంతి హోమం చేపట్టి మధ్యాహ్నం పూర్ణహారతి సమర్పించారు. అయితే అపశ్రుతి విషయంపై ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పండితులతో కలిసి మీడియాకు వివరణ ఇచ్చారు. తాండూరు ప్రజల శ్రేయస్సు కోసం 11 రోజులుగా చేపట్టిన అతిరుద్ర మహాయాగం పరిపూర్ణమైందని చెప్పుకొచ్చారు. శాస్త్రోక్తంగానే యాగం కొనసాగిందని, ఆ అమ్మవారే యాగం పరిపూర్ణం చేశారని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాగం సఫలీకృతమైందన్నారు. 11 రోజులుగా సహకరించిన తాండూరు ప్రాంత ప్రజలకు, యాగంలో పాల్గొన్న పుణ్యదంపతులకు, ఆశీర్వదించేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పీఠాధిపతులకు మఠాధిపతులకు, వేద పండితులకు కృతజ్ఞతలు తెలిపారు.


కాలిబూడిదైపోయిన యాగశాల

# అన్ని పార్టీలు సెటిలర్లకు 40 సీట్లు కేటాయించాలి

## మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సెటిలర్లకు 40 అసెంబ్లీ స్థానాలు, ఉపముఖ్యమంత్రి పదవి కేటాయించాలని తెలంగాణ సెటిలర్స్ ఫోరం కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన పోరాటానికి పూర్తిగా మద్దతు తెలపడమే కాకుండా,సెటిలర్లు కూడా ఉద్యమంలో టిజేఏసీతో కలిసి పోరాడారన్నారు. తమ మూలాలు సీమాంధ్ర, ఇతర రాష్ట్రాలకు చెందినప్పటికీ తెలంగాణ సంస్కృతి ,సంప్రదాయాలతో మమేకమయ్యా మన్నారు. రాష్ట్రంలో సుమారు కోటివరకు సెటిలర్ల జనాభా ఉంటుందని, కానీ తమకు రాజకీయ ప్రయోజనాలు అందడం లేదన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రసూన

రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాల్లో 59నియోజకవర్గాలల్లో గెలుపోటములను శాసించే స్థాయిలో ఉన్నామని అందుకే సెటిలర్లకు 40సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈవిషయంపై త్వరలోనే అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర అధ్యక్షులను కలిసి వినతిపత్రాలు అందజేస్తామని ఆమె పేర్కొన్నారు.

# మీడియాపై హీరో మోహన్‌బాబు చిందులు

## లోగోలు లాక్కోండంటూ బౌన్సర్లకు ఆదేశం

**షాద్‌నగర్, జులై 13, ప్రభాతవార్త :** సినీహీరో మంచు మోహన్‌బాబు షాద్‌నగర్ మీడియాపై కాసేపు చిందులు తొక్కారు. ఓ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో ఆయన గురువారం స్థానిక సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చారు. అయితే మోహన్‌బాబు వచ్చిన విషయాన్ని తెలుసుకున్న స్థానిక మీడియా ప్రతినిధులు కొందరు కవరేజ్‌కు వెళ్లారు. మీడియాను చూడగానే మోహన్‌బాబు చిందులు తొక్కారు. ఆ లోగోలు లాక్కొండయ్యా అంటూ తన బౌన్సర్లకు సూచించారు. మీడియా ప్రతినిధులకు బుద్ధి లేదా...? అంటూ తన నోటికి పని చెప్పారు. సీనియర్ నటుడైన మోహన్ బాబు తన ఆస్తికి సంబంధించిన వీలునామా కోసం వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఈ వ్యవహారం మీడియా దృష్టి పడకుండా ఆయన వ్యవహరించడంతో అక్కడ ఉన్న వారు ఏ జరుగుతుందోనని చూస్తు ఉండిపోయారు. మీడియాపై చిందులు తొక్కిన వ్యవహారం బౌన్సర్ల అత్యుత్సాహం ప్రదర్శించిన తీరు రాద్ధాంతం అయింది.


మీడియాపై చిందులు తొక్కుతున్న సినీ హీరో మోహన్‌బాబు

# ఎమ్మెల్యే టికెట్లు అడుగుతుంటే.. రాయితీలు ఇస్తారా?

## 15న జరిగే 'బిసిల రాజకీయ ప్లీనరీ' విజయవంతం చేయాలి : జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** బిసిలకు యాభైశాతం టికెట్లు కేటాయించాలని తాము డిమాండ్ చేస్తుంటే గొర్లు,బర్రెలు, రాయితీలు ఇస్తామని అన్ని అపార్టీలు బిసిలను మోసం చేస్తున్నామని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, గణేష్‌చారి తదితరులు

తెలంగాణ రాష్ట్రంలో మరో నాలుగు నెలల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలు రాజకీయంగా అనుసరించాల్సిన విధానంపై చర్చించి ,భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడానికి ఈనెల 15న ఎల్బీనగర్‌లోని కెబిఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించే "బిసిల రాజకీయ ప్లీనరీ"ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిలకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం టికెట్లు ఇస్తామని చెప్పకుండా రాయితీలు, సంక్షేమ పథకాలతో బిసి డిక్లరేషన్ పేరుతో అన్ని ప్రధాన పార్టీలు బిసిలను మోసం చేయాలని చూస్తున్నాయన్నారు. బిసిలను మోసం చేసే పార్టీలను ఎండగట్టి వచ్చే ఎన్నికల్లో వారిని ఓడించడానికి అలాగే బిసిలలో రాజకీయ చైతన్యం రగిలించడానికి ఈప్లీనరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్లీనరీలో విస్త్రతంగా చర్చించి అవసరమైతే బిసిలకు కూడా ఒక రాజకీయ వేదికను ఏర్పాటు చేయడానికి ప్రణాళిక రూపొందిస్తామన్నారు. పార్టీలకు అంతీతంగా ఈ ప్లీనరీలో వేలాదిమంది పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్‌ముదిరాజ్, కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# హిమాన్షును చూసి కెసిఆర్, కెటిఆర్ నేర్చుకోవాలి

● 45 రోజుల్లో టెట్ పరీక్షలు జరపకుంటే ప్రగతిభవన్ ముట్టడి
● రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి విషయంలో సిఎం కెసిఆర్ మనవడు హిమాన్షును చూసి సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ నేర్చుకోవాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. 45 రోజుల్లోగా ప్రభుత్వం పాఠశాలల్లో టీచర్ పోస్టులు భర్తీ చేయాలని లేదా లక్షలాదిమంది నిరుద్యోగులతో ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. టెట్ పరీక్షలు 45 రోజుల్లోగా పూర్తిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయడానికి నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం వందలాది మంది నిరుద్యోగ ఉపాధ్యా యులు విద్యాశాఖ కమిషనర్ కార్యాలయా న్ని ముట్టడించారు. తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి వచ్చిన వందలాది మంది నిరుద్యోగులు ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జెఎసి చైర్మన్ నీల వెంకటేష్, జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ నాయకత్వం వహించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో 24 వేల డిఎస్సీ టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, ఎయిడెడ్ పాఠశాలల్లో 4,900, ఆదర్శ పాఠశాలల్లో 2 వేలు, కస్తుర్భాగాంధీ పాఠశాలల్లో 1500 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇవిగాక ప్రభుత్వ పాఠశాలల్లో 4 కంప్యూటర్ టీచర్ పోస్టులు, 10 వేలు పిఇటి పోస్టులు, 5 వేలు ఆర్ట్, క్రాఫ్ట్, డ్రాయింగ్ పోస్టులు, 3 వేలు లైబ్రేరియన్ పోస్టులు, 4 వేలు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 10 వేలు అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. ఈ పెద్ద ఎత్తున పోస్టులు ఖాళీగా ఉంటే ప్రభుత్వం భర్తీ చేయకుండా ఇటు విద్యార్థుల భవిష్యత్తు, అటు నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్నదని ఆర్.కృష్ణయ్య ధ్వజమెత్తారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ నేతలు తమ పిల్లలను కార్పోరేట్, ప్రైవేటు విద్యా సంస్థలలో చదివించుకుంటూ, నిరుపేదలైన బిసి, ఎస్సీ, ఎస్టీ కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లను నియమించ కుండా, వారి అభివృద్ధికి అడ్డు తగులు తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ నీరుగార్చు తున్నదని, కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలను ప్రోత్స హిస్తున్నదని అగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం 44 వేల టీచర్ పోస్టుల భర్తీకి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతతో సచివాలయాన్ని, ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఈ ముట్టడిలో బిసి నేతలు సి.రాజేందర్, నర్సింహ్మాగౌడ్, అనంతయ్య, భూపేష్‌సాగర్, వేముల రామకృష్ణ, నందగోపాల్, రాజ్‌కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


నిరుద్యోగ ఉపాధ్యాయులతో విద్యా కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

# పాలమూరుకు పర్యావరణ అనమతులు వాయిదా

## రూ.142 కోట్ల పర్యావరణ పునరుద్ధరణకు కేటాయించిన ప్రభుత్వం

**హైదరాబాద్, జులై 13 ప్రభాతవార్త :** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోత పథకానికి పర్యావరణ అనుమతుల ఇచ్చేవిషయంలో మళ్లీ ప్రతిబంధకం ఏర్పడింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ నేతృత్వంలోని పర్యావరణ మదింపు నిపుణుల కమిటి నిర్ణయం వాయిదా వేసింది. జున్ 27 సమావేశంకు సంబందించిన తీర్మాణాలు విడుదల చేసింది. ప్రభుత్వం పర్యావరణ పునరుద్దరణకు రూ.142కోట్లు కేటాయించడంతో పాటు ప్రణాళికను సిద్ధం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ కేంద్రంకు నివేదించింది.అయితే నష్ట నివారణకు వ్యయాన్ని లెక్కించడంలో స్టాండర్ ఆపరేషన్ ప్రొసీజర్ ను నీటి పారుదల శాఖ అనుసరించలేదని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. పర్యావరణానికి జరిగిన నష్టం విలువ ,నష్టనివారణ చర్యల వ్యం సామాజిక ప్రభావ నివారణ చర్యలు ఎస్‌వోపి ఆధారంగా మళ్ళీ లెక్కించి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు రూ. 55,086.57కోట్ల అంచనా వ్యయంగా లెక్కించారు. ఇప్పటికే 21,200 కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చుచేసింది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 8,83,945 హెక్టార్లకు సాగునీరు అందుతుంది. సుమారు 6 జిల్లాలలోని 70 మండలాలకు సాగు నీరు తాగునీరు అందించేందుకు వీలవుతుంది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రతిపాదనలను సైతం ఎస్‌ఓపి ఆధారంగా నిర్వహించాలని నిపుణుల కమిటీ నిర్ణయించింది.ఎస్‌ఓపి అనుమతులు లేకండానే పనులు చేపట్టడంతో పర్యావరణ పరిరక్షణకు రాష్ట్రప్రభుత్వం 6124.36 కోట్లరూపాయల ప్రణాళిక చేసి రూ 149.49 కేటాయించింది. ఎస్ ఓపి పాటించలేదని కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. పర్యావరణ అనుమతి లేకుండా 90శాతం పనులు పూర్తిచేయడం కూడా అనుమతులు వాయిదా వేయడానికి కారణం అయింది. రూ.528కోట్లను పర్యావరణ పరిహారంగా కృష్ణాబోర్డుకు చెల్లించాలని ఆదేశించింది. అయితే సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వంకు స్టే ఇచ్చి ఊరట కలిగించింది.



న్యూయార్క్‌లోకి జెఎఫ్‌కె ఎయిర్‌పోర్టులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలుకుతున్న దృశ్యం

### యుఎన్‌డబ్ల్యుటిఒ సమావేశాల కోసం

# అమెరికాకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**నేడు ఐక్యరాజ్యసమతి ఉన్నతస్థాయి పొలిటికల్ ఫోరంలో ప్రసంగం**

**జి 20 టూరిజం చైర్ హోదాలో హాజరుకానున్న కేంద్రమంత్రి**

**అక్కడి నుంచి లండన్‌కు ప్రయాణం.. ఆ తర్వాత 19న ఢిల్లీకి రాక**

**హైదరబాద్, జులై 13, ప్రభాతవార్త :** అమెరికాలోని న్యూయార్స్ వేదికగా ఐక్యరాజ్యసమితి హైలెవల్ పొలిటికల్ ఫోరమ్ సమావేశాల్లో ప్రసంగించేందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఢిల్లీ నుంచి బయలుదేరి వెళ్లారు. న్యూయార్క్‌లోకి జెఎఫ్‌కె ఎయిర్‌పోర్టులో కేంద్రమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.
అమెరికా కాలమానం ప్రకారం 14వ తేది మధ్యాహ్నం 1.15 నుంచి యుఎన్‌డబ్ల్యుటిఒ (ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ హెచ్‌ఎల్‌పిఎఫ్ సమావేశాల్లో పాల్గొన నున్నారు. ఈ సమావేశాలకు ఆహ్వానం అందుకున్న మొదటి భారత పర్యాటక మంత్రిగా అరుదైన గౌరవాన్ని అందుకుంది కిషన్‌రెడ్డి మాత్రమే అన్నారు. జి 20 టూరిజం చైర్ హోదాలో ఈ అంతర్జాతీయ సమావేశాల్లో పాల్గొనబోతున్నారు. ఇటీవలే గోవాలో జరిగిన జి 20 దేశాల పర్యాటక మంత్రుల సమావేశాలు విజయవంతం జరగడం.
గోవా రోడ్‌మ్యాప్ రూపంలో భారతదేశం చేసిన ప్రతిపాదనలకు సభ్య దేశాలు, ఆతిథ్యదేవాలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పర్యటక రంగంలో సుస్థితరమైన లక్ష్యాలను చేరుకో వడం, అత్యవసర కార్యాచరణ కోసం దేశాలను వివిద భాగస్వామ్య పక్షాలను ఏకం చేయాల్సి న ఆవవ్యకత థీమ్‌తో ఈ సమావేశాలు జరుగుతున్నాయి. ఇందులో ప్రపంచంలోని వివిధ దేశాల ప్రతినిధులు బడా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి కిషన్‌రెడ్డి ప్రసంగించ నున్నారు.
అమెరికా పర్యటన సందర్భంగా 14, 15 తేదీల్లో కిషన్‌రెడ్డి పలు చారిత్రక మ్యూజియంలను సందర్శించనున్నారు. పలు పర్యాటకరంగ సంస్థ ప్రతినిధులో చర్చించనున్నారు. భారత కాన్సులేట్ ఆధ్వర్యంలో అధ్వర్యంలో అమెరికాలో ఉంటున్న భారత సంతతి ప్రజలు, ప్రముఖులతో నిర్వహిస్తున్న సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బిజెపి సమావేశంలో కిషన్‌రెడ్డి పాల్గొనున్నారు. అక్కడి నుంచి లండన్ బయలు దేరి, అక్కడి నుంచి 19న తేది ఉదయం ఢిల్లీ చేరుకోనున్నారు.



అసెంబ్లీ నుంచి మార్షల్స్ సాయంతో

## ఇద్దరు బిజెపి ఎమ్మెల్యేల గెంటివేత

**పాట్నా, జులై 13:** బీహార్ అసెంబ్లీలో విపక్ష బిజెపి ఎ మ్మెల్యేలను మార్షల్స్ సాయంతో బయటకు పంపించడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. బిజెపి ఎమ్మెల్యేలు ప్లకార్డులు చేతపట్టి నినాదాలుచేసారు. స్పీకర్ పోడియం వద్దకు దూసుకురావడంతో మార్షల్స్‌ను పిలిపించి వారిని బయటకు పంపించారు. స్పీకర్ అవధ్‌బిహారి చౌదరి విపక్షనేత విజయ్‌కుమార్ సిన్హాను ఎలాంటిప్రకటనలు చేయడానికి వీలులేదని వెల్‌లోనికి వచ్చి మాట్లాడవద్దని పదేపదే హెచ్చరించారు. వెంటనే వారి సీట్లవద్దకు తిరిగివెళ్లాలని ఆదేశించారు. మరోపక్క బిజెపి విధాన్‌సభ మార్చ్ నిర్వహించింది. ఉపాధ్యాయుల ఉద్యోగ అభ్యర్థుల డిమాండ్‌పరిష్కరించాలని కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రస్తావించి సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించారు. రద్దీసీఎం గద్దీఛోడ్, అసమర్థ సిఎం గద్దెదిగిపోవాలి అంటూ నినాదాలుచేసారు. పార్మలెంటరీ వ్యవహారాల మంత్రి విజయ్‌కుమార్‌చౌదరి ఇందుకు సంబంధించి తీవ్ర వ్యాఖ్యలుచేసారు. అందరు బిజెపి ఎమ్మెల్యేలు వాకౌట్‌చేసారు. బిజెపి ఎమ్మెల్యేలు జిబేష్‌కుమార్, కుమార్‌శైలేంద్రలను మార్షల్స్ సాయంతో బయటికి గెంటించారని వాకౌట్‌చేసారు. సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు నితీష్ సర్కారు జవాబులివ్వలేకపోతోందని ఆరోపించారు. దీనిపై మంత్రి చౌదరి మాట్లాడుతూ విపక్ష నేతల వైఖరి అభ్యంతరకరమని అన్నారు. స్పీకర్ కుర్చీవద్దకుసైతం చేరుకుని టేబుల్‌ను లేవనెత్తేందుకుప్రయత్నించారని, ప్రజాస్వామ్య చట్టాలపై వారికి గౌరవం లేదని ఆరోపించారు. అందువల్లనే వారిని బయటకు పంపించాల్సి వచ్చిందన్నారు. సభకు స్పీకర్ కస్టోడియన్ అని, సభా గౌరవాన్ని, స్పీకర్ పట్ల గౌరవం హుందాగా వ్యవహరించాలని, ఇలాంటి ప్రభుత్వ ఆస్తుల విధ్వంసాన్ని ఎట్టిపరిస్థితుల్లోను సహించబోమని అన్నారు. సభ్యుల్లో ఒకరు కుర్చీని పైకెత్తి నేలకేసి కొట్టిన విడియో వచ్చిందని సూర్తి విచారణజరిపిన తర్వాత చర్యలు తీసుకుంటామనిస్పీకర్ వెల్లడించారు. సిన్హా అధ్వర్యంలోని బిజెపి సభ్యులు అసెంబ్లీ బయట మాట్లాడుతూ సహేతుకమైన డిమాండ్లు లేవనెత్తామని, స్పీకర్ ప్రభుత్వానికి తొత్తుగా మారి అనుమతించలేదని విమర్శించారు. ప్రజలసమస్యలపై గళమెత్తేందుకు ఎట్టిపరిస్థితుల్లోను రాజీ పడే ప్రశ్నేలేదన్నారు.

## జలాశయాలకు తరలిరాని వరదనీరు

**ప్రధాన జలాశయాల్లో అతితక్కువ నీరు**

**అల్మట్టి తుంగభద్రకు స్వల్పంగా వరద**

**మేడిగడ్డ జలరాశులకు ప్రాణహిత ఆధారం**

**హైదరబాద్, జులై 13, ప్రభాతవార్త :** నైరుతి రుతుపవనాలు ప్రవేశించినా ఆశించిన రీతితో వర్షాలు పడకపోవడంతో కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాలలో నిర్మించిన ప్రాజెక్టులకు నీరు తరలిరాకపోవడంతో జలకళ సంతరించుకోలేదు. ప్రధాన జలాశయాల్లో నిలువలు అడుగంటి పోయాయి, కృష్ణా పరిధిలోని ప్రాజెక్టులలో మొత్తంగా 386.8 టిఎంసిలు, గోదావరిలో 285.21 టిఎంసి వరద రావడంతో గత ఏడాది ఇదే సమయానికి నీటి నిల్వలతో జలాశయాలు కళకళాడినాయి. కృష్ణా నదిపై నిర్మించిన అల్మట్టిలో గత ఏడాది 91.35 టిఎంసిల నీరు నిల్వఉండగా ఇపుడు 21 టిఎంసిల నీరు మాత్రమే ఉంది. ప్రస్తుతం అల్మట్టికి వరద వస్తుండటంతో అది ఇంకా పెరుగుతుందా అనే ఆసక్తితో కృష్ణాబేసిన్ ప్రజలు ఎదురుచూస్తున్నారు. గత మంగళవారం నుంచి అల్మట్టికి రోజుకు 1.66 టిఎంసి వరద చేరుతోన్నది. మరో 108 టిఎంసిలు నిండితే డ్యాం నిండుతుంది. నారాయణపూర్ జలాశయం 17 టిఎంసిలు, తుంగభద్ర డ్యాం 6.98 టిఎంసిలు నిల్వలు మాత్రమే ఉన్నాయి.

**ఆశాజనకంగా లేని జూరాల**

నారాయాణపూర్ జూరాలకు వరదనీరు ఇప్పటివరకు రాకపోడడం ప్రారంభం కాలేదు. శ్రీశైలంకు నామమాత్రంగా 126 కూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నది. అల్మటి, నారాయాపూర్, తుంగభద్ర, డ్యాంలు పూర్తిగా నిండితేనే దిగువన ఉన్న జూరాలా శ్రీశైలం జలాశయాలకు వరదనీరు రానుంది.

**గోదావరిలోనూ అదే పరిస్థితి**

గోదావరి నదిపై ఉన్న ప్రాజెక్టులలో కూడా అదే పరిస్థితి ఎగువనుంచి వరద రావడంలేదు. ప్రాణహితకు వరద పెరగడంతో లక్ష్మీబ్యారేజి(మేడిగడ్డ)కు ప్రస్తుతం 12800 క్యూసెక్కుల నీరు వరదగా వస్తున్నది. 119878 క్యూసెక్కుల నీరు కిందికి విడుదల చేస్తున్నారు. సమ్మక్క బ్యారేజికి వస్తున్న 83945 క్యూసెక్కులు రావడంతో కిందికి వరదను విడుదల చేస్తున్నారు.

### జిఎస్టీ 18 నుండి 5 శాతానికి తగ్గినా..

## మల్టీప్లెక్స్‌ల్లో తగ్గని పాప్‌కార్న్, కూల్‌డ్రింక్స్ రేట్లు

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** ఇటీవల కేంద్ర ప్రభుత్వం మల్టీప్లెక్స్‌లలోని ఫుడ్ మీద జీఎస్టీ తగ్గిస్తూ ఆదేశాలు జారీ చేసింది. 18 శాతం ఉన్న జిఎస్టీని 5 శాతానికి తగ్గించారు. దీంతో మల్టీప్లెక్స్ థియోటర్లలో పాప్‌కార్న్, స్నాక్స్, కూల్‌డ్రింక్స్ రేట్లు తగ్గించాల్సి ఉండగా, జీఎస్టీ తగ్గించి అసలు ధరను పెంచి పాత రేట్లనే వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెలువ్వఎత్తుతున్నాయి. గత కొంత కాలంగా మల్టీప్లెక్స్‌ల్లో పాప్‌కార్న్ రేట్లపై వివాదం సాగుతోంది. ప్రేక్షకులు థియోటర్లకు రాకపోవడానికి టికెట్ రేట్లు భారీగా పెరగడం ఒక కారణమైతే థియోటర్లలో స్నాక్స్, కూల్ డ్రింక్స్, పాప్‌కార్న్ ధరలు ఎక్కువగా ఉండటమే అని ప్రేక్షకులు, సినిమా పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. దీంతో ఇప్పటికే సినీ పరిశ్రమలోని కొందరు మల్టీప్లెక్స్‌లలో పాప్‌కార్న్ రేట్లు తగ్గించాలని వత్తిడి తెస్తున్నట్లు సమాచారం. దీనికి తగినట్లుగా ఇటీవల కేంద్రం మల్టీప్లెక్స్‌లలోని ఫుడ్స్‌పై జీఎస్సీటని 13 శాతం తగ్గించింది. అయితే మల్టీప్లెక్స్‌ల్లో స్నాక్స్ తదితర ఫుడ్ ఐటెంలు తీసుకునే సమయంలో బిల్‌లో మాత్రం 5 శాతం మాత్రమే జీఎస్టీని చూపిస్తున్నారు.
మల్టీప్లెక్స్‌లు ఇన్నాళ్లూ ఒక పాప్‌కార్న్ రేటు సుమారు 200 రూపాయలు అనుకుంటే దానికి 18 శాతం జీఎస్టీ వేసి 240 రూపాయలకు అమ్మేవారు. ఇప్పుడు జీఎస్టీ 5 శాతానికి తగ్గిపోయినా బిల్లులో అదే చూపిస్తూ పాప్‌కార్న్ అసలు రేటు 230 రూపాలు చేసి, జీఎస్టీట 10 రూపాయలు చొప్పున అదే 240 రూపాయలను వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో జీఎస్టీ తగ్గినా మల్టీప్లెక్స్‌లలో పాప్‌కార్న్, కూల్ డ్రింక్స్ రేట్లు మాత్రం తగ్గలేదని ప్రేక్షకులుఅభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

## ఆహా సూపర్ ఉమెన్ షో..

**మహిళా పారిశ్రామికవేత్తల కోసం రూ.1.35 కోట్ల పెట్టుబడి పెట్టిన ఏంజెల్స్**




**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** ఓటీటీ మాద్యమంగా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లోన తనదైన స్థానాన్ని సంపాదించుకున్న ఆహ్వా దక్షిణ భారతదేశంలోని మహిళా పారిశ్రామికవేత్తల కసం 'నేను సూపర్ ఉమెన్' అతి పెద్ద రియాలిటీ షోను ముందుకు తీసుకువ్తుంది. ఈ నెల 21 నుండి ప్రతి శుక్ర, శనివారాల్లో ఈ రియాలిటీ షక్ష స్ట్రీమింగ్ అవుతుంది. ఈ షో మహిళా దృడసంకల్పానికి నాంది. తొలి వారంలోనే నేను సూపర్ ఉమెన్ ఏంజెల్స్ మహిళా స్టార్ట్ అప్ కంపెనీస్‌లో 1.35 కోట్ల రూపాయల పెట్టుబడులన పెట్టారు. ఇన్వెస్ట్మెంట్ మాత్రమే కాకుండా ఈ షో ద్వారా ప్రతి ఒక మహిళా, ఏంజెల్స్ యొక్క మెంటార్‌షిప్ మరియు కార్పస్ ఫండ్ కూడా అందుకోవచ్చు. అంతేకాకుండా ఈ షో ద్వారా వచ్చే 40 పోటీ దారులు అందరకూ కూడా, ఏంజెల్స్ దగ్గర నుండి ఫండింగ్, వారి మెంటార్ షిప్ ఇంకను కార్పస్ ఫండ్ పొందే విధిగా ఆహా ఈ షోని తీర్చిదిద్దింది. ఈ రియాలిటీ షక్కు శ్రీరామచంద్ర హోస్ట్ గా వ్యవహరిస్తున్నారు. ఏంజెల్స్ కమిటీలో సక్సెస్‌ఫుల్ వ్యాపారవేత్తలు ఉన్నారు. ఈ కమిటీలో డార్విస్ బాక్స్ సహ వ్యవస్థాపకుడు రోహిత్ చెన్నమనేని, క్వాంటేలా కంపెనీ వ్యవస్థాపకుడు, శ్రీధర్ గాంధీ, సిల్వర్ నీడిల్ వెంచర్స్ రేణుక బొడ్ల, అభి బస్ సిఈఓ సుధాకర్‌రెడ్డి, దొడ్ల డైరీ ఫౌండర్ దీపారెడ్డి, బజాజ్ ఎలక్ట్రానిక్స్ కరణ్ బజాజ్, నారాయణ గ్రూప్ సింధూర పొంగూరు ఉన్నారు. ఈ సందర్భంగా రోహిత్ చెన్నమనేని మాట్లాడుతూ వ్యాపార రంగంలో రాణించాలనుకునే మహిళలకు నేను సూపర్ ఉమెన్ అనేది ఓ గేమ్ చేంజర్ షో అన్నారు. కరణ్ బజాజ్ మాట్లాడుతూ ఇదొక అద్భుతమైన వేదికన్నారు. తన దశాబ్దాల అనుభవాన్ని పంచుకునేందుకు వారికి గైడెన్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## ఇంధన సామర్థ్య సంస్థ అడ్వయిజర్‌గా చంద్రశేఖర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** ఇంధన సామర్థ్య సేవా సంస్థ (ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్) అడ్వయిజరుగా చంద్రశేఖర్‌రెడ్డి నియమితులయ్యారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో సిపిఆర్‌ఒగా (ప్రధాన పౌరసంబంధాల అధికారి)గా పనిచేశారు. రాష్ట్ర పునర్వవస్థీకరణ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ సిఇఒగా పనిచేశారు.

## బోడ కాకర కిలో రూ. 400!

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** తెలంగాణలో కూరగాయల రేట్లు మండిపోతున్నాయి. ఏ కూరగాయ చూసినా కిలో 50 రూపాయల నుండి ప్రారంభమవుతోంది. అయితే కూరగాయల అన్నింటిలో కెల్లా బోడ కాకర కాయ ధర వింటే వినియోగదారులు షాక్ తినాల్సిందే. దీనికి అడవి కాకర, ఆగాకర అని పిలుస్తారు. ఈ బోడ కాకర ప్రస్తుతం చికెన్ ధరను మించిపోయింది. తెలంగాణలో బోడ కాకర కిలో 400 రూపాయల వరకూ ధర పలుకుతోంది. చికెన్ ధర కిలో ప్రస్తుతం 200 రూపాయల నుండి 230 రూపాయల వరకూ ధర పుంటోంది. అయితే చికెన్‌కు మించి బోడ కాకరకు రేటు పెరగడంతో సామాన్యులు ఠారెత్తుతున్నారు.

## కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మహారాష్ట్ర నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 13:** సంపద సృష్టించి ప్రజలకు పంచుతూ దేశాన్ని గుణాత్మక అభివృద్ధి దిశగా నడిపించేందుకు వినూత్న రీతిలో విభిన్నమైన ఆలోచనలతో పాలన కొనసాగించాల్సిన అవసరమున్నదని బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పునరుద్ఘాటించారు. దశాబ్దాల స్వాతంత్ర్యానంతరం కూడా అవే మూస ధోరణలను కేంద్ర పాలకులు అవలంభిస్తున్నారని తెలిపారు. దార్శినికత లేకపోవడం కారణంగా దేశంలో జరగాల్సినంత అభివృద్ధి జరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహారాష్ట్ర నుంచి పలు రంగాలకు చెందిన ప్రముఖుల చేరికలు గురువారంనాడు బిఆర్ఎస్ పార్టీలోకి కొనసాగాయి. ముంబాయి సహా పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారిని అధినేత సిఎం కెసిఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ మహారాష్ట్రలో రోజు రోజుకూ వృద్ధి చెందుతున్నదనే అంశంపై మహారాష్ట్ర నేతలు సిఎంతో చర్చించారు.

### 119 నియోజకవర్గాలకు

## ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 13:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియలను సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ రిటర్నింగ్ అధికారులను నియమించింది. ఈ మేరకు 119 నియోజకవర్గాలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. స్థానికంగా ఉండే జిల్లాల అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లను నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులుగా నియామకం చేశారు.

## ఆయుష్‌లో మెడికల్ ఆఫీసర్ల భర్తీకి నోటిఫికేషన్

**తెలంగాణలో నిరుద్యోగులకు గుడ్‌న్యూస్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 13:** తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు గుడ్ న్యూస్ అందించింది. రాష్ట్రంలోని ఆయుష్ విభాగంలో మెడికల్ ఆఫీసర్ల ఉద్యోగాల భర్తీకి గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అయుష్‌లో మొత్తం 156 ఖాళీలను భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానించనున్నట్లు తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ వెల్లడించింది. అభ్యర్థులు ఆగస్టు 7న ఉదయం 10.30 గంటల నుంచి 22న సాయంత్రం 5 గంటలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు. మొత్తం 156 ఉద్యోగాల్లో... మెడిక్ ఆఫీసర్(ఆయుర్వేదం) 54, హోమియో 33, యునాని 69 చొప్పున ఖాళీలు ఉన్నాయి. సంబంధిత విభాగాల్లో డిగ్రీ పాసైన వారు ఈ పోస్టులకు అర్హులు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 ఏళ్ల మించరాదు. దరఖాస్తు రుసుం రూ.500లు కాగా, ప్రాసెసింగ్ ఫీజు రూ.200లుగా నిర్ణయించారు. అయితే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్‌మెన్‌లకు ప్రాసెసింగ్ పీజు నుంచి మినహాయించారు. పూర్తి వివరాలను నోటిఫికేషన్ ద్వారా తెలుసుకోవచ్చు.

## అంగన్‌వాడీలకు నిధులు బంద్

**దాంతో భారమైన నిర్వహణ**

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ పెద్ద సమస్యగా తాయరైంది. ప్రభుత్వం నెల నెలా చెల్లించాల్సిన బిల్లులు చెల్లించక పోవడంతో సెంటర్ల నిర్వహణ భారంగా పరిణమించింది. సెంటర్ల అద్దె, ఆరోగ్య లక్ష్మి పథకం, ఈ వెంట్ల కోసం అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే అక్షరభ్యాసం, సీమతం, అన్నప్రాసన తదితర ఈ వెంట్లకు రెండేళ్లుగా బిల్లులు మంజూరు చేయడంలోని పలు అంగన్వాడీ కేంద్రాల టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాల పరిస్థితి మరింత దయనీయమైంది. వివిధ జిల్లాల్లో గత నాలుగు నెలలుగా అద్దె నిమిత్తం నిధులు విడుదల చేయకపోవడంతో వాటి యజమానులు అంగన్వాడీ టీచర్లపై వత్తిడి తెస్తున్నారు. కొన్ని చోట్ల అయితే భవనానికి తాళం వేస్తున్నారు. ఈ విధంగా నిధులు విడుదల చేయకపోవడంతో కొత్తగూడెం తదితర జిల్లాల్లో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ వాటి టీచర్లకు తలకుమించిన భారంగా మారింది.

## వర్షాలతో నిలిచిన సింగరేణి బొగ్గు ఉత్పత్తి

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** తెలంగాణల పలు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షం కారణంగా సింగరేణి కాలరీస్‌లో బొగ్గు వెలికితీత పనులకు ఆటంకం ఏర్పడింది. ముఖ్యంగా కొత్తగూడెం, ఖమ్మం తదితర జిల్లాల్లో గురువారం తెల్లవారు జాము నుండి కురుస్తున్న వర్షాల కారణంగా సింగరేణికి చెందిన ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. వర్షాల వల్ల యంత్రాలపై పనిచేయడం కార్మికులకు పెద్ద సమస్యగా తయారైంది. గనుల్లోని రోడ్లన్నీ బురదమయం కావడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. కొత్తగూడెం ఏరియాలోని మూడు ఉపరితల గనులు, మణుగూరు ఏరియాలోని రెండు ఉపరితల గనులు, ఇల్లందు ఏరియాలోని మరో రెండు ఉపరితల గనులు బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. వర్షం నిరంతరాయంగా కురుస్తుండటంతో రెండో షిఫ్ట్‌లో కూడా బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది.

### కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క

## తల్లిదండ్రులకు పోడు పట్టాల పంపిణీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 13:** కాంగ్రెస్ నాయకురాలు, ములుగు ఎమ్మెల్యే సీతక్క తల్లిదండ్రులకు పోడు పట్టాలు అందించారు. రాష్ట్రంలో పోడు పట్టాల పంపిణీ కొనసాగుతోంది. ఈ క్రమంలో ములుగు జిల్లా మండలం జగన్నపేట గ్రామంలో ఎమ్మెల్యే సీతక్క తల్లిదండ్రులకు పోడు భూమి పట్టాలను తహసీల్దార్ అందించారు. పోడు భూముల విషయంలో అటవీ అధికారులు, గిరిజనుల మధ్య ఘర్షణ వాతావరణం కనిపిస్తోన్న నేపథ్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కార మార్గాన్ని కనుగోంది. అర్హులైన అడవి బిడ్డలకు పోడు పట్టాలు ఇవ్వాలని నిర్ణయించింది.

## ఈటలకు వై ప్లస్ కేటగిరి భద్రత షురూ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 13:** బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు వై ప్లస్ కేటగిరి భద్రతను కేంద్ర ప్రభుత్వం కల్పించింది. షామీర్‌పేటలో ఉన్న ఈటల రాజేందర్ ఇంటికి సిఆర్‌పిఎఫ్ సిబ్బంది చేరుకున్నారు. గురువారం నుంచి వైప్లస్ కేటగిరి భద్రత మధ్య ఈటల రాజేందర్ పర్యటనలు చేస్తున్నారు. బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్‌కు వై కేటగిరి కేంద్ర భద్రత కల్పించారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బంది విధుల్లోకి చేరారు.

## ఐసెట్, ఇసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 13:** ఎంబిఏ, ఎంసిఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం కాకతీయ విశ్వవిద్యాలయం నిర్వహించే ఐ-సెట్(ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్) కౌన్సిలింగ్, ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే ఈసెట్ కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల అయింది. ఐసెట్ కౌన్సిలింగ్ ఆగస్టు 14 నుంచి ప్రారంభం కానుంది. 14 నుంచి 18 వరకు ఐసెట్ రిజిస్ట్రేషన్లు, స్లాట్ బుకింగ్‌కు అవకాశం కల్పించారు. ఆగస్టు 16 నుంచి 19 వరకు ధృవపత్రాల పరిశీలన, ఆగస్టు 16 నుంచి 21 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు చేసుకోవచ్చు. ఆగస్టు 25న ఎంబిఏ, ఎంసిఏ తొలి విడత సీట్లను కేటాయిస్తారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి తుది విడత ఐసెట్ కౌన్సెలింగ్ ఉంటుంది. సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు తుది విడత వెబ్ ఆప్షన్ల నమోదు చేసుకోవచ్చు, సెప్టెంబర్ 7న తుది విడత ఎంబిఏ, ఎంసీఏ సీట్లను కేటాయించనున్నారు. సెప్టెంబర్ 8న స్పాట్ ప్రవేశాలకు మార్గదర్శకాలు విడుదల చేయనున్నట్లు వర్సిటీ అధికారులు తెలిపారు. ఈసెట్ కౌన్సెలింగ్ ద్వారా బీటెక్, బిఫార్మసీ రెండో సంవత్సరంలో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 29 నుంచి ఆగస్టు 1వ తేదీ వరకు ఈసెట్ స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు. ఈనెల 31 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు ధృవపత్రాల పరిశీలన జరగనుంది. ఈనెల 31 నుంచి ఆగస్టు 4 వరకు ఈసెట్ అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. ఆగస్టు 8న ఈసెట్ అభ్యర్థులకు తొలి విడత సీట్లను కేటాయించనున్నారు. ఆగస్టు 20 నుంచి ఈసెట్ తుది విడత ప్రవేశాల ప్రక్రియ కొనసాగనుంది.

# కరెంటుపై నా మాట వక్రీకరించారు

**వ్యవసాయం తెలిసిన రైతు బిడ్డను నేను**

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక**

**24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తాం: రేవంత్**

**హైదరాబాద్, జులై 13 ప్రభాతవార్త:** ఉచిత విద్యుత్‌పై తన మాటలను వక్రీకరించి తాను వేర్వేరుగా మాట్లాడిన మాటలను ఎడిట్ చేసి తప్పుదారి పట్టించారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఉచిత విద్యుత్‌పై ప్రభుత్వ పెద్దలతో బహిరంగ చర్చకు సిద్దమని సవాల్ విసిరారు. గాంధీభవన్‌లో గురువారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అమెరికా పర్యటనపై వివరణ ఇచ్చారు. 'వ్యవసాయం అంటే ఏమిటో నాకు తెలుసు నాగలి పట్టడం గుంటుక కొట్టడం తెలిసినవాడిని కెటిఆర్‌లా నేను అమెరికాలో బాత్రూంలు కడగలేదు. వ్యవసాయంపై పూర్తిగా అవగాహ ఉన్న రైతు బిడ్డను నేను ఏను పాస్‌పోర్ట్ బ్రోకర్ కొడుకును కాదు వాస్తవానికి కెసిఆర్ 24గంటల విద్యుత్ పేరుతో దోపిడి పాల్పడుతున్నారని ఉచిత విద్యుత్ ను వివరిస్తూ చేసిన వ్యాఖ్యలను వక్రీకరణ చేసి బి ఆర్ ఎస్ చిల్లర ప్రయత్నం ఉచిత విద్యుత్‌పై చర్చకు అవకాశం కలిపించిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. గత రెండురోజులుగా పుట్టలో పడుకొన్న పాములు బయటకు వచ్చి నన్ను నిందించే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. పవర్‌ప్లాంట్ టెండర్ల విషయంలో రూ.45 కోట్ల అవినీతికి కెసిఆర్ పాల్పడినాడని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అమెరికాలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో కాంగ్రెస్ విధానాలను వివరించాను. 24గంటల విద్యుత్ సరఫరా విషయంలో సాంకేతికంగా వివరించే ప్రయత్నం చేయగా కెటిఆర్, బిఆర్ఎస్ మా వీడియోను ఎడిట్ చేసి ప్రజలలో అపోహ సృష్టించే ప్రయత్నం చేశారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వైఎస్ పాదయాత్ర చేసి ఉచిత విద్యుత్ హామి ఇచ్చి నెరవేర్చారని ఆయన గుర్తుచేశారు. బషీర్‌బాగ్ కాల్పుల ఘటన జరిగిన సందర్భంలో కెసిఆర్ తెలుగుదేశంలో హెచ్ఆర్డీ విభాగం అధ్యక్షుడుగా కొనసాగినాడని చరిత్రను ఆయన వివరించారు. ఉచిత విద్యుత్ సాధ్యం కాదని ఆనాడు కెసిఆర్ అన్నారని తెలిపారు. బషీర్‌బాగ్ కాల్పుల ఘనల సందర్భంలో కెసిఆర్ కీలక స్థానంలోఉన్నారని అయితే ఉచిత విద్యుత్ హామిపై తొలి సంతకం చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకొంది కాంగ్రెస్ అని ఆయన చెప్పారు. వ్యవసాయంను పండగచేయాలని కాంగ్రెస్ అనేక పథకాలను తీసుకొచ్చిందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర విభజన సమయంలో విద్యుత్ సంస్థల పంపిణీ విషయంలో జైపాల్‌రెడ్డి చొరవ తీసుకోవడం వల్లే జనాభా ప్రాతిపదికన కాకుండా వినియోగ ప్రాతిపదికన విద్యుత్ పంపిణీ జరిగిందని ఆయన చెప్పారు. జైపాల్‌రెడ్డి సలహా మేరకు సోనియాగాంధీ ఎపికి 47శాతం విద్యుత్ ఇచ్చేలా ఆనాటి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. కాంగ్రెస్ హాయాంలో మొదటి పదిస్థానాల్లో ఉన్న డిస్కంలు కెసిఆర్ హాయంలో చివరి పదిస్థానాలకు పడిపోయిందని రేవంత్‌రెడ్డి ఎద్దేవాచే చేశారు. భద్రాది, యాదాద్రి ప్లాంట్లు ఏర్పాటు చేస్తాఅంటు అప్పట్లో కెసిఆర్ చేసి హడావిడి ఏమైందని ప్రశ్నించారు. 2 వేల కోట్ల యూనిట్లు ఉచితంగా ఇస్తామని కెసిఆర్ చెబుతున్నారు ఏడాదికి 16 వేల కోట్లు 24గంటల విద్యుత్‌కు ఖర్చు చేస్తున్నారు అని రేవంత్ వివరించారు. ఉచితంను అనుచితంగా కెసిఆర్ అవినీతికి వాడుకొని 24గంటల విద్యుత్ ముసుగులో దోపిడికి పాల్పడుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 24గంటలు ఉచితంగా కరెంటు సరఫరాచేస్తాం. కరీంనగర్ చౌరస్తాలో నన్ను ఉరితీస్తా అని గుమ్మికింద పందికొక్కు అంటుండు మా జీవన్‌రెడ్డి, కోమటిరెడ్డి ఇచ్చిన సవాల్ ను హరీష్‌రావు కెటిఆర్ స్వీకరించాలని సూటిగా అడుగుతున్నా అని రేవంత్‌రెడ్డి అన్నారు. కెసిఆర్ పాలనలో మూడు పంటలకు నీళ్ల ఇవ్వలేదు మూడు గింజలు కొనలేదు అని రేవంత్ ఎదురుదాడి చేశారు.


గాంధీభవన్‌లో గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

# నాని 30వ చిత్రం టైటిల్ 'హాయ్ నాన్న'

నేచురల్ స్టార్ నాని డిఫరెంట్ జోన్‌లోఉన్నారు.. ప్రతిసారీ తన సినిమాల ఎంపికతో సర్‌ప్రైజ్ చేస్తున్నారు.. ప్రస్తుతం చేస్తున్న పాన్‌ఇండియా చిత్రానికి కోర్‌పాయింట్‌గా తండ్రీ కూతురు భావోద్వేగాలతో కూడిన ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ఎంచుకున్నారు.. నానికి జోడీగా మృణాల్ ఠాకూర్ నటిస్తున్న ఈచిత్రంతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ముందుగా చెప్పినట్టు తాజాగా గురువారం మేకర్స్ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్, గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈచిత్రానికి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో హాయ్ నాన్న అనే టైటిల్ పెట్టారు. హిందీలో హాయ్ పాపా.. అనే టైటిల్‌ను లాక్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ చాలా ఆకట్టుకుంటోంది.. నాని భుజాలపై కూర్చున్న పాప, వెనుక నిలబడిన మృణాల్‌కి ఫ్లయింగ్ కిస్ ఇస్తుంది.. నాని,



మృణాల్ ఇద్దరూ చేతిలో మొబైల్‌ఫోన్లు పట్టుకుని కన్పిస్తున్నారు.. నాని బిజీబిజీగా కన్పిస్తుండగా, మృణాల్ తన ముఖంపై అందమైన చిరునవ్వుతో ముద్దును క్యాచ్ చేస్తూ కన్పిస్తోంది. నాని లిటిల్ ప్రిన్సెస్‌లుక్స్ చాలా అందంగా ఉంది.. క్యాజువల్ డ్రెస్సింగ్‌లో గిరజాల జుట్టు, లేత గడ్డంతో క్లాసీ లుక్ నాని కన్పించారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల ఈచిత్రాన్ని భారీఎత్తున నిర్మిస్తున్నారు. కోటి పరుచూరి సిఒఒగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం ఈ ఏడాది డిసెంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మా బేబికి విపరీతమైన బజ్

ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించిన తాజా చిత్రం బేబీ. మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ఎస్‌కెఎన్ నిర్మించారు.. సాయి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 14న విడుదల కానుం ది ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ, ప్రీమియర్స్ ఓపెన్ చేయగానే ఫుల్ అయ్యాయని అన్నారు. కొత్త వాళ్లు కలిసి ఈసినిమాను చేశామన్నారు కానీ మా సినిమాకు



విపరీతమైన బజ్ వచ్చిందన్నారు. కంటెంట్ బాగుంది కాబట్టి ఇలాంటి క్రేజ్ వచ్చిందన్నారు. పక్కిం టి అబ్బాయిలా కన్పించే చిత్రాలు, కంటెంట్ సినిమాలే ఎందుకు చేస్తావ్ . మాస్ చేయొచ్చుగా అని అందరూ అడుగుతుంటారని, ప్రేమలో నిజాయితీగా ఉండటమే నా దృష్టిలో మాస్ అన్నారు. ఓ మెట్టు దిగి సారీ చెప్పటం కూడా మాస్ అన్నారు. ఆ కోణంలో బేబీ మంచి మాస్ మూవీఅన్నారు. యూత్ అందరికీ కనెక్ట్ అవుతుంద న్నారు. ప్రేమంటే ఏంటి? అని చెప్పే క్రమంలో దర్శకుడు సాయి రాజేష్ అన్న ఈకథను రాసుకున్నారని అన్నారు. ఆయన కోణంలోనే ప్రేమను చూపించబో తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ తదితరులు మాట్లాడారు.

# డాక్టర్ శివరాజ్‌కుమార్ 'ఘోస్ట్' టీజర్



కరుణడ చక్రవర్తి డాక్టర్ శివరాజ్‌కుమార్ తన తాజా చిత్రం హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ ఘోస్ట్‌తో పాన్‌ఇండియా బరిలో దిగనున్నారు.. కన్నడ బీర్బల్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలు రూపొందించి తనకుంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్న దర్శకుడు శ్రీని ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ రాజకీయనేత, నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు.. ఈచిత్రానికి సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన ప్రతి ప్రచార చిత్రం అంచనాలు పెంచేసింది. . మేకర్స్ ఈచిత్రం నుంచి బిగ్ డాడీ టీజర్‌ను డాక్టర్ శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా తాజాగా విడుదల చేశారు. శివరాజ్‌కుమార్ తన టెర్రిఫిక్ స్క్రీన్, ప్రెజెన్స్‌తో సూపర్ స్వాగ్‌తో ఆకట్టుకున్నారు. అర్జున్ జన్య అందించిన పవర్‌ఫుల్ బ్యాగ్రౌండ్ స్కోర్, యాక్షన్ ఫిల్మ్‌కు తగ్గట్టుగా లైటింగ్ మూడ్‌ను అందించిన సినిమాటోగ్రాఫర్ మహేష్ సింహా పని తనం ఆకట్టుకుంది. నిర్మాత సందేశ్ నాగరాజ్ అత్యంత భారీ వ్యయంతో ఈచిత్రాన్ని టాప్‌లెవల్‌లో నిర్మిస్తున్నారు. అనుపమ్‌ఖేర్,జయరామ్, ప్రశాంత్ నారాయణ్, అర్చన జాయిస్, సత్యప్రకాష్, దత్తన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు కన్నడ, తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈచిత్రం దసరాకు ప్రేక్షకుల ముందుకు రానుంది.


# 'స్లమ్‌డాగ్ హజ్బెండ్' గీతం



సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్న చిత్రం ' స్లమ్ డాగ్ హజ్బెండ్' చిన్న సినిమాగా మొదలైన ఈచిత్రాన్ని రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ లాంటి పెద్ద సంస్థ రిలీజ్ చేయబోతోంది.. మైక్ మూవీస్ బ్యానర్ నిర్మిస్తు న్న ఈచిత్రానికి డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ శిష్యుడు డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తు న్నారు. కంప్లీట్ కామికల్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈచిత్రంలో బ్రహ్మాజీ, సప్తగిరి, కీలక పాత్రల్లో నటిస్తున్నా రు. ఈమూవీని జూలై21న రిలీజ్ చేయబోతున్నారు. సినిమా ప్రమోషన్లలో భాగంఒగా ఈమూవీ నుంచి అదిరిపోయే పాటను మేకర్స్ రిలీజ్ చేయశారు. యూఆర్‌మై డిపీ అంటూ సాగే ఈ పాటను నేషనల్ క్రష్ రష్మిక మంద˜న్న రిలీజ్ చేశారు.. ఈ పాటను శ్రోతలను ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. సురేష్ గంగుల రాసిన ఈపాట, భీమ్స్ ఇచ్చిన బాణీ ఎంతో క్యాచీగా ఉంది. సాయిమాధవ్, స్వాతిరెడ్డి ఆలపించారు. ఈ పాటలో సంజయ్‌రావు స్టైలింగ్, ఆయన వేసిన స్టెప్పులు , ప్రణవి మానుకొండ లుక్స్ బాగున్నాయి.. చూస్తుంటే ఈ లిరికల్ వీడియోలో యూట్యూబ్‌లో కచ్చితంగా ట్రెండ్ అయ్యేట్టుగా ఉందని అంటు న్నారు.




# శ్రీసింహా కోడూరి 'ఉస్తాద్' గీతం




యంగ్ హీరో శ్రీసింహా కోడూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్'.. ఆగస్టు 12న గ్రాండ్ రిలీజ్ కానుంది.. వారాహి చలనచిత్రం, క్రిష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ల పై ఈచిత్రాన్ని మణిదీప్ దర్శకత్వం వహిం చారు.. రజనీ కొర్రపాటి, రాకేష్‌రెడ్డి గడ్డం, హిమాంక్ రెడ్డి దువ్వూరు నిర్మిస్తున్నారు.. తాజాగా చిత్రం నుంచి 'ఆకాశం అదిరే..' అనే వీడియో సాంగ్‌ను రిలీజ్ చేశారు. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ఈ పాటను విడు దల చేశారు. సాంగ్ ఎనర్జిటిక్‌గా ఉంది.. ఎవరైతే బైక్స్‌న ఇష్టపడతారో వారందరికీ ఈ సాంగ్ నచ్చుతుందని అంటున్నారు. ఉస్తాద్ అనే తన బైక్‌న ఇష్టపడి హీరో గురించి ఈ పాటలో చూపించారు. అతను బైక్ రైడ్ ఎలా నేర్చుకున్నాడు? అతని జీవితంలో ఉస్తాద్ అనే బైక్ ఎలాంటి పాత్ర పోషించిందనే విషయాలను చక్కగా ఎలివేట్ చేశారు. లక్ష్మీ ప్రియాంక రాసిన ఈ పాటను కాలభైరవ, ఆదిత్య శ్రీరామ్ పాడారు.. ఇందులో శ్రీసింహా కోడూరి మూడు డిఫరెంట్ షేడ్స్‌లో కన్పించనున్నారు బలగం ఫేం కావ్యా కళ్యాణ్ రామ్ హీరోయిన్‌గా నటించింది. డిఫరెంట్ మూవీ , పరిమిత బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమాలకు అద్భుతమైన స్పందన వస్తున్న నేపథ్యంలో ఉస్తాద్ నిర్మాతలు అదే నమ్మకంతో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇంకా ఈచిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, అను హాసన్, రవీంద్ర విజయ్, వెంకటేష్ మహా, రవి శివ తేజ, సాయికిరణ్ ఏడిద కీలకపాత్రల్లో నటించారు..

# 'గాండీవధారి అర్జున' టీజర్

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్..కెరీర్ ప్రారంభం నుంచి వైవిధ్యమైన సినిమాలు చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న హీరో.. తనదైన శైలిలో మరోసారి మరో డిఫరెంట్ మూవీతో మన ముందుకు రాబోతున్నారు.. ఈసినిమాయే గాండీవధారి అర్జున.. ప్రవీణ్‌సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో వరుణ్‌తేజ్ పక్కా యాక్షన్ మోడ్‌లో ఆకట్టుకో బోతున్నారు. సాక్షి వైద్య హీరోయిన్‌గా నటిస్తోంది..



ఇటీవల షూటింగ్ పూర్తి చేసుకున్న ఈచిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులను పూర్తి చేసుకోవటంలో బిజీగా ఉంది.. ఆగస్టు 25న సినిమాను విడుదల చేస్తున్నారు.. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రీటీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే వరుణ్‌తేజ్ మునుపెన్నడూ చేయని భారీయాక్షన్ సన్నివేశాల్లో నటించి నట్టు స్పష్టమవు తోంది.. ఆ యాక్షన్ సన్నివేశాలన చూస్తుం టే మహాభారతంలోని అర్జునుడి రథంలోని అశ్వాల శక్తి సామ ర్థ్యాలను తెలియ జేసేలా ఉంది.. అర్జునుడి రథ, ఓ పాత కారుని ప్రీటీజర్ లో గమనించవచ్చు. దాన్ని కంటిన్యూ చేస్తూ కొన్ని సన్నివేశాలను ఫ్లాషప్ రూపంలో చూపించారు. చివరిగా ఓ రైఫిల్ పట్టుకుని పొగలో ఎంట్రీ ఇస్తారు.. ఈ సీన్ కచ్చితంగా థియేటర్‌లోని ఆడియెన్స్‌కు ఓ విందులా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. వరుణ్‌తేజ్ కెరీర్‌లో అత్యంత భారీ చిత్రంగా యూరోపియన్ దేశాలతోపాటు యుఎస్‌లోనూ షూటింగ్‌ను హ్యూజ్ బడ్జెట్‌తో ఎస్వీసీసీ పతాకంపై బివిఎస్ఎన్ ప్రసాద్, బాపినీడు నిర్మిస్తున్నారు.

## 'హాస్టల్ డేస్' అంటేనే..అల్లరి..:



హాస్టల్ డేస్ ఫ్రాంచైజీ యొక్క హిందీ, తమిళ వెర్షన్‌లకు విస్తృత ప్రశంసలు లభించిన తర్వాత, ప్రైమ్ వీడియో మరియు టివిఎఫ్ హాస్టల్ డేస్ పేరుతో తెలుగులో సిరీస్‌ను తీసుకురావటానికి సిద్ధంగా ఉంది.. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు వీక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. మళ్లీ మన స్కూల్‌డేస్ జ్ఞాప కాలను దగ్గర చేయటానికి ఈ సిరీస్ మన ముందుకు రాబోతోంది.. ఆదిత్య మండల దర్శకత్వం వహించిన , ఐదు ఎపిసోడ్‌ల సిరీస్ భావోద్వేగాలు, నాటకం వినోదం, నవ్వు మరియ అమూల్యమైన జీవిత పాఠాలతో కూడిన కథను చూపి స్తుంది.. ఈ కథను రాయటానికి తన హాస్టల్ అనుభూతులను గురించి చెప్పారు. నాకు కూడ హాస్టల్ రోజులు ఎలా ఉంటాయో తెలుసు.. ఆ ఎక్స్‌పీరియన్స్ చాలా ఇష్టపడతాను.. అని అన్నారు.. హాస్టల్ అంటేనే గుర్తుకొచ్చేది గ్యాంగ్ అన్నారు. నేటితరం విద్యార్థులు ఉన్నత విద్యా ప్రపంచంలోని ట్రెండ్ సెట్టర్స్, ఫ్రెండ్‌షిప్, బ్రదర్ హుడ్, సిస్టర్ హుడ్‌ను ఈ సిరీస్ స్పౌట్రై చేస్తూ కాలేజీ అనుభూతులకు చాలా దగ్గరగా ఉంటుందన్నారు. ఇదివరకే గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన నాలాంటి వారికి ఇది ఈసిరీస్ మళ్లీ ఆ బెస్ట్ డేస్‌కి తీసుకెళ్తుందన్నారు.

# 'నాయకుడు' యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథ: హీరో ఉదయనిధి స్టాలిన్



ఉదయనిధి స్టాలిన్ పొలిటికల్, యాక్షన్ డ్రామా మూవీ మామన్నన్.. రెడ్ జెయింట్ మూవీస్ పతాకంపై ఉదయనిధి స్టాలిన్ స్వయంగా నిర్మించారు. ఈచిత్రానికి మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే తమిళనాడులో విడుదలై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. తెలుగులో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రైజలి., సురేష్ ప్రొడక్షన్స్ ఈచిత్రాన్ని నాయకుడు పేరుతో విడుదల చేస్తున్నారు. ఈనెల 14న ఈచిత్రం తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా స్టాలిన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. ఈచిత్రాన్ని మల్టీ లాంగ్వేజెస్ కోసం రూపొందించాలని ప్లాన్ చేయలేదు. తమిళంలో ఓ సినిమా చేయాలనుకున్నాం. తెలుగులో నా గత చ్రిరాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు.. అందుకే ఈచిత్రాన్ని తమిళంలో మాత్రమే విడుదల చేయాలనుకున్నాం.. ఈచిత్రం తమిళంలో మంచి వసూళ్లను సాధించటంతో తెలుగు హక్కుల కోసం మమ్మల్ని సంప్రదించినపుడు తెలుగులో కూడ మంచి వసూళ్లు సాధిస్తుందని భావించాం.. ఇది చాలా మంచి కథ.. సమాజంలో సామాజిక న్యాయం , ప్రజల మధ్య సమానత్వం గురించి ఇందులో చర్చించాం.. పొలిటికల్ డ్రామా యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథ, తెలుగు ప్రేక్షకులకు కూడ బాగా కనెక్ట్ అవుతుందని భావిస్తున్నాం.. ఈ రోజుల్లో సోషల్ మీడియా కారణంగా సినిమా అభిమానులందరికీ అన్ని భాషల కంటెంట్ గురించి బాగా తెలుసు.. ఒక భాషలో పాజిటివ్ టాక్ వస్తే ఇతర భాషల సినిమాలను చూసేందుకు ప్రేక్షకులు ఉత్సాహం చూపుతున్నారు. ఈసినిమా డబ్బింగ్ కోసం తెలుగు నుంచి చాలా ఆఫర్లు వచ్చాయి.. తెలుగులో అగ్ర నిర్మాతలు,డిస్ట్రిబ్యూటర్లుగా ఉన్న ఏషియన్,సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా సినిమాను విడుదల చేయటం చాలా ఆనందంగా ఉంది. మొదట్లో కథ వినగానే చాలా ఆసక్తి కలిగింది. నా గత చిత్రాలన్నీ కామెడీ, డ్రామా అంశాలతో కూడిన కమర్షియల్ ఎంటర్‌టైనర్లు. కమల్‌హాసన్‌గారి ప్రొడక్షన్‌లో నేను ఓసినిమా చేయాల్సి ఉంది.. ఆ సమయంలో సినిమాల గురించి తప్పుకునే ఆలోచన లేదు. కర్మన్ విడుదలయ్యాక మారి సెల్వరాజ్‌కి ఫోన్ చేసి ఆయనతో కలిసి పనిచేయాలనుకుంటున్నానని చెప్పాను. తనకు చాలా కమిట్‌మెంట్స్ ఉన్నాయని చెప్పారు. నేను సినిమాల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నపుడు నా చివరి సినిమాను బలమైన కథతో మారితో చేయాలనుకున్నాను.

# జిఎ2 పిక్చర్స్ కొత్త చిత్రం ప్రారంభం

బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన జిఎ2 పిక్చర్స్ యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించటంలో ఎపుడూ ముందుంటుందనే సంగతి తెలిసిందే.. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో వరుస హిట్ చిత్రాలను సొంతం చేసుకుంటున్నారు నిర్మాత బన్నీవాసు.తాజాగా జిఎ2



పిక్చర్స్ ప్రొడక్షన్ నెం9 మూవీ అన్నపూర్ణ గ్లాస్‌హౌస్‌లో లాంఛనంగా ప్రారంభమైంది..పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈమూవీలో నార్నే నితిన్ హీరోగా నటిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు కెమెరా స్విచ్చాన్ చేశారు.. ప్రముఖ దర్శకుడు చందు మొండేటి గౌరవ దర్శకత్వం వహించారు. డైరెక్టర్ మారుతి స్క్రిప్టును మేకర్స్‌కు అందించారు. పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈచిత్రంలో ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు వర్క్‌చేయబోతున్నారు. నార్నే నితిన్ హీరోగా నటిస్తున్న రెండో సినిమా ఇది..నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తోంది.. అంజిబాబు కంచిపల్లి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నారు.



# వర్షాకాలంలో పాదాల జాగ్రత్తలు




వర్షాకాలంలో పాదాలు ఎక్కువగా నీటిలో నానుతూ ఉంటాయి. ఈ క్రమంలో అవి ఇన్ఫెక్షన్లకు గురయ్యే అవకాశాలు ఎక్కువ. అయితే కొన్ని జాగ్రత్తలు పాటిస్తే. ఈ కాలంలో సైతం పాదాల అందాన్ని పదిలంగా కాపాడుకోవచ్చు.

**పాదరక్షలు ఇలా..** వర్షాకాలంలో వేసుకొనే పాదరక్షల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. కొన్ని సందర్భాల్లో వీటివల్ల పాదాలకు ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఈ కాలంలో వీలైనంత వరకు బూట్లను ధరించకుండా ఉండాలి. ఎందుకంటే వర్షం కురుస్తున్న సమయంలో టూవీలర్ పైన వెళుతున్నప్పుడు లేదా రోడ్డుపై నడుస్తున్నప్పుడు వీటిలోకి నీరు చేరే అవకాశం ఉంది. ఈ నీటిలో పాదాలు ఎక్కువ సమయం ఉండిపోవడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలుంటాయి. అందుకే పాదాలను పూర్తిగా కప్పి ఉంచే పాదరక్షలకు దూరంగా ఉండాలి. వాటికి బదులు పాదాలకు గాలి తగిలేలా ఉండే ఫుట్‌వేర్ ఎంచుకోవడం మంచిది.

**శుభ్రత కూడా ముఖ్యమే..** మనం ఎన్ని చిట్కాలు పాటించినా పాదాల శుభ్రత విషయంలో జాగ్రత్తగా లేకపోతే ఇన్ఫెక్షన్లకు గురవ్వాల్సి వస్తుంది. అందుకే వర్షాకాలంలో బయట నుంచి తిరిగి రాగానే పాదాలను లిక్విడ్ వాష్‌తో శుభ్రం చేసుకోవాలి. లేదంటే సబ్బును ఉపయోగించి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత పాదాలను బాగా పొడిగా





తుడుచుకొని వేళ్ల మధ్యలో యాంటీ ఫంగల్ పౌడర్ చల్లుకోవాలి. అలాగే కాలిగోళ్లు ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి. లేదంటే వాటిలో మురికి చేరి దురదలు, ఇతర చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే పాదాలు పొడిగా ఉన్నాయని నిర్ధరించుకున్న తర్వాతే సాక్స్ తొడుక్కోవాలి.

**స్క్రబ్ తప్పనిసరి....** వర్షాకాలంలో పాదాలను రోజూ స్క్రబ్ చేసుకోవడం మంచిది. దీనివల్ల పాదాలు పగలకుండా ఉంటాయి. ఇందుకోసం గోరువెచ్చని నీటిలో కొద్దిగా షాంపూ లేదా లిక్విడ్ సోప్ కలుపుకోవాలి. దీనిలో పాదాలను పది నిమిషాల పాటు ఉంచాలి. ఆ తర్వాత ఫుట్ స్క్రబ్‌తో శుభ్రం చేసుకోవాలి. అలాగే రోజూ ప్యుమిస్ స్టోన్‌ని ఉపయోగించి పాదాలను శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ రాసుకోవాలి. దీనివల్ల మృతకణాలు తొలగిపోవడమే కాకుండా పాదాలకు రక్తప్రసరణ కూడా బాగా జరుగుతుంది. అయితే దీనికోసం నాణ్యమైన ఉత్పత్తులను వాడటం మంచిది.

**గాయాలు లేకుండా....** పాదాలకు గాయాలు ఉన్నట్లయితే వాటి ద్వారా బ్యాక్టీరియా, రోగాలను కలిగించే ఇతర క్రిములు మన శరీరంలోకి సులభంగా ప్రవేశిస్తాయి. వర్షాకాలంలో ఈ బెడద మరీ ఎక్కువ. అందుకే పాదాలకు గాయాలవకుండా చూసుకోవాలి. ఒకవేళ గాయాలున్నట్లయితే తగిన జాగ్రత్తలు పాటించడం అవసరం. రాత్రి నిద్రపోయే ముందు పాదాలకు కచ్చితంగా యాంటీసెప్టిక్ క్రీం రాసుకోవాలి.

**ఇవి వద్దు..** సాధారణంగా చాలామంది పాదాల అందాన్ని పెంచుకోవడానికి పెడిక్యూర్ చేయించుకుంటూ ఉంటారు. అయితే వర్షాకాలంలో ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి పెడిక్యూర్ చేయించుకోకపోవడమే మంచిది. కొన్ని బ్యూటీ పార్లర్స్‌లో అందరికీ ఒకే వస్తువులను ఉపయోగిస్తూ ఉంటారు. దీనివల్ల ఒకరి నుంచి మరొకరికి ఇన్ఫెక్షన్లు సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే తప్పనిసరిగా పెడిక్యూర్ చేయిచంఉకోవాలనుకున్న సందర్భంలో నీటిలో మరగబెట్టి శుభ్రం చేసిన వస్తువులు ఉపయోగించేలా చూసుకోవాలి. ఈ సమయంలో ప్రత్యేకించి ఫిష్ పెడిక్యూర్‌కి వీలైనంత దూరంగా ఉండాలి. చేపలు ఉంచిన నీటిని ఎప్పటికప్పుడు మార్చకపోతే అనేక రకాల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. ఈ జాగ్రత్తలు పాటిస్తే వర్షాకాలంలో పాదాలు ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుకోవచ్చు. ❑

# కర్కశ ప్రభుత్వాన్ని ఎదిరించి..

**కఠినమైన ఆంక్షలు తన కలల్ని నిలువునా కాల్చేస్తున్నా ఆమె బెదరలేదు. ప్రభుత్వ నిబంధనలకి భయపడకుండా ఇంట్లోనే ఉంటూ.. ఐఐటి మద్రాస్ నుంచి కెమికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసింది 26 ఏళ్ల బెహిస్తా ఖైరుద్దీన్.. అఫ్ఘానిస్థాన్‌లాంటి కర్కశ ప్రభుత్వాన్ని ఎదిరించి ఈ ఘనత సాధించిన అమ్మాయిగా చరిత్ర సృష్టించిందామె..**



అమ్మ.. అక్కయ్యలు ఇంట్లో అందరూ చదువుకున్న వాళ్లు. తను మాత్రం ఎందుకు చదువుకోకూడదు? అనుకుంది బెహిస్తా. కానీ ఆ కల నిజం కావడం అంత తేలిక్కాదని తెలియడానికి ఎక్కువ సమయం పట్టలేదు. తల్లి వైద్యురాలు, తండ్రి గ్రాడ్యుయేట్. ఇద్దరూ స్వచ్ఛంద సంస్థల్లో పనిచేస్తున్నారు. ఆమెకు నలుగురు అక్కా చెల్లెళ్లు, ఇద్దరు అన్నదమ్ములు. తను ఐదో సంతానం. అఫ్ఘానిస్థాన్‌లోని జౌజ్జన్ యూనివర్సిటీ నుంచి బిటెక్ చేసింది. భారత్‌లో ఎంటెక్ కెమికల్ ఇంజినీరింగ్ చేయాలన్నది కల ఇందుకోసం కాబూల్ వెళ్లి అక్కడ టోఫెల్‌లో శిక్షణ తీసుకుంది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (ఐసిసిఆర్) స్కాలర్‌షిప్ కూడా వచ్చింది. దాంతో భారతదేశంలోని ఏ యూనివర్సిటీ నుంచైనా మాస్టర్స్ డిగ్రీ చేయొచ్చు. ఆలస్యం చేయకుండా కోటి కలలతో ఇండియాకు సిద్ధమయ్యింది.

**తాలిబన్ల గుప్పిట చిక్కి....** ఐఐటి మద్రాస్‌లో తరగతులు మొదలయ్యాయి. మరోపక్క.. తాలిబన్ బలగాలు అఫ్ఘానిస్థాన్‌లోని ఒక్కో ప్రావిన్స్‌ను ఆక్రమిస్తూ మొత్తం దేశాన్ని నియంత్రణలోకి తెచ్చుకున్నాయి. వేలాది మంది ప్రజలు దేశాన్ని వదిలి వెళ్లిపోవాలని ఎన్నో రకాలుగా ప్రయత్నిస్తున్నారు. దాంతో అంతర్జాతీయ విమానాల్ని రద్దు చేసిందా దేశం. వీసాలూ చెల్లకుండాపోయాయి. ఐసిసిఆర్ స్కాలర్‌షిప్ కూడా రద్దైంది అని తెలిసి బెహిస్తాకి గుండె ఆగినట్లైంది. తనలా భారత్ వెళ్లాలనుకున్న మరో 650మంది విద్యార్థుల పరిస్థితీ ఇదే దారులన్నీ మూసుకుపోయాయి. చివరి ప్రయత్నంగా ఐఐటి మద్రాస్‌లో విదేశీ విద్యార్థుల వ్యవహారాలు చూసే గ్లోబల్ మేనేజ్‌మెంట్ కార్యాలయానికి ఫోన్ చేసి తన దుస్థితిని వివరించింది. తన పరిస్థితి విని చలించిపోయిన ఐఐటి మద్రాస్ ఆమె స్కాలర్‌షిప్‌ను తిరిగి ఇప్పించడంతో పాటు అక్కడి నుంచే ఆన్‌లైన్‌లో కోర్సు చేసే అవకాశాన్ని ఇచ్చింది.

**అవెన్‌లో కెమికల్స్ వేడిచేసి..** మద్రాస్ ఐఐటి కనికరించినా అఫ్గాన్‌లో ఆన్‌లైన్ సేవలు సక్రమంగా ఉండేవి కావు. దాంతో పాఠాలు అర్థమయ్యేవి కావు. అదే విషయం చెబితే ప్రొఫెసర్లు తమ తరగతులు వీడియా రికార్డింగ్‌లను పంపించేవారు. ఇలా రెండు సెమిస్టర్లు పూర్తయ్యాయి. మూడో సెమ్ నాటికి మరో చేదు వార్త. యూనివర్సిటీ విద్యకు యువతుల్ని నిరాకరిస్తూ తాలిబన్ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఆడపిల్లలపై నిబంధనల్ని కఠినతరం చేసింది. దాంతో ఎన్జీవోల్లో పనిచేసే అక్కలూ ఉద్యోగాలు వదులుకోవాల్సి వచ్చింది. బెహిస్తా మాత్రం చదువుని కొనసాగించినా ప్రాక్టికల్స్ విషయంలో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి. తానేమో 'ఎమల్షన్ ప్యూయల్స్'ను ప్రాజెక్టుగా తీసుకుంది. ఆ ప్రయోగాలన్నీ ల్యాబుల్లో చేయాలి. ఇంట్లో చేయాలంటే కనీస పరికరాలు అవసరమని ప్రొఫెసర్లు చెప్పారు. దాంతో తన ఇంటినే ల్యాబొరేటరీగా మార్చుకుంది. రసాయనాల్ని వేడి చేయడానికి తెలిసిన వాళ్ల అవెన్ తెచ్చుకుంది. పదార్థాల బరువు తూచడానికి నగల దుకాణం నుంచి యంత్రాన్ని అరువు తెచ్చుకుంది. ఇలా నానా కష్టాలుపడుతూ చివరి సెమ్‌లో 10కి 8.83 సిజిపిఎ గ్రేడ్ సాధించింది.

ఈ నెలలో తన కోర్సు పూర్తికానుంది. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితుల్లోనూ చదువుపట్ల నిబద్ధత కనబరుస్తూ ఆన్‌లైన్‌లో కోర్సు పూర్తి చేసినందుకు ఐఐటి మద్రాస్ యజమాన్యం బెహిస్తాను పొగడ్తలతో ముంచెత్తింది.

ఐఐటి మద్రాస్‌లోనే మా అక్క పిహెచ్‌డి చేసేది. కొవిడ్ సమయంలో మా దేశానికి వచ్చి తిరిగి వెళ్లలేకపోయింది. అలా తన పిహెచ్‌డి ఆగింది. ఇప్పుడు నాకు చాలా సంస్థల ఆఫర్లు వస్తున్నాయి. నేను భారత్‌లో ఉండుంటే మంచి ఉద్యోగం వచ్చేది. కానీ మా దేశంలోనే పనిచేసి విద్యావ్యవస్థలో మార్పులు తేవాలనుకుంటూన్నా' అంటోంది బెహిస్తా ఖైరుద్దీన్. ❑

# విద్య ఇంటి నుంచి మొదలవుతుంది



**చదువంటే సాధారణంగా నాలుగు గోడల మధ్య టీచర్లు** చెప్పే పాఠాలే అనుకుంటే పొరబడినట్లే వాస్తవానికి నిజమైన విద్య మన ఇంటి నుంచి మొదలవుతుంది. పసి వయసు నుంచే పిల్లలు తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని గమనిస్తూ ఉంటారు. ఉదాహరణకు తల్లి శిశువుతో చేసే సంభాషణలు, చూపించే రంగులు, భిన్న శబ్దాలు ఇవన్నీ వారిలో కాగ్నిటివ్ నైపుణ్యాలు పెరగటనికి దోహదపడతాయి. బాల్యంలోనే తల్లిదండ్రుల నుంచి నేర్చుకునే ఈ నైపుణ్యాలు పిల్లలు నలుగురితో కలవడం, భావోద్వేగాలను అదుపులో ఉంచుకునే శక్తిని అందిస్తాయి. ఇవి పెద్దయిన తర్వాత వారు తీసుకునే నిర్ణయాలు తద్వారా వారి భవిష్యత్ మీద సానుకూల ప్రభావం చూపుతాయి. పిల్లల చదువుల్లో తమ పాత్ర ఎలా ఉండాలి అంటూ కొత్తగా తల్లిదండ్రులైన వారికి ఎన్నో అనుమానాలుంటాయి. అటువంటి వారికి నిపుణులు ఏం సూచనలు ఇస్తున్నారో తెలుసుకుందాం!

**పిల్లలకు ఆదర్శంగా....** చిన్నారులకు మంచి విద్యనందించడంలో కుటుంబమే కీలక పాత్ర పోషిస్తుంది. మంచి వాతావరణంలో పెరిగిన పిల్లలు సరైన ఆలోచనా దృక్పథంతో ఉంటారు. పిల్లలు ఎలాంటి వారి దగ్గర పెరుగుతారో వారినే ఆదర్శంగా తీసుకుంటారని ఆధ్యయనాలు చెబుతున్నాయి.

2. ఆటపాటల్లో పాలుపంచుకోవాలి. పుస్తకాలు చదవటం, పజిల్స్ చేయటం, ఆటపాటల్లో వాళ్లతో పాల్గొనాలి. ఇలా చేయటం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరగటమే కాక తల్లిదండ్రులకు పిల్లలకు మధ్య అనుబంధం బలపడుతుంది. అంతేకాక నేర్చుకునే నైపుణ్యం, సమస్యల్ని పరిష్కరించే తెలివితేటలూ అలవడతాయి.

**ప్రతిసారీ విమర్శలొద్దు...** పదే పదే విమర్శించడం వల్ల పిల్లలు ఆత్మన్యూనతకు గురయ్యే ప్రమాదం ఉంది. మన విమర్శ పిల్లల్లో ధైర్యాన్ని నింపేలా ఉండాలి. తప్పొప్పుల్ని ఎంచడం కంటే వాటిని పరిష్కరించుకునే మార్గాలను తెలియజేయడం ఉత్తమం.

**స్వేచ్ఛనివ్వాలి..** మా పిల్లలు పెద్దయ్యాక ఫలానా వృత్తినే ఎంచుకోవాలంటూ పసిప్రాయం నుంచే వారిపై ఒత్తిడి చేయటం మొదలుపెడతారు. దానివల్ల పిల్లల్లో నేర్చుకునే నైపుణ్యం తగ్గిపోయి చదువు మీదే విరక్తి కలుగుతుంది. వాళ్ల సామర్థ్యాలకు అనుగుణంగా లక్ష్యాన్ని ఎంచుకున్నప్పుడే మెరుగైన ఫలితాలు సాధించగలుగుతాయి. ప్రోత్సాహం ఇవ్వాలి. పిల్లలు సాధించిన ఏ చిన్న విజయమైనా సరే అది పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించడం అవ్వొచ్చు లేదా కొత్త స్నేహితులు ఏర్పడ్డప్పుడు కావొచ్చు మనం అభినందించాలి. పిల్లలకు అదే పెద్ద విజయం అవుతుంది. వాళ్లు సాధించిన విజయం చిన్నదైనా అది వారి ఎదుగుదలకు సంకేతమే. ❑

# ఫేషియల్ చేయించుకుంటే..

**వేడుకలేమైనా ఉన్నాయంటే అందంగా కనిపించాల్సిందే దుస్తులు, నగల కంటే ముందు ముఖం మెరిసిపోవాలి. ఇంకేం.. మనసు ఫేషియల్ వైపు మళ్లుతుంది. లోతైన శుభ్రతతో పాటు చర్మాన్ని మెరిపించే దీని విషయంలో పొరపాట్లు చేయట్లేదు కదా !**



❖ ఇంట్లో అయినా పార్లర్‌లో చేయించుకున్నా. గాఢత తక్కువున్న క్లెన్సర్‌తో ముందు ముఖాన్ని తప్పక శుభ్రం చేసేకోండి. అది మలినాలను తొలగిస్తూనే చర్మం తేమను కోల్పోకుండా చూసేదైతే మంచిది.

❖ ఫేషియల్ పూర్తయింది. చాలు అని ఊరుకోవద్దు. స్క్రబ్ వంటివి చర్మంలో రక్త ప్రసరణమెరుగ్గా జరిగేలా చూస్తాయన్నది వాస్తవమే కానీ. కొన్ని సార్లు తేమనీ పోగొడతాయి. కాబట్టి, మాయిశ్చరైజర్ తప్పక రాయాలి. అలాగే ఫేషియల్ చేయించుకున్నాక చర్మం కాస్త సున్నితంగా మారుతుంది. అలాంటప్పుడు ఎండలోకి వెళితే యూవి కిరణాలు చర్మానికి హాని చేయగలవు. కాబట్టి, కనీసం ఎస్‌పిఎఫ్ 30 ఉన్న సన్‌స్క్రీన్ తప్పక రాయాలి. వీలైతే ఫేషియల్ సాయంత్రం వేళ చేయించుకోవడం ఉత్తమం.

❖ వేడి, చెమట ఎక్కువగా వచ్చే పనులకీ దూరంగా ఉండాలి. కాబట్టి, వ్యాయామం, పొయ్యి దగ్గర పనిచేసి వేడి నీటి స్నానాలను పక్కన పెట్టేయండి. లేదంటే సున్నితత్వం కారణం ర్యాష్‌లు వంటివి వచ్చే అవకాశం ఉటుంది. 'అరెరే.. మర్చిపోయానే' అని ఫేషియల్ పూర్తయ్యాక వ్యాక్సింగ్, త్రెడింగ్ వంటివి చేయించుకున్నా ప్రమాదమే. వీలుంటే ముందే చేయించుకోండి. లేదూ అప్పటికి ఊరుకోవాల్సిందే.

❖ పిగ్మెంటేషన్, నిర్జీవమైన చర్మం.. కారణమేదైతేనేం కెమికల్ పీల్స్ ఎంచుకుంటోన్న వారెందరో. అయితే ఫేషియల్ చేయించుకున్న వారం రోజుల్లోపు దీని జోలికి వెళ్లొద్దు. ప్రయోజనాల కంటే సమస్యలే ఎక్కువ.

❖ ముందు రోజు ఫేషియల్ చేయించుకొని మరుసటి రోజు మేకప్ వేయించుకుంటారు చాలా మంది. అదీ అంత మంచిది కాదట. చర్మరంధ్రాల్లోకి రసాయనాలు చేరి, అలర్జీలు, యాక్నేకి దారి తీస్తాయి. వీలైనంత వరకూ లైట్ మేకప్‌కే ప్రాధాన్యమివ్వాలి. ❑

## చెలిచిట్కా



లెదర్ బ్యాగులను అరటి తొక్కలతో రుద్ది పొడివస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# కళ్లకీ కావాలి వ్యాయామం !

కంప్యూటర్ ముందు పనిచేసే వారికే అనుకుంటాం కానీ.. మిగతావాళ్లకీ ఇప్పుడు కళ్ల సమస్యలు సాధారణమే! కాలక్షేపం, పిల్లల ప్రాజెక్టులు, కొత్త వంటలు పేరుతో తెరకు అతుక్కుపోతుండటమే అందుకు కారణం కాబట్టే.. కళ్లకీ ఈ వ్యాయామాలు అవసరమంటున్నారు నిపుణులు.



❖ కుర్చీ గోడ వైపు వేసి దానిలో నిటారుగా కూర్చోవాలి. తలను కదల్చకుండా సూటిగా చూడాలి. ఉచ్ఛ్వాస నిశ్వాసాలపై దృష్టి పెట్టాలి. కొన్ని సెకన్లు అలాగే చూశాక కొద్దిసేపు కళ్లు మూసుకొని తెరవాలి.

❖ కుర్చీలో కూర్చొని శరీరాన్నీ, తలనీ నిటారుగా ఉంచాలి. శ్వాస లోపలికి తీసుకునేప్పుడు చూపుని పై వైపునకు, వదిలేప్పుడు కింది వైపునకూ తిప్పుతుండాలి. తల మాత్రం కదలకూడదు. ఇలా నిమిషంపాటు చేయాలి.

❖ తలను నిటారుగా ఉంచి ఊపును కుడివైపునకు మళ్లించి కొన్ని సెకన్లు ఆగండి. ఈసారి అలాగే ఎడమవైపునకు, పైకి, కిందకి చేయాలి. చివరగా రెండు కళ్లతో ముక్కు కొనపైనే దృష్టి ఉంచాలి.

❖. నెలమీద కాళ్లు ముడుచుకొని కూర్చోవాలి. కుడిచేతి బొటనవేలును కళ్లకు ఎదురుగా ఉంచి కొద్దిసేపు అలాగే చూడాలి. నెమ్మదిగా ఆ వేలును ముక్కుకు అనేంత దగ్గరగా తేవాలి. ఈ క్రమంలో దృష్టిమాత్రం వేలిని వదల కూడదు. తర్వాత నెమ్మదిగా దూరంగా జరపాలి. వీటన్నింటినీ ఒకదాని తర్వాత ఒకటి రోజుకు మూడుసార్లు చేయాలి. వీటితో కంటిచూపు మెరుగవడంతో పాటు ఏకాగ్రతా పెరుగుతుంది. కంటి సంబంధిత సమస్యలు దూరంగా ఉంటాయి. ఏకధాటిగా సిస్టమ్ ముందు పనిచేయడం వల్ల వాటిపై పడే ఒత్తిడి వంటివి దూరమై విశ్రాంతి దొరుకుతుంది. మనసుకీ ప్రశాంతత. ❑

# ఆ సఖ్యత కావాలంటే..

**ఇంట్లో కంటే ఆఫీసులోనే ఎక్కువ సమయం గడిపేసే రోజులివి. సహజంగానే కాస్తంత ఎక్కువ భావోద్వేగాలతో సతమతమయ్యే మహిళలు. సహోద్యోగులతో సఖ్యతగా ఉండాలంటే ఈ సూత్రాలు పాటిస్తే మేలంటారు నిపుణులు.**

**నవ్వితేనే..** పని వాతావరణం స్నేహపూర్వకంగా ఉంటేనే ఎటువంటి విసుగూ లేకుండా రోజు హాయిగా గడిచిపోతుంది. అలాకాకుండా చిన్న చిన్న కారణాలకే అవతలి వారిని తప్పించుకుని తిరగడం, వారి మీద చికాకు పడటం, అసహనాన్ని ప్రదర్శిస్తుండటం వంటివి చేస్తే.. స్వేచ్ఛగా పలకరించుకునే వాతావరణాన్ని కోల్పోతాం. కార్యాలయానికి రాగానే .పలకరింపుగా ఓ చిరునవ్వు చాలు. సఖ్యత పెరగడానికి అన్నది గుర్తుంచుకోండి.



**తగ్గి చూడండి..** సహచరుల వ్యక్తిత్వం ఏదైనా సరే.. మీరు మీలానే ఉండండి. పనిలో పోటీ.. కొన్నిసార్లు అసూయ, ద్వేషాలకు కారణం అవుతుంది. అంత మాత్రాన వారు మీకేమీ శత్రువులు కాదు. ఏదైనా ఆ పని వరకే అని అర్థం చేసుకుంటే ఇబ్బందులు ఉండవు. మీ మధ్య మనస్పర్థలు వస్తే తొలగించు కోవడానికి మొదటి అడుగు మీరే వేయండి.

**తోడుగా...** ఒకరితో మాట్లాడక పోయినా.. స్నేహపూర్వకంగా మెలగక పోయినా వచ్చే నష్టం తక్కువే. కానీ ఇతరులకు గౌరవం ఇవ్వకుంటే మాత్రం చాలా నష్టపోవాల్సి ఉంటుంది. అందుకే అందరితో మర్యాదగా మెలగండి. ఎవరైనా పలకరించినప్పుడు సరిగ్గా స్పందించండి ఇవన్నీ ఆరోగ్యకరమైన పని వాతావరణాన్ని కల్పించేవే అంతే కాదు ఇవన్నీ మీ పట్ల గౌరవభావాన్నీ పెంచుతాయి. ❑

# అమ్మవారికి నిమ్మకాయ, గుమ్మడికాయ..

లక్ష్మీదేవికి, సరస్వతీ దేవికి నిమ్మకాయ దండాలు వేసే ఆచారం కనిపించదు. కానీ శక్తి ఆలయాల్లో, గ్రామదేవతల ఆలయాల్లో ఈ ఆచారం కనిపిస్తుంది. శక్తి స్వరూపిణి అయినా అమ్మవారు రక్షణ బాధ్యత కలిగినది. నిత్యం శత్రుసంహారాన్ని లయత్వాన్ని నిర్వహిస్తుంటుంది. లయకారుని శక్తి కదా అమ్మవారు. కాలస్వరూపమై, దుష్టశక్తుల పాలిటి సింహస్వప్నం అయిన దేవికి తామస గుణం ఉంటుంది. దేవి సత్య స్వరూపమే అయినా సంహార క్రియ నిర్వహించేప్పుడు తామస ప్రవృత్తిని అమ్మ ప్రదర్శిస్తుంది. ఆ దేవీ స్వరూపాలై గ్రామాలకి రక్షణగా కాపలాకాసే గ్రామ దేవతలు కూడా, రాత్రిపూట నగర సంచారం/గ్రామ సంచారం చేస్తూ, దుష్ట శిక్షణ చేస్తారు. అటువంటి వీరత్వాన్ని ప్రతిబింబించేవే ఈ నిమ్మకాయల దండలు.



**శిరస్తుకి ప్రతిగానే ఈ కూష్మాండం....**

కూష్మాండో బలిరూపేణ మమ
భాగ్యాదవస్థితాః ప్రణమామి
తతస్సర్వ రూపిణం బలి
రూపిణం వీరత్వాన్ని

ప్రదర్శించాల్సిన దేవికి మాంసాహారం నిషిద్ధం కాదుగా! రాజులు మాంసాహారాన్ని, బ్రాహ్మణులు సాత్విక ప్రవర్తనతో మెలిగేందుకు శాఖాహారాన్ని తీసుకుంటారు. మరి అమ్మ స్వయంగా శక్తి కాబట్టి ఆమె 'బలిప్రియ' ఆ బలిగా మనం శిరస్సుని సమర్పించాలి. శిరస్సుకి ప్రతీక కుష్మాండం (గుమ్మడికాయ) అందుకే మనం దేవికి బలిగా గుమ్మడికాయని సమర్పిస్తూ ఓ బలిదానమా! నా భాగ్యమువలన కూష్మాండ రూపంలో ఉన్నావు. అమ్మవారికి సంతోషాన్ని కలుగజేసి, నా ఆపదలను నశింపజేయి అని ప్రార్థిస్తూ గుమ్మడికాయని అమ్మవారికి బలిగా సమర్పించాలని శాస్త్రం సూచిస్తూ ఉంది. అదేవిధంగా నిమ్మకాయ దండలని సమర్పించడము కూడా ! రౌద్ర, తామస స్వరూపిణి అయిన దేవి, ఆమెకి ఇష్టమైన నిమ్మ కాయల దండనీ, పులుపుగా ఉండే పులిహోర వంటి నైవేద్యాన్ని స్వీకరించి, శాంతిస్తారని చెబుతారు. అందువలనే అమ్మవారికి నిమ్మకాయల దండలు వేస్తారు. ❑

ఆధ్యాత్మికం

# అత్యధిక పరుగులు చేసిన ఐదో క్రికెటర్‌గా రోహిత్

**పోర్టాఫ్ స్పెయిన్:** వెస్టిండీస్‌తో తొలిటెస్టులో తొలిరోజే టీమిండియా పైచేయి సాధించింది. రవిచంద్రన్ అశ్విన్ ఐదు వికెట్లతో చెలరేగితే రవీంద్రజడేజా మూడు వికెట్లు తీసాడు. ఇక పేసర్లు మహ్మద్‌సిరాజ్, శార్దూల్‌ఠాకూర్ ఒక్కోవ ఇకెట్ తమ ఖాతాలో వేసారు. టీమిండియా ధాటికి విండీస్ బ్యాటర్లు విలవిల్లాడారు. 150 పరుగులకే తొలి ఇన్నింగ్స్ ముగించింది.
ఈ క్రమంలో ఆట ప్రారంభిం చిన భారత్‌కు తొలిరోజు గంటకుపైగా ఆడింది. అరంగేట్ర ఓపెనర్ యశస్విజైస్వాల్ 73 బంతుల్లో ఆరు



ఫోర్లసాయంతో 40 పరుగులు కెప్టెన్ రోహిత్‌శర్మ 65 బంతుల్లో మూడు ఫోర్లతో 30 పరుగులతోక్రీజులో నిలిచారు. తొలిరోజు ఆటముగిసేసరికి 80 పరుగులు స్కోరు చేసింది. అదే రెండోరోజు 104 పరుగులకు పెరిగింది. అయితే విండీస్ తొలిటెస్టుతో రోహిత్‌శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఐదో క్రికెటర్‌గా నిలిచాడు. కివీస్ వెటరన్ బ్యాటర్ టెస్టుల్లోప్రస్తుత నెంబర్ వన్ కేన్ విలియమ్సన్‌ను అధిగమించి టాప్‌ఫైవ్‌లో చోటు సాధించాడు. ఈమ్యాచ్‌లో 30 పరుగులుసాధించిన హిట్‌మ్యాన్ ఇంటర్నేషనల్ క్రికెట్‌లో17,145 పరుగులు చేసాడు. విరాట్‌కోహ్లీ 25,385పరుగులు చేస్తే, క్రిస్‌గేల్ 19,593, జోరూట్ 18చ, 336, డేవిడ్ వార్నర్17,267, రోహిత్‌శర్మ 17,145 పరుగులుచేసి వరుస 5స్థానాల్లో నిలిచారు.

ఆట

# కోహ్లీ, ఛేత్రీల మధ్య విడదీయలేని మైత్రీ బంధం



**న్యూఢిల్లీ:** క్రికెట్ రంగంలో రారాజుగా వెలుగొందుతున్న విరాట్‌కోహ్లీ, భారత ఫుట్‌బాల్‌టీమ్ ఛాంపియన్ సునీల్‌ఛెత్రీలకు విడదీయరాని అనుబంధం ఉంది. ఈ స్టార్ ఆటగాళ్లు కలుసుకుంటేచాలు ఎంతో లోతైన విషయాలు చర్చించుకుంటారు. ఒత్తిడికి గురయిన పరిస్థితులను ఎలా ఎదుర్కొనాలన్న అంశాలను కూడా ఇరువురు పరస్పరం ప్రస్తావించుకుంటారు. చాలా సరదాగా ఉంటామని, జోక్స్ వేసుకుంటామని కోహ్లీ అన్నాడు. అర్థవంతమైన చర్చలుంటాయని, 24 గంటలు మాట్లాడుకోలేమని, ఒక్కోసారి నెలల తరబడి మాట్లాడుకోని రోజులున్నాయని అయితే ఎందుకు జరిగిందనేది ఇద్దరం పరస్పరం అర్థంచేసుకుంటామని చెప్పాడు. గతంలో ఎక్కడముగించామో అక్కడినుంచే మళ్లీప్రారంభిస్తామని ఒక్కోసారి ఆవేశంగా మాట్లాడతా. కొన్నిసార్లు విరాట్‌కూడా అదేస్థాయిలో స్పందిస్తాడని అయితే వ్యక్తిగతంగా తీసుకోమని ఛెత్రీ అన్నాడు.
ఎవరికైనా కలల జీవితంపై పుస్తకం రాసే అవకాశం వస్తే నాకు నచ్చినవిధంగా మాత్రం కచ్చితంగా రాయలేరు. ఎందుకంటే సునీల్ ఛెత్రి అనేవాడు ఒకే ఒక్కడున్నాడు. అయితే నేను ఇప్పుడుఎలా ఉన్నానో జీవితాంతం అలాగే ఉండటంనాకు గౌరవంగా అనిపిస్తుందని, కొన్నేళ్లుగా సాధించిన లక్ష్యాలు, ఆడిన మ్యాచ్‌లు, డ్రెస్సింగ్‌రూమ్‌లో పంచుకున్న అనుభవాలు ఇప్పటికీ నమ్మశక్యంగా లేవన్నాడు. ఇలాంటి అవకాశం ఇచ్చిన అభిమానులకు థ్యాంక్స్ అంటూ సునీల్ చెప్పాడు. వచ్చే ఏడాదిజనవరిలో ఆసియాకప్ ఉంది. తర్వాత సునీల్‌ఛెత్రి ఆటకు దూరం అవుతాడన్న గుసగుసలు కూడాపెరిగాయి.



# భారత్‌కు తప్పని ఓటమి

## అయినా 2-1తో సిరీస్ సాధించిన ఉమన్ ఇండియా

**మీర్పూర్:** బంగ్లాదేశ్‌పర్యటనలో ఉన్న భారత మహిళల జట్టుకు తొలి ఓటమి తప్పలేదు. మూడు టి20ల సిరీస్‌లోభాగంగా గురువారం జరిగిన మూడో టి20లో బంగ్లాదేశ్ నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత మహిలల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 102 పరుగులుచేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ 41 బంతుల్లో మూడు ఫోర్లు సిక్స్‌తో 40, జెమీమా రోడ్రిగ్స్ 26 బంతుల్లో నాలుగు ఫోర్లతో 28పరుగులుచేసింది. మిగిలిన బ్యాటర్లంతా విఫలం అయ్యారు. స్మృతి మంధాన ఒకటి, షెపాలివర్మ 11తోనే ఔట్‌కాగా యస్తికాభాటియా 12, అమన్‌జోత్‌కౌర్ 21, పూజావస్త్రాకర్ రెండు, దీప్తిశర్మ నాలుగు,మిన్నుమణి ఒకే ఒక్కపరుగుచేసి నిరాశపరిచారు. బంగ్లా బౌలర్లలో సుల్తానా ఖాతున్ 17 పరుగులకు రెండు, రబేయా ఖాన్ 16 పరుగులకు మూడు, వికెట్లు తీసారు. నహీదా అక్తర్, ఫహిమా ఖాతున్, షోర్నా అక్తర్‌తలో వికెట్‌తీసారు. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన బంగ్లాదేశ్ 18.2 ఓవర్లలోనే ఆరు వికెట్లకు 103 పరుగులుచేసింది. షమీమా సుల్తానా 46 బంతుల్లో మూడు ఫోర్లతో 42పరుగులు, నహీదా అక్తర్ పదిపరుగులతో నాటౌట్‌గా రాణించారు. భారత్ బౌలర్లలో మిన్నుమణి, దేవికా వైద్య రెండేసి వికెట్లు తీయగా జెమీమా రోడ్రిగ్స్ ఒక వికెట్‌తీసింది. ఈ మ్యాచ్‌లో ఓడినా సిరీస్‌ను టీమిండియా కైవసంచేసుకుంది. వరుసగా రెండు టి20ల్లో విజయం సాధించిన భారత్ 2-1తోసిరీస్‌ను గెలిచింది.

# విండీస్ సిరీస్‌లో రికార్డులు తిరగరాసిన అశ్విన్

**రోసావు(డొమినికా):** వెస్టిండీస్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో వెటరన్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చెలరేగిపోయాడు. అద్భుతమైన బౌలింగ్‌తో ప్రత్యర్థులను ముప్పుతిప్పులు పెట్టాడు. ఈమ్యాచ్‌లో అశ్విన్ అందరి ప్రశంసలు అందుకున్నాడు. పిచ్‌నుంచి సహకారం లేకపోయినా తాను ఎంత ప్రమాదకరమో ప్రత్యర్థులకు తెలియజేసాడు. వరుసగా నేటికి 33 సార్లు ఐదు వికెట్లుకూల్చిన రికార్డుసాధించాడు. విండీస్ ఓపెనర్లతో పాటు ఆ టీమ్ మిడిలార్డర్‌ను కూడా అశ్విన్ దెబ్బకొట్టాడు. డొమినికా వేదికగా జరుగుతున్న ఈమ్యాచ్‌లో తన తొలివికెట్‌గా టగనరైన్ చందర్‌పాల్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసాడు. ఈమ్యాచ్‌లో చందర్‌పాల్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసిన అశ్విన్ బౌల్డ్‌గా అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ప్రస్తుతం ఉన్న యాక్టివ్ బౌలర్లలో బౌల్డ్‌గా ఎక్కువసార్లు ఐదు వికెట్లు సాధించిన రికార్డు అశ్విన్‌కే దక్కింది. ఇది వరుసగదా 33వ ఐదు వికెట్ల మార్కు అని రుజువయింది.అంతర్జాతీయ క్రికెట్‌లో 700కిపైగా వికెట్లుతీసిన మూడవ భారతీయ బౌలర్‌గా అవార్డుసాధించాడు. ఈ జాబితాలో కుంబ్లే 966, హర్భజన్‌సింగ్ 711 వికెట్లు తీసారు.
మూడోస్థానంలో అశ్విన్ నిలిచాడు. వెస్టిండీస్‌పై అత్యధికసార్లు ఐదు వికెట్లు తీసినఘనత అనిల్‌కుంబ్లేదే. సుభాష్ గుప్తే, ఇషాం త్‌శర్మ రికార్డులను ఇపుడు అశ్విన్‌సమంచేసాడు. అలాగే ఇప్పటివరకూ 95 మందిని క్లీన్ బౌల్డ్‌చేసాడు. ఈక్రమం లో అనిల్‌కుంబ్లే 94 రికార్డును అశ్విన్ దాటేసాడు.



# తొలిటెస్టులో విండీస్‌పై భారత్‌దే పైచేయి

## రెండోరోజు 45.6 ఓవర్లకు 128స్కోరుతో భారత్

**రోసేరు(డొమినికా):** వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలిటెస్టులో భారత్ పైచేయి సాధించింది. ఓవర్‌నైట్ స్కోరు 80తో భారత్‌రెండోరోజు ఆటను కొనసాగిస్తోంది. తొలిరోజు ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 150 పరుగులకే ఆలౌట్ అయింది. 45.6 ఓవర్లు పూర్తయ్యేసరికి భారత్ స్కోరు 128 పరుగులకు చేరింది. ఆతిథ్య జట్టుపై ఆధిక్యం సాధించాలంటే ఇంకా 22 పరుగుల దూరంలో ఉంది. క్రీజులో రోహిత్‌శర్మ 50 పరుగులతోను, యశస్విజైస్వాల్ 55 పరుగులతోను నిలిచారు. తొలిటెస్టు రెండోరోజు టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ దూకుడు పెంచాడు. 30 పరుగుల ఓవర్‌నైట్‌స్కోరుతో బ్యాటింగ్‌చేసిన రోహిత్ 106 బంతుల్లో అర్ధశతకం చేసాడు.మరోవైపు యశస్వి అర్ధసెంచరీదాటేసి విండీస్ బౌలర్లకు సవాలుగా నిలిచాడు. కార్న్‌వాల్‌వేసిన 36వ ఓవర్‌లో విండీస్ తీసిన డిఆర్‌ఎస్ వృథా అయింది. యంగ్ బ్యాటర్ యశస్వి తనతొలి టెస్ట్‌మ్యాచ్‌లోనే అదరగొట్టాడు. 104 బంతులతో అర్ధశతకం సాధించాడు. 33 ఓవర్లు పూర్తయ్యేసరికే యశస్విజోరుతో భారత్ 104 పరుగులకు చేరింది. విండీస్ పిచ్‌లపై అవగాహనపెంచుకుపన్న యశస్వి మరింత సొంత వ్యూహంతో చెలరేగుతున్నాడు. మంచి ఫుట్‌వర్క్‌తో కచ్చితమైన టైమింగ్‌తో జైస్వాల్ కొట్టిన షాట్లు భారత్ మాజీ కెప్టెన్ గంగూలీ బ్యాటింగ్ శైలిని గుర్తుకు తెస్తున్నాయి. ఇప్పటివరకూ జట్టు దూకుడుగానే సాగిస్తున్నది. ఒక్క వికెట్‌కూడా నష్టపోకుండా టీమ్ కెప్టెన్ ఆటను వ్యూహాత్మకంగా ముందుకు నడుపుతున్నాడు. ఇదే తీరు కొనసాగితే తొలిటెస్టును టీమిండియాకైవసం చేసుకోవడం మరింత సులువని ఫ్యాన్స్ ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

# ముగ్గురు విదేశీఆటగాళ్లకు లక్నో గుడ్‌బై!



**లక్నో:** ఐపిఎల్ సీజన్‌లో ట్రోఫీ సాధన లక్ష్యంగా దిగిన లక్నోసూపర్‌జెయింట్స్ ఆశించిన ఫలితాలు రాబట్టలేకపోవడంతో వచ్చే సీజన్‌కు పలు మార్పులకు తెరతీసింది. ఆర్సీబీతో ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడి టోర్నీనుంచి నిష్క్రమించింది. ఈసారి కూడా ఎలిమినేటర్ మ్యాచ్‌ఖలోనే ముంబయి ఇండియన్స్ చేతిలో ఓటమి పాలయింది. కెఎల్ రాహుల్‌తోపాటు కీలకమైన ఆటగాళ్లు గాయాలతో జట్టుకు దూరం కావడం,యువ ఆటగాళ్ల వైఫల్యం స్టార్ ఆటగాళ్లు ఫామ్ కోల్పోవడం లక్నో టైటిల్‌ఛాన్స్‌లను దెబ్బతీసింది. 14 మ్యాచ్‌ల్లో ఎనిమిది గెలిచిన లక్నో మయూడో స్థానంలో నిలిచింది. ఈ సీజన్ వైఫల్యం నేపథ్యంలో జట్టును మరింత శక్తివంతంచేసేందుకు మరింత చర్యలు చేపట్టింది. జట్టుకు అవసరం లేనివారనికి గుడ్‌బై చెప్పాలని నిర్ణయించింది. ముగ్గురు విదేశీ ఆటగాళ్లను వదులుకుంటోంది. నవీన్ ఉల్‌హక్ మంచిప్రదర్శన చేసినా విరాట్‌కోహ్లీతో జరిగిన ఘర్షణ ఫ్రాంచైజీ ప్రతిష్టకు భంగం కలిగించింది. లక్నో మెంటార్ గౌతమ్ గంభీర్‌కూడా ఈ గొడవకు ఆజ్యం పోయడంతో ఆ ఫ్రాంచైజీని అభిమానించేవారికంటే ద్వేషించేవారే ఎక్కువ ఉన్నారు. దీనికోసం ఫ్రాంచైజీ దిద్దుబాటను ప్రారంభించింది.ఇందుకోసం హక్‌తోపాటు మెంటార్ గౌతమ్‌గంభీర్‌ను కూడా వదిలేస్తోంది. అలాగే కైల్‌మేయర్స్ కీలక మ్యాచ్‌లో దారుణంగా విఫలం అయ్యాడు. ఆతని కారణంగా క్వింటన్ డీకాక్‌ను బెంచ్‌కు పరిమితంచేసి లక్నో మూల్యం చెల్లించుకుంది. అందువల్లనే ఇపుడు మేయర్స్‌ను వదులుకుంటున్నది. రొమారియో షెఫర్డ్‌ను బ్యాకప్ ప్లేయర్‌గా తీసుకుంది. ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన రొమారియోకు బ్యాటింగ్, బౌలింగ్‌చేసే ఛాన్స్‌రాలేదు. ఇతర లీగ్‌లతోపాటు అంతర్జాతీయ క్రికెట్‌లోకూడా రొమారియో విఫలం అవుతుండటంతో ఆతడినివదిలేయాలని లక్నో మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

# ఎన్‌ఎస్‌ఇ ట్రేడింగ్‌లో మార్పులు

**ముంబై, జులై 13:** గత కొన్ని నెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్ల పనితీరును మెరుగుపరిచేందుకు ఎన్‌ఎస్‌ఇ అనేకమార్పులకు నాంది పలుకుతోంది. ఈ క్రమంలో ఇటీవల ఎస్‌జిఎక్స్ నిఫ్టీని 'గిఫ్ట్ నిఫ్టీ'గా పేరు మార్చడంతో పాటు ట్రేడింగ్ వేళల్లోనూ మార్పులు తీసుకొచ్చింది. అయితే తాజాగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ బ్యాంకు నిఫ్టీ, నిఫ్టీ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కాంట్రాక్టుల ఎక్స్‌పైరీ విధానంలో కొత్త మార్పులను తీసుకొచ్చింది. సెప్టెంబర్ 4, 2023 నుంచి బ్యాంకు నిఫ్టీ వీక్లీ ఎఫ్‌అండ్‌ఒ కాంట్రాక్టులు గురువారం కాకుండా బుధవారాలతో ముగియనున్నాయి. దీనిలో భాగంగా మొదటి బుధవారం వీక్లీ ఎక్స్‌పైరీ సెప్టెంబర్ 6, 2023కి షెడ్యూల్ చేయబడింది. ఒకవేళ బుధవారం ఏదైనా కారణాల వల్ల సెలవు దినం అయినా ముందరి రోజు కాంట్రాక్టుల గడువు ముగుస్తుందని ఎన్‌ఎస్‌ఇ స్పష్టం చేసింది. అయితే బ్యాంకు నిఫ్టీ నెలవారీ, క్వార్టర్లీ కాంట్రాక్టుల గడువు ముగింపు రోజుల్లో ఎటువంటి మార్పు లేదని తన సర్క్యులర్‌లో ఎన్‌ఎస్‌ఇ వెల్లడించింది. ఈ ఒప్పందాల గడువు మాత్రం ప్రతి నెల లేదా త్రైమాసికంలో చివరి గురువారం ముగుస్తుంది. 'ట్రేడింగ్ సైకిల్‌లో ఎటువంటి మార్పులేదు అంటే నిఫ్టీ బ్యాంకు 4 వీక్లీ ఎక్స్‌పైరీ కాంట్రాక్ట్‌లు, 3 నెలవారీ గడువు కాంట్రాక్టులు, 3 త్రైమాసిక గడువులు కొనసాగుతుంది' అని ఎన్‌ఎస్‌ఇ తెలిపింది. ఇదే క్రమంలో నిఫ్టీ మిడ్‌క్యాప్ విషయానికి వస్తే, వారాంతపు, నెలవారీ ఎక్స్‌పైరీ ఇకపై బుధవారానికి బదులుగా సోమవారానికి మార్చబడినట్లు ఎన్‌ఎస్‌ఇ తెలిపింది.



మొదటి సోమవారం గడువు ఆగస్టు 21, 2023న ముగుస్తుంది. కొత్త షెడ్యూల్ ప్రకారం, సోమవారం-నిఫ్టీ మిడ్‌క్యాప్ ఆప్షన్స్, మంగళవారం-నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, బుధవారం- బ్యాంకు నిఫ్టీ, గురువారం- నిఫ్టీ 50 ఎక్స్‌పైరీ కానున్నాయి. అలాగే బిఎస్‌ఇ రీలాంచ్ చేసిన సెన్సెక్స్ బ్యాంకెక్స్ ఎఫ్‌అండ్‌ఒ కాంట్రాక్టుల గడువు శుక్రవారంతో ముగుస్తుంది.

# భారత్‌లో రూ.20లక్షలకే టెస్లా!

**న్యూఢిల్లీ, జులై 13:** భారత్ మార్కెట్లోకి వీలైనంత త్వరగా అడుగుపెట్టేందుకు ఎలక్ట్రానిక్ కార్ల దిగ్గజం టెస్లా ప్రయత్నాలు మరింత ముమ్మరం చేసింది. దేశంలో కార్ల ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు అవసరమైన పెట్టుబడి ప్రతిపాదనల కోసం భారత ప్రభుత్వంతో టెస్లా చర్చలు ప్రారంభించినట్లు తెలిసింది. యేటా ఐదులక్షల విద్యుత్ వాహనాల ఉత్పత్తి చేసే సామర్థ్యం గల ప్లాంట్‌ను ఏర్పాటుచేయాలని టెస్లా భావిస్తుంది. ఈ యూనిట్‌లో ఉత్పత్తి చేసిన కార్లను ఇండో-పసిఫిక్ ప్రాంతంలోని దేశాలకు భారత్ నుంచే ఎగుమతి చేయాలని ఎలాన్‌మస్క్ కంపెనీ ప్రణాళికలుచేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వంలోని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. ఇక భారత్‌లో విద్యుత్ వాహనాల



ప్రారంభధర రూ.20లక్షలుగా ఉండనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వార్తలపై టెస్లాగానీ, అటు కేంద్ర ప్రభుత్వం నుంచి గానీ ఎలాంటి స్పందనారాలేదు. గత నెల ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఆయనతో భేటీ అయిన విషయం విదితమే. ఆ తర్వాత మస్క్ మాట్లాడుతూ, భారత్‌లో టెస్లా కార్యకలాపాలు వీలైనంత త్వరగా ప్రారంభమవుతాయని, త్వరలోనే దీనిపై ప్రకటన ఉండే అవకాశముందని తెలిపారు. ఈ భేటీ తర్వాతే భారత్ ప్రభుత్వంతో టెస్లా సంప్రదింపులు మొదలైనట్లు తెలుస్తోంది. భారత మార్కెట్లోకి టెస్లా ప్రవేశంపై ఎప్పటి నుంచో చర్చ జరుగుతోంది. అయితే భారత్‌లోకి దిగుమతి చేసుకునే విలాసవంతమైన కార్లపై ప్రభుత్వం భారీ ఎత్తున సుంకం విధిస్తోంది. 'కాస్ట్ ఇన్సూరెన్స్ ఫ్రెయిట్' విలువ 40వేల డాలర్లు దాటిన కార్లపై 100 శాతం సుంకం వర్తిస్తోంది. టెస్లా మోడళ్లన్నీ దాదాపు ఈ కేటగిరీలోకే వస్తున్నాయి. దీంతో పన్నులను తగ్గించాలని టెస్లా సిఇఒ ఎలాన్‌మస్క్ ఇక్కడి ప్రభుత్వాన్ని కోరారు. తర్వాత విక్రయాల తీరును బట్టి స్థానికంగా తయారీపై ఆలోచిస్తామని తెలిపారు. దీనికి ప్రభుత్వం అంగీకరించలేదు. ఇతర వాహన తయారీ సంస్థల తరహాలోనే టెస్లాను కూడా పరిగణిస్తామని తేల్చి చెప్పారు. భారత్‌లోనే తయారీని చేపట్టడం వల్ల ఖర్చు చాలా తగ్గుతుందని, అప్పుడు కార్లకు డిమాండ్ ఉంటుందని చెప్పింది. కనీసం విడిభాగాలుగా తీసుకొచ్చి భారత్‌లో అసెంబుల్ చేసే విధానంపైనైనా దృష్టిసారించాలని టెస్లాకు భారత ప్రభుత్వం సూచించింది. ఈ క్రమంలోనే గతంలో కొంతకాలం పాటు ఈ ప్రణాళికలను టెస్లా నిలిపివేయగా, ఈ యేడాది నుంచి మళ్లీ ప్రయత్నాలు మొదలు పెట్టింది.

# 200 మందికి నవీ టెక్నాలజీస్‌లో గుడ్‌బై

**ముంబై, జులై 13:** ఫ్లిప్‌కార్ట్ వ్యవస్థాపకుడు సచిన్ బన్సల్ నేతృత్వంలోని ఫిన్‌టెక్ స్టార్టప్ నవీ టెక్నాలజీస్ ఉద్యోగులకు షాకిచ్చింది. ఐపిఒ సన్నాహాల్లో ఉన్న ఆ కంపెనీ తాజాగా 200 మంది ఉద్యోగులపై వేటు వేసింది. అన్ని విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.



కొన్ని వారాల క్రితమే ఈ ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిసింది. ప్రధానంగా ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మేనేజ్‌మెంట్ విభాగాల నుంచి 60-70 శాతం తొలగింపులు ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఉద్యోగుల తొలగింపుపై నవీ టెక్నాలజీస్ స్పందించలేదు. రానున్న రోజుల్లో మరిన్ని తొలగింపులు ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. తొలగింపుల కంటే ముందు కొత్త హెచ్‌ఆర్ పాలసీ కింద రెండు అప్రైజల్స్ రౌండ్స్‌ను కంపెనీ నిర్వహించినట్లు తెలిసింది. మరోవైపు నవీ టెక్నాలజీస్ ఐపిఒకు సన్నద్ధమవుతోంది. రూ.3,350 కోట్లు సమీకరించేందుకు ఇప్పటికే సెబీకి దరఖాస్తు చేసింది.

# ఇకపై ఫ్రాన్స్‌లోనూ భారత్ యుపిఐ


**ప్యారీస్, జులై 13:** దేశంలో యుపిఐ సేవల వినియోగం రాకెట్ వేగంతో దూసుకుపోతోంది. ఈ విధానం ఎంతో సులభంగా, సురక్షితంగా ఉండడంతో వివిధ దేశాలు కూడా యుపిఐ నెట్‌వర్క్‌లో భాగస్వామ్యం కావడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ లిస్టులో యూరోపియన్ దేశం ఫ్రాన్స్ కూడా ఉండడం విశేషం. ఫాస్ట్‌పేమెంట్ సర్వీస్ యుపిఐని కేవలం దేశానికే పరిమితం చేయకుండా అంతర్జాతీయంగా విస్తరించాలని మోడీ ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది. రక్షణ రంగానికి సంబంధించి చర్చల నిమిత్తం భారత ప్రధాని రెండు రోజుల పాటు ఫ్రాన్స్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలోనే అక్కడ యుపిఐ సేవలు ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇరు దేశాల డిజిటల్ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఇదొక గొప్ప ముందడుగుగా భావిస్తున్నారు. ఈ యేడాది ఫిబ్రవరిలోత సింగపూర్‌లోనూ యుపిఐ సేవలు ప్రారంభించారు. భారత్‌కు చెందిన ఎన్‌పిసిఐతో అక్కడి పేనౌ జతకట్టడంతో ఇరు దేశాల మధ్య క్రాస్ బోర్డర్ ట్రాన్సాక్షన్స్ ఊపందుకున్నాయి. ఫ్రాన్స్



ప్రభుత్వం కూడా ఇందుకు సహకరిస్తే యుపిఐ సేవలను కలిగిన మొదటి ఐరోపా దేశంగా అవతరించనుంది. అన్ని ఒప్పందాలు సకాలంలో పూర్తయితే మోడీ రెండు రోజుల పర్యటనలోనే ఈ సేవలను ఫ్రాన్స్‌లో ప్రారంభించే అవకాశం ఉంది. తద్వారా సింగపూర్ మాదిరిగానే ఫ్రాన్స్‌కు కూడా మొబైల్ అప్లికేషన్స్ ద్వారా మనీ ట్రాన్స్‌ఫర్ చేసుకునే వీలు కలుగుతుంది. ఇది ఇండియాలోని ఫిన్‌టెక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో ఒ గొప్ప మైలురాయిగా నిలుస్తుందని అంచనా.

# 66వేల మార్క్ టచ్ చేసిన సెన్సెక్స్


**ముంబై, జులై 13:** దేశీయస్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. అమెరికా సహా ఆసియా స్టాక్ మార్కెట్లు పుంజుకోవడంతో ఆ ప్రభావం దేశీయ మార్కెట్లపై పడింది. దీంతో ఓ దశలో 66వేల మార్కును అందుకున్న సెన్సెక్స్, చివర్లో అమ్మకాల ఒత్తిడితో స్వల్ప లాభాలతో సరిపెట్టుకుంది. నిఫ్టీ కూడా 19,400 పాయింట్ల ఎగువన ముగిసింది. చివరికి సెన్సెక్స్ 164.99 పాయింట్లు పెరిగి 65,558.89 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 29.45 పాయింట్ల లాభంతో 19,413.75 పాయింట్ల వద్ద నిలిచింది. టిసిఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐబ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, మారుతి సుజుకి, ఎన్‌టిపిసి, రిలయన్స్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



బ్యాంకు, మెటల్, రియాల్టీ, ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించగా, ఆటో, కేపిటల్ గూడ్స్, ఎఫ్‌ఎంసిజి, హెల్త్‌కేర్, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్ సెక్టార్ షేర్లలో అమ్మకాలు కనిపించాయి.

# హెచ్‌సిఎల్ చేతికి ఎసాప్ గ్రూప్

**ముంబై, జులై 13:** దేశీయ మూడోఅతిపెద్ద ఐటిసేవల సంస్థ హెచ్‌సిఎల్ టెక్ జర్మన్ ఆటోమోటివ్ ఇంజినీరింగ్ సేవల సంస్థ ఎసాప్ గ్రూప్‌లో 100శాతం ఈక్విటీ వాటాను కొనుగోలుచేసింది. హెచ్‌సిఎల్‌టెక్ యూకే అనుబంధ సంస్థ ద్వారా జరిగే ఈ ఒప్పందం సెప్టెంబర్ 2023 నాటికి ముగియనుంది. ఇది ఇప్పుడు రెగ్యులేటరీ ఆమోదానికి లోబడి ఉంటుందని సంస్థ గురువారం ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. అటానమస్ డ్రైవింగ్, ఇ-మొబిలిటీ, కనెక్టివిటీ రంగాలలో భవిష్యత్తు-ఆధారిత ఆటోమోటివ్ టెక్నాలజీలో తమ పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేయడంలో ఈడీల్ తోడ్పడుతుందని కంపెనీ భావిస్తోంది. అలాగే ఐరోపా, అమెరికా, జపాన్‌లోని కీలకమైన ఆటోమోటివ్ మార్కెట్లలో విస్తరణకు ఈ కొనుగోలు సాయపడుతుందని పేర్కొంది. హెచ్‌సిఎల్ టెక్ ఈ ఆర్థిక సంవత్సరం తొలిత్రైమాసికానికి ఆసక్తికర ఫలితాల్లోకన్సాలిడేటెడ్ ప్రాతిపదికన మొదటి త్రైమాసికంలో నికర లాభం వార్షికంగా 7శాతం పెరిగి



రూ.3,534 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో రూ.3,324 కోట్లు సాధించింది. అయితే గతేడాది నాలుగవ త్రైమాసికంలో సాధించిన రూ.3,983 కోట్లతో పోలిస్తే లాభాలు 11శాతం తగ్గాయి. ఇక మొత్తం ఆదాయం 12శాతం పెరిగి రూ.26,296 కోట్లకు చేరింది. గతేడాది మొదటి త్రైమాసికంలో రూ.23,464 కోట్ల ఆదాయం నమోదైంది. కంపెనీ బోర్డు వాటాదారులకు షేరుకు రూ.10 చొప్పున మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. డివిడెండ్ చెల్లింపునకు ఈ నెల 20 రికార్డు డేట్‌గా నిర్ణయించింది.

# వాణిజ్యం

## ఆభరణాల దిగుమతులపై కేంద్రం ఆంక్షలు

**న్యూఢిల్లీ, జులై 13:** కేంద్రప్రభుత్వం ట్రేడ్ డెఫిసిట్ తగ్గించుకునే క్రమంలో బంగారం దిగుమతులపై ఓ కన్నేసి ఉంచుతూనే ఉంటుంది. తాజాగా మరోసారి గోల్డ్ ఆర్నమెంట్స్ దిగుమతులపై కేంద్రం ఆంక్షలు విధించింది. అవసరం లేని వస్తువుల దిగుమతిని తగ్గించేందుకు కేంద్రం కొన్ని బంగారు ఆభరణాలు, వస్తువులపై దిగుమతి పరిమితులను పెంచేసింది. తాజా నిర్ణయం తర్వాత కొన్ని బంగారు వస్తువులను దిగుమతి చేసుకోవాలంటే ప్రభుత్వం నుంచి అనుమతి లేదా లైసెన్స్ తీసుకోవాల్సి ఉంటుందని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ఒక నోటిఫికేషన్ జారీచేసింది. అయితే భారత్-యుఎఇ సిఇపిఎ టిఆర్‌క్యూ కింద ఎటువంటి దిగుమతి లైసెన్స్



లేకుండానే ఉచితంగా దిగుమతులు అనుమతించబడతాయని డిజిఎఫ్‌టి తెలిపింది. అలాగే భారత్-ఆసియాన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ప్రకారం ఇండోనేషియా నుంచి దిగుమతులు పెరగడంతో కొత్త ఆంక్షలు విధించబడ్డాయి. ఇందులో కొన్ని గోల్డ్ వస్తువులు టాక్స్ లేకుండా వస్తాయి. ఆభరణాలను తయారు చేయడానికి భారత దేశంలో వాటిని తిరిగి వ్యాపారులు కరిగిస్తారని తెలుస్తోంది. కొత్త యేడాది ఏప్రిల్-మే మధ్యకాలంలో ఇండియా 112.09 మిలియన్ డాలర్లు విలువైన గోల్డ్ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది. వీటిలో 76.28 మిలియన్ డాలర్లు ఇండోనేషియా నుంచి వచ్చాయి. ఈ దిగుమతులపై 15శాతం సుంకం విధించబడింది.
ఇండోనేషియా ఇండియాకు గోల్డ్ సరఫరాదారు కానప్పటికీ, గత కొన్ని నెలలుగా ఇక్కడి బులియన్ ట్రేడర్లు ఎటువంటి దిగుమతి పన్నులు చెల్లించకుండా 3-4 టన్నుల గోల్డ్ ఇంపోర్ట్ చేసుకున్నట్లు ముంబైకి చెందిన ఒక ప్రైవేట్ బులియన్ దిగుమతి బ్యాంకు డీలర్ వెల్లడించారు. లొసుగులను వినియోగించి బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్నట్లు వెల్లడైంది. ఇదే సమయంలో జనవరి-ఫిబ్రవరి మధ్యకాలంలో విలువైన రాళ్లు, ముత్యాల దిగుమతి 25.36 శాతం మేర తగ్గింది. అలాగే గోల్డ్ దిగుమతులు కూడా 40శాతం మేర పడిపోయాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.